f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శనివారం
24-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 143
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

ఆషాఢ మాసం, శనివారం, తిథి : షష్టి రా.10.17 వరకు, నక్షత్రం: మఖ, ఉ : 07.18 వరకు, వర్జ్యం: సా.04.16-06.03 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.31-01.36 వరకు, రాహుకాలం: ఉ.09.02-10.40 వరకు

## ఆదుకోండి ప్లీజ్!



యుద్ధానికి సై అంటారు.. మమ్మల్ని పట్టించుకోరు.. ప్రపంచ రుణదాతల దగ్గర డబ్బులు ఉంటాయి.. కానీ సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్‌కు ఇవ్వడానికి మాత్రం ఉండవు

పాక్ ప్రధాని

2



## పార్టీలు కలవడం కాదు..

## ప్రజలు ఏకం కావాలి

దేశంలో అత్యంత బలహీనమైన ప్రధాని మోడీ

దేశానికి కాంగ్రెస్, బిజెపి చేసిందేమీ లేదు
పాట్నా విపక్షాల మీటింగ్‌పై కేటీఆర్ స్పందన
అందుకే ఈ రెండు పార్టీలకు దూరంగా ఉంటున్నాం
కంటోన్మెంట్ భూములు బదలాయించాలని రాజ్‌నాథ్ సింగ్‌కు వినతి
9ఏళ్లుగా కేంద్రాన్ని కోరుతూనే ఉన్నాం.. ఇప్పటికీ ఒప్పుకోలేదు : కేటీఆర్

హైదరాబాద్‌లో స్కైవే కోసం రక్షణ శాఖ భూములు కేటాయించండి

ప్రతిపక్ష పార్టీలు కలవడం కన్నా.. దేశంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా ప్రజలు ఏకం కావడం ముఖ్యమని ఐటీశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. పాట్నాలో జరుగుతున్న ప్రతిపక్ష పార్టీల భేటీతో లాభం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ వల్లే దేశంలో సమస్యలు ఉత్పన్నం

- మంత్రి కేటీఆర్





## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

కాంగ్రెస్ పేదల పక్షాన నిలబడింది
కర్నాటక ఫలితాలే ఇందుకు నిదర్శనం
వచ్చే ఎన్నికల్లో బిజెపిని మట్టి కరిపిస్తాం
తెలంగాణలోనూ అధికారం మాదే
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ కీలక వ్యాఖ్యలు
ముగిసిన విపక్ష పార్టీల భేటీ..
తదుపరి సిమ్లాలో సమావేశం

వివరాలు..2లో

## ప్రజలంతా కలిసికట్టుగా పనిచేయాలి

బీహార్‌లో విజయం సాధిస్తే
కాంగ్రెస్‌లో పునరుత్తేజం
పట్నా కాంగ్రెస్ సభలో
ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే

9





## అదే మా ధ్యేయం..

ప్రతిపక్షాల భేటీ తర్వాత మమత బెనర్జీ సంచలన వ్యాఖ్యలు..

9

విపక్షాల భేటీ అనంతరం లాలూ ప్రసాద్ వ్యాఖ్యలు
వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పోరాడుతాం: మమత

## ఈటెల, రాజగోపాల్‌లకు అధిష్టానం పిలుపు

కాంగ్రెస్‌లో చేరుతారన్న వార్తలపై బిజెపి అలర్ట్
అసంతృప్తి నేతలను బుజ్జగించే పనిలో బిజెపి



వివరాలు..2లో

## ఉద్యమకారులు రోడ్డున పడ్డారు



వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ
గెలుపునకు ఇదే నిదర్శనం
తెలంగాణ ద్రోహి కేసీఆర్..
టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**మేడ్చల్, జూన్ 23 (మనం న్యూస్):** తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ వలసలు మొదలయ్యాయి. మేడ్చల్ జిల్లా తూము కుంటలో కొంతమంది ఉద్యమకారులు ..మిగతా 2లో



## మాజీ సీఎంను కలిసిన డీకేఎస్..

అభివృద్ధి గురించి చర్చించేందుకు కొందరు సీనియర్ నేతల ఇళ్లకు కూడా వెళ్లాలని నిర్ణయించుకున్న డీకేఎస్

11

### మంచిమాట

పుస్తకాలను
నమ్మితే పాఠాలు
నేర్పుతాయి..
మనుషులను నమ్మితే
గుణపాఠాలు
నేర్పుతారు.

శుభోదయం



## చలో పండరీపురం..

సీఎం కేసీఆర్ మంత్రి మండలితో కలిసి
మహారాష్ట్రలోని ప్రఖ్యాతమైన పండరీపురం
సందర్శనకు వెళ్లుతారు

**హైదరాబాద్, జూన్ 23 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈ నెల 27వ తేదీన తమ మంత్రి మండలితో కలిసి మహారాష్ట్రలోని ప్రఖ్యాతమైన పండరీపురం సందర్శనకు వెళ్లుతారు. ఈ నెల 29వ తేదీన ఆషాఢ ఏకాదశికి రెండు రోజుల ముందు ఆయన షోలాపూర్ జిల్లాలో ఇక్కడ నెలవై ఉన్న శ్రీ విఠల్ రుక్మిణీ మందిరంలో పూజాదికాలు నిర్వహిస్తారు. ప్రతి ఏటా తెలంగాణ నుంచి వేలాది మంది ..మిగతా 2లో

## కేంద్రం కొత్త విద్యుత్ రూల్స్..

పగటి పూట తక్కువ, రాత్రి పూట ఎక్కువగా విద్యుత్ ఛార్జీలు
పగటి పూట విద్యుత్ ఛార్జీలు 20 శాతం మేర తగ్గింపు
రాత్రిపూట 20 శాతం మేర విద్యుత్ ఛార్జీలు పెంపు
త్వరలోనే కొత్త కరెంటు ఛార్జీలు అమల్లోకి



**హైదరాబాద్, జూన్ 23 (మనం న్యూస్):** త్వరలోనే దేశంలో కొత్త విద్యుత్ ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. వీటి ప్రకారం పగటి పూట విద్యుత్ ఛార్జీలు 20 శాతం మేర తగ్గనుండగా, రాత్రిపూట 20 శాతం మేర విద్యుత్ ఛార్జీలు పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన కొత్త విద్యుత్ నియమాలను కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. విద్యుత్ వినియోగాన్ని సమతౌల్యం చేయడానికి వాడుక సమయాన్ని పీక్ అవర్స్, టైమ్ ఆఫ్ డేగా విభజిస్తారు. టైమ్ ఆఫ్ డేలో వినియోగం తక్కువ ఉంటుంది కాబట్టి ఆ సమయంలో వాడే విద్యుత్తుకు తక్కువ రుసుం వసూలు చేయాలని కేంద్రం వెల్లడించింది. ఎలాంటి వినియోగదారులకు ఎప్పటి నుంచి ఈ నిబంధనను వర్తింపజేయాలో ఇందులో పూర్తిగా తెలిపింది. పది కిలో వాట్లకు మించి డిమాండ్ ఉన్న వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు 2024 ఏప్రిల్ ఒకటవ తేదీ లోపు టైమ్ ఆఫ్ డే టారిఫ్ అమలు చేయాలని స్పష్టం చేసింది. వ్యవసాయ దారులు మినహా ఇతర వినియోగదారుల అందరికీ ఈ నిబంధనను 2025 ఏప్రిల్ 1వ తేదీలోపు వర్తింపజేయాలని ..మిగతా 2లో



## పార్టీ మారడం లేదు

సోషల్ మీడియాలో దుష్ప్రచారం
ప్రచారం నమ్మొద్దు : ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 23 (మనం న్యూస్):** రాష్ట్ర పిసిసి మాజీ అధ్యక్షుడు, ఆ పార్టీ ఎంపి ఉత్తమ్ కుమార్ రెడ్డి పార్టీ మారతారని ప్రచారం జరుగుతుండడంతో ఆయన స్పష్టత ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీలోకి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెళుతున్నారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆయన భార్య ఉత్తమ్ పద్మావతి కూడా బిఆర్ఎస్ పార్టీలోకి వెళుతున్నారని రూమర్లు వెల్లువెత్తాయి. అన్ని చర్చలు జరిగాయని, జూపల్లి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్‌లోకి చేరిన రోజే, బిఆర్ఎస్ పార్టీలోకి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా వస్తారని ..మిగతా 2లో



## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

పట్నా, జూన్ 23 (మనం న్యూస్): కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఎలాంటి ఘోర పరాభవం ఎదురైందో మీరు చూశారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ పేర్కొన్నారు. తాము పేదల పక్షాన నిలిచినందునే విజయం వరించిందని అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీని దీటుగా నిలువరించేందుకు బిహార్ సీఎం నితీష్ కుమార్ చొరవతో శుక్రవారం జరగుతున్న విపక్ష భేటీకి ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సామాన్యుడి వెన్నంటి నిలిస్తే బీజేపీ మాత్రం కేవలం ఇద్దరు ముగ్గురు అత్యంత సంపన్నులు, బడా పారిశ్రామికవేత్తలకే మేలు చేస్తోందని మండిపడ్డారు. త్వరలో ఎన్నికలు జరగనున్న మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌ఘఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని, బీజేపీ తమ దరిదాపుల్లోకి రాదని రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలో ప్రతిపక్షాలన్నీ సమైక్యంగా బిజెపిని ఓడించనున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పాట్నాలో జరుగుతున్న ప్రతిపక్షాల ఐక్య సమావేశంలో రాహుల్ ప్రసంగిస్తూ భారత్‌ను ముక్కలు చేసి, విద్వేషాన్ని, హింసను వ్యాప్తి చేసి దేశాన్ని పాలించాలని బిజెపి ప్రయత్నిస్తోందని, దేశంలో సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోందని అన్నారు. ఒక పక్క కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో సిద్ధాంతంతో ముందుకు సాగుతుంటే బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ వంటి శక్తులు భారత్ థోడో సిద్ధాంతాన్ని పాటిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ద్వేషాన్ని ద్వేషంతో ఎదుర్కోలేమని, కేవలం ప్రేమతోనే ఓడించగలమని ఆయన అన్నారు. దేశాన్ని ఏకం చేసి ప్రేమను పంచడానికి కాంగ్రెస్ కృషిచేస్తోందని ఆయన అన్నారు. కాంగ్రెస్ డిఎన్ఏ బీహార్‌లో ఉన్న కారణంగానే తాము పాట్న సమావేశానికి వచ్చామని రాహుల్ అన్నారు. ప్రతిపక్ష పార్టీలన్నీ ఇక్కడకు వచ్చాయని, 2024 లోక్‌సభ కెన్నికల్లో ప్రతిపక్షాలన్నీ కలసి బిజెపిని ఓడిస్తాయని ఆయన ప్రకటించారు. కర్నాటకలో బిజెపి నాయకులు ఉపన్యాసాలు ఇస్తూ రాష్ట్రమంతా తిరిగారని, కాని ఫలితం ఎలా ఉందో అందరూ చూశారని రాహుల్ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ సమైక్యంగా నిలబడిన మరుక్షణం కర్నాటకలో బిజెపి అదృశ్యమైపోయిందని ఆయన చెప్పారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో కూడా బిజెపి కనుమరుగైపోతుందని ఈ వేదిక నుంచి తాను ప్రకటిస్తున్నానని రాహుల్ తెలిపారు. ఈ నాలుగు రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ విజయం సాధించడం ఖామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఇక రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని మట్టికరిపించేందుకు అవసరమైన వ్యూహాలను రూపొందించేందుకు బిహార్ సీఎం నితీష్ కుమార్ నివాసంలో విపక్ష నేతల సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, శివసేన నేతలు (యూబీటీ) ఆదిత్య ఠాక్రే, సంజయ్ రౌత్ సహా పలువురు విపక్ష నేతలు హాజరయ్యారు. విపక్షాల సమావేశంలో కాంగ్రెస్, టీఎంసీ, ఆప్, ఎన్సీపీ, శివసేన, డీఎంకే, జేఎంఎం, ఎస్పీ, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, సీపీఐ, సీపీఎం, జేడీయూ, ఆర్జేడీ నేతలు పాల్గొంటున్నారు. అయితే ఈ సమావేశానికి బిఆర్‌ఎస్‌కు ఆహ్వానించక పోవడం విశేషం. ఇకపోతే వచ్చే లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నిటినీ సమైక్యం చేసేందుకు చేపట్టిన చర్యలలో భాగంగా శుక్రవారం ఉదయం పాట్నాలో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఐక్యతా సమావేశంసాయంత్రానికి ముగిసింది. తదుపరి సమావేశం సిమ్లాలో నిర్వహించాలని నేటి సమావేశంలో నిర్ణయించినట్లు తెలుస్తోంది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ అధ్యక్షతన నేటి సమావేశం జరిగింది.

## ఆదుకోండి ప్లీజ్!



కరాచి, జూన్ 23 : పాకిస్థాన్లో నగదు నిల్వలు అడుగంటిపోయాయి. ఐఎమ్ఎఫ్ నుంచి రావాల్సిన నగదు అందకపోవడంతో ఆ దేశం పరిస్థితి అధ్వానంగా తయారైంది. దీనిపై తాజాగా పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్యారిస్ వేదికగా స్పందించారు. యుద్దాలకు ఇవ్వడానికి ప్రపంచ రుణదాతల దగ్గర డబ్బులు ఉంటాయి.. కానీ సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్‌కు ఇవ్వడానికి మాత్రం ఉండవు' అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్యారిస్లో రెండు రోజులపాటు జరుగుతున్న గ్లోబల్ ఫైనాన్సింగ్ ప్యాక్లో ఈ మేరకు ఆయన మాట్లాడారు. యుద్ధం జరుగుతున్న దేశానికి ఏమైనా ఇవ్వడానికి ముందుకు వస్తారు. ఆర్థికంగా బలంగా ఉన్న దేశాలకు కూడా కావాల్సినవన్నీ సమకూర్చుతారు. వేల మంది ప్రాణాలను రక్షించడానికి మాత్రం నిధులను ఇవ్వడానికి వెనకంజ వేస్తారు. పాకిస్థాన్ విషయానికి వచ్చే సరిగా భిన్నంగా ప్రవర్తిస్తున్నాయి సంపన్న దేశాలు. మా దేశంలో ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది' అని షరీఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది వరదలతో నష్టపోయిన పాక్‌ను రక్షించడానికి, ప్రజల ప్రాణాలను కాపాడటానికి వేల కోట్లు సొంత జేబు నుంచి ఖర్చు చేశామని షెహబాజ్ షరీఫ్ గుర్తు చేశారు. అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి గ్లోబల్ ఫైనాన్సింగ్ ప్యాక్ట్ చర్చలు జరుపుతుంది. ప్రధానంగా వాతావరణ విపత్తుల కారణంగా చితికిపోయిన దేశాలకు ఆర్థిక సహాయం చేయడానికి ముందుంటుంది. జూన్ చివరి నాటికి ఐఎమ్ఎఫ్ నుంచి పాక్కు రావాల్సిన 6.5 బిలియన్ డాలర్ల రుణ కార్యక్రమం గడువు ముగుస్తుంది. గత సంవత్సరం నవంబర్ నుంచి పెండింగ్లో ఉన్న 1.1 బిలియన్ డాలర్ల రుణాన్నైనా విడుదల చేయాలని ఐఎమ్ఎఫ్‌కు షరీఫ్ విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి నిలిచిపోయిన నిధులపై ప్రశ్నించగా తనను పాక్ ఆర్థిక మంత్రి చెంపపై కొట్టాడని ఓ విలేఖరి ఇటీవల ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

# పార్టీలు కలవడం కాదు.. ప్రజలు ఏకం కావాలి

న్యూఢిల్లీ, జూన్ 23 (మనం న్యూస్): బీహార్ రాజధాని పాట్నాలో ఇవాళ పలు విపక్ష పార్టీ నేతలు సమావేశం అయ్యాయి. ఈ అంశంపై తెలంగాణ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ స్పందించారు. రాజకీయ పార్టీలు ఒక్కటి కావడం ముఖ్యం కాదు అని, దేశంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా.. ప్రజలంతా ఏకం కావడం ముఖ్యమని కేటీఆర్ అన్నారు. దేశంలో ప్రస్తుతం ఉన్న సమస్యలకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలే కారణమని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీల వల్లే దేశంలో సమస్యలు ఉత్పన్నమైనట్లు చెప్పారు. ఒకవేళ విపక్ష పార్టీలన్నీ రాజకీయంగా బీజేపీ వైపో లేక కాంగ్రెస్ వైపో మళ్లితే అప్పుడు దేశానికి ఎటువంటి ప్రయోజనం ఉండదని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ దేశానికి తీరాని నష్టం చేశాయని, అందుకే ఆ రెండు పార్టీలకు దూరంగా ఉన్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్య భారత దేశంలో అత్యంత బలహీనమైన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని అన్నారు. హైదరాబాద్ కేంద్రగా తాము జాతీయ రాజకీయాలు చేస్తామని.. ఢిల్లీ ప్రభుత్వ అధికారులను కేంద్రం చేతుల్లో పెట్టుకునే ఆర్డినెన్సును మేము వ్యతిరేకిస్తామని, ఉభయ సభల్లో దీనికి వ్యతిరేకంగా ఓటు వేస్తామమని స్పష్టం చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు పండుగా జరిగాయని, అమరవీరులకు అసలైన నివాళి అర్పించామని మంత్రి కేటీఆర్ చెప్పారు. ఉత్సవాల్లో పాల్గొన్న వాళ్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి చేయూతనివ్వాలని కేంద్రాన్ని కోరామన్నారు. హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని, వ్యాక్సిన్ ఉత్పత్తికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని, రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు కేంద్రం చేయూతనివ్వాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కేటీఆర్ బృందం కలిసింది. కంటోన్మెంట్‌లో స్కైవేల నిర్మాణంపై వినతిపత్రం అందజేసింది. రక్షణశాఖ భూముల గురించి కేంద్రానికి ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేశామని మంత్రి కేటీఆర్ తెలిపారు. రక్షణశాఖ ఇచ్చిన స్థలాలకు... సమానమైన భూమిని మరోచోట ఇస్తామని చెప్పామని, 9 ఏళ్లుగా కేంద్రాన్ని కోరుతూనే ఉన్నామన్నారు. ఇప్పటికీ కేంద్రం ఒప్పుకోవడం లేదని చెప్పారు. మెట్రో విస్తరణకు కూడా ప్రతిపాదనలు ఇచ్చామని, ఎంఎంటీఎస్ విస్తరణకు రాష్ట్ర వాటా నిధులు కూడా కేటాయించామని తెలిపారు. లఖ్‌నవూ, అహ్మదాబాద్‌లో కంటోన్మెంట్ భూములు మెట్రోకు ఇచ్చారని, ప్రజారవాణా కోసమే అడుగుతున్న పనులకు కేంద్రం సహకరించాలన్నారు. మెట్రో ఫేజ్1 ప్రాజెక్టులో కేంద్ర వాటా నిధులు ఇంకా ఇవ్వలేదని, కొత్తగా 31 కీ.మీ మేర మెట్రోను



విస్తరించాలని భావిస్తున్నామని కేటీఆర్ అన్నారు. స్కైవాక్స్, ఎలివేటెడ్ కారిడార్లు, రోడ్ల విస్తరణ తదితర అభివృద్ధి ప్రాజెక్టుల కోసం హైదరాబాద్‌లోని రక్షణ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని ఆయన రక్షణ మంత్రిని కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సివిల్ ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించడంపై త్వరితంగా నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కెటిఆర్ దాదాపు ఏడాది తర్వాత దేశ రాజధానికి రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తన రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో కెటిఆర్ కేంద్ర మంత్రులు అమిత్ షా, జ్యోతిరాదిత్య సింధియా, హర్దీప్ సింగ్ పురీలను కలుసుకుని తెలంగాణలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చించనున్నారు. ఢిల్లీలో మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణను ఆదుకోవాలని తాను గతంలో కేంద్రానికి పలుసార్లు విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రగతికి మద్దతు కోసం గత తొమ్మిదేళ్లలో 15 నుంచి 20 సార్లు కేంద్ర రక్షణ మంత్రులను కలిశానని, స్కై కారిడార్ల నిర్మాణం కోసం ప్రధాని నరేంద్ర మోడీకి కూడా విజ్ఞప్తి చేశానని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమైన హైదరాబాద్ నుంచే దేశంలో 44 శాతం ఉద్యోగాల సృష్టి జరుగుతోందని కెటిఆర్ వివరించారు. వ్యాక్సిన్ ఉత్పత్తిలో ప్రపంచ హబ్‌గా హైదరాబాద్ మారిందని, ఫార్మా, ఐటి, బయోటెక్, ఏరోస్పేస్ రంగాలలో వేగంగా అభివృద్ధి చెంతుతోందని ఆయన చెప్పారు. శనివారం కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురీతో సమావేశమై శంషాబాద్ విమానాశ్రయాన్ని కలిపే మెట్రో ప్రాజెక్టు రెండవ దశ గురించి చర్చించనున్నట్లు కెటిఆర్ తెలిపారు.

### కేంద్ర సాయం గుండు సున్నా



తొమ్మిదేళ్లలో నగరానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా అందింది గుండు సున్నా అని మంత్రి కెటిఆర్ ఆరోపించారు. తొమ్మిదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం తెలంగాణకు సహకరించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న ద్రోహాన్ని ఇలాగే కొనసాగిస్తుందని అనిపిస్తుందన్న అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఒకవేళ కేంద్రం తన వైఖరి మార్చుకోకుంటే ప్రజల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామని కెటిఆర్ తెలిపారు.

# ఉద్యమకారులు రోడ్డున పడ్డారు

(మొదటిపేజీ తరువాయి)

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ఇదే నిదర్శనమన్నారు. తూముకుంటలో రేవంత్‌కు స్థానిక నేతలు, మహిళా కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. చౌరస్తా నుంచి మొగుళ్ళ వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో రేవంత్ మాట్లాడుతూ అమరవీరుల కుటుంబాలు నేడు అన్నమో రామచంద్రా అని రోడ్డున పడుతున్న మాట వాస్తవం కాదా? ప్రశ్నించారు. నిజమైన ఉద్యమకారులు ఆలస్యంగా అయినా మేల్కొని... తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు చాలాసంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోని విద్యావంతులు, మేధావులు, సామాన్య ప్రజానీకం ఆలోచించి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం పెద్ద సమస్య కాదంటూ... తెలంగాణ వచ్చాక కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని అన్ని కుటుంబాలు బాగుపడతాయన్నారు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి. తెలంగాణ కోసం అమరులైన వారి త్యాగాలను గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ద్రోహి కేసీఆర్.. ఉద్యమకారులను ఉరికించి కొట్టించిన దొంగలను ... ఈరోజు కేసీఆర్ పక్కన పెట్టుకొని తిరగడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ అధ్యక్షత వహించగా తూముకుంట మున్సిపల్ లో బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి తెలంగాణ ఉద్యమకారులు చిర్రబోయిన రాంచందర్ యాదవ్ ఆధ్వర్యంలో టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, తూముకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి నేతృత్వంలో టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

# కేంద్రం కొత్త విద్యుత్ రూల్స్..

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించింది. ఏడాది తర్వాత వ్యవసాయ రంగం మినహా, మిగతా అన్ని రంగాల విద్యుత్ వినియోగదారులకు ఈ నియమాన్ని వర్తింపజేయనున్నట్లు తెలిపింది. సౌర విద్యుత్ చౌకని, సోలార్ విద్యుత్ ఉత్పత్తి అయ్యే పగటి సమయాల్లో విద్యుత్ ఛార్జీలు తక్కువగా ఉంటాయని తెలుస్తోంది. తద్వారా వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుందని కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్ వెల్లడించారు. సౌర శక్తి అందుబాటులో లేని రాత్రి సమయాల్లో థర్మల్, హైడ్రో, గ్యాస్ ఆధారిత ప్లాంట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని వెల్లడించారు. సౌర విద్యుత్ ఉత్పత్తి కంటే వాటి ఖర్చులు ఎక్కువగా ఉంటాయని వెల్లడించారు. ఈక్రమంలోనే రాత్రి వేళ విద్యుత్ ఛార్జీలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. 2030 నాటికి శిలజాయేతర ఇధనాల శక్తి సామర్థ్యాన్ని 35 శాతం చేరేందుకు ఈ విధఆనం సహాయ పడుతుందని కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్ వెల్లడించారు. అలాగే 2070 నాటికి సున్నా ఉద్గారాల లక్ష్యానికి అనుగుణంగా ఈ దిశగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కాగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఈ విధానం వల్ల సోలార్ విద్యుత్ వ్యవస్థ ఉన్న వినియోగదారులకు మేలు జరగనుంది. అలాగే పగటి పూట వినియోగించే విద్యుత్ కు తక్కువ ఛార్జీలు, రాత్రి వేళ వినియోగించే లైట్లు, ఫ్యానులు, ఎసిలు వంటి వాటికి ఎక్కువ విద్యుత్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే దేశంలోని పలు రాష్ట్రాల్లో స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నాయి. వినియోగదారులు విద్యుత్ వాడకం, తమ ఖాతాలో ఉన్న బ్యాలెన్స్ను రోజువారీగా మొబైల్ ఫోన్లలో చెక్ చేసుకునే వీలును కల్పించేందుకు కేంద్ర విద్యుత్ శాఖ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన విద్యుత్తు వినియోగదారుల హక్కులను సవరిస్తూ గురువారం కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం డిస్కంలు అన్ని రకాల స్మార్ట్ మీటర్లను ప్రతిరోజూ కనీసం ఒక్కసారైనా రిమోట్ విధానంలో పరిశీలించాలి. స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్ వినియోగదారులకు వారి విద్యుతు వాడకానికి సంబంధించిన సమాచారాన్ని వెబ్ సైట్ లేదా మొబైల్ యాప్ లేదా ఎస్ఎంఎస్ ల ద్వారా అందుబాటులో ఉంచాలి. ఎప్పటికప్పుడు వారు తాము వాడిన యూనిట్లు, దానికి అయిన ఖర్చు, మిగిలిన నగదు నిల్వను తనిఖీ చేసుకోవడానికి వీలు కల్పించాలని విద్యుత్తు శాఖ పేర్కొంది.

# ప్రభుత్వ ఉద్యోగులకు డబుల్ ధమాకా

- వరాల జల్లు కురిపించిన సిఎం కేసీఆర్
- ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇచ్చే అలవెన్స్‌లు భారీగా పెంపు
- ఉద్యోగుల టిఎ 30శాతం పెంపు
- ట్రావెల్ అలవున్స్ 30శాతం పెంపు
- ఇంటి అడ్వాన్స్ 20 నుంచి 30 లక్షలకు పెంపు
- కారు అడ్వాన్స్ 6నుంచి 9 లక్షలకు పెంపు

హైదరాబాద్, జూన్ 23 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, పెన్షనర్లకు మరో శుభవార్త చెప్పింది. ఊహించని విధంగా పలు రకాల వరాలు కురిపిపించింది. సిఎం కేసీఆర్ ఆదేశాలతో ఆర్థికశాఖ ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది. ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇచ్చే అలవెన్స్‌ను పెంచుతూ విభాగాల వారీగా ఉత్తర్వులు జారీ చేసింది. జీవోలో పేర్కొన్న దాని ప్రకారం, ఉద్యోగులకు ట్రావెలింగ్ అండ్ కన్వీనియన్స్ అలవెన్స్ 30 శాతం పెంచింది. బదిలీపై వెళ్లే ఉద్యోగులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ 30 శాతం పెంచింది. సెలవురోజుల్లో పనిచేసే లిఫ్ట్ ఆపరేటర్లు, డ్రైవర్లకు అదనంగా రూ. 150 చెల్లించాలని నిర్ణయించింది. షెడ్యూల్ ఏరియాలో పనిచేసే ఉద్యోగులకు స్పెషల్ కాంపన్సెటరీ అలవెన్స్ 30 శాతం పెంచింది. దివ్యాంగ ఉద్యోగులకు ఇచ్చే కన్వీయన్స్ అలవెన్స్ రూ. 2000 నుంచి రూ. 3000 పెంచింది. ఇళ్లు నిర్మించుకునే వారికి ఇచ్చే అడ్వాన్స్ పరిమితిని రూ. 20 లక్షల నుంచి రూ. 30 లక్షలకు పెంచింది. కారు కొనుగోలు చేసే వారికి ఇచ్చే అడ్వాన్స్ పరిమితిని రూ. 6లక్షల నుంచి 9 లక్షలకు పెంచింది. మోటార్ సైకిల్ కొనుగోలు చేసే వారికి ఇచ్చే అడ్వాన్స్ 80 వేల నుంచి రూ. లక్షకు పెంచింది. ఉద్యోగుల పిల్లల పెళ్ళిళ్ళకు సంబంధించి, కుమార్తె పెళ్లికి ఇచ్చే అడ్వాన్స్ రూ. లక్ష నుంచి రూ. 4 లక్షలు, కుమారుడి పెళ్లికి ఇచ్చే అడ్వాన్స్ రూ. 75 వేల నుంచి రూ. 3 లక్షలకు పెంచింది. స్టేట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్స్ ఉద్యోగులకు ఇచ్చే ఇన్సెంటివ్ 30శాతం పెంచింది. గ్రేహౌండ్స్, ఇంటిలిజెన్స్, ట్రాఫిక్, సిఐడి, ఆక్టోపస్, యాంటి నక్సలైట్ స్క్వాడ్ విభాగాల్లో పని చేసే పోలీసులకు ఇచ్చే స్పెషల్ పేస్‌ను 2020 పే స్కేల్ ప్రకారం వర్తింపచేస్తారని పేర్కొంది. పింఛనర్లు చనిపోతే అందించే తక్షణ సాయం రూ. 20 వేల నుంచి రూ. 30 వేలకు పెంచింది. ప్రోటోకాల్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వర్తించే అన్ని కేటగిరీల్లోని ఉద్యోగులకు అదనంగా 15 శాతం స్పెషల్ పే మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం విభాగాల వారీగా ఉత్వర్వులు జారీ చేసింది.

## చలో పండరీపురం..

(మొదటిపేజీ తరువాయి)

భక్తులు పండరీపురం వరకూ పాదయాత్రగా వెళ్లివస్తుంటారు. పాండురంగ విఠలన్న, సతీ సక్కుబాయి అన్న తెలంగాణ మారుమూల పల్లెల్లో చెక్కుచెదరని ఆదరణీయ భావం ఉంది. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తమ కేబినెట్‌తో పండరీపూర్కు వస్తున్నారని , పూజలు నిర్వహిస్తారని, సంత్ తుకారాం, సంత్ ధ్యానేశ్వర్ల స్మారక మందిరాలకు పుష్పగుచ్ఛాలుంచి నివాళులు అర్పిస్తారని బిఆర్ఎస్ మహారాష్ట్ర ఇన్చార్జి , మాజీ ఎమ్మెల్యే శంకర్ అన్నా ధోంగ్డే తెలిపారు. తెలంగాణ పల్లెల నుంచి పెద్ద ఎత్తున జనం కాలినడకన భక్తిశ్రద్ధలతో మహారాష్ట్రకు తరలివస్తారని, వీరికోసం అక్కడక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారని అన్నా వివరించారు.

## పార్టీ మారడం లేదు

(మొదటిపేజీ తరువాయి)

విశ్లేషణలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. తాను పార్టీ మారబోవడం లేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో జరిగే ప్రచారాలు అబద్ధాలని చెప్పుకొచ్చారు. పార్టీ వీడుతున్నట్లు తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రచారాలు చేస్తే న్యాయపరంగా ఎదుర్కొంటానని హెచ్చరించారు.

## ఈటెల, రాజగోపాల్‌లకు అధిష్టానం పిలుపు

హైదరాబాద్, జూన్ 23 (మనం న్యూస్): తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. తెలంగాణ బిజెపిపై పార్టీ అగ్రనేతలు దృష్టి పెట్టారు. పార్టీలోని తాజా పరిణామాలపై కేంద్ర మంత్రి అమిత్ షా, జెపి నడ్డా ఆరా తీశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపిలో చేరిన ఈటల రాజేందర్, రాజగోపాల్ రెడ్డిని ఢిల్లీకి రావాలని పార్టీ అధిష్టానం ఆదేశించింది. ఈటల, రాజగోపాల్ రెడ్డితో పాటు పలువురు సీనియర్లు ఇటీవల పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. దీంతో బిజెపి అగ్రనేతలు రంగంలోకి దిగారు. అసంతృప్తి నేతలను బుజ్జగించే పనిలో పడ్డారు. బిజెపి ముఖ్యనేతలు నేడు లేదా రేపు ఢిల్లీ పయనం కానున్నారు. అయితే, రానున్న ఎన్నికలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే ఫోకస్ చేసింది. కాంగ్రెస్ నుంచి బయటకు వెళ్లిపోయిన నేతలను పార్టీలోకి చేరాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బిఆర్ఎస్, బిజెపికి చెందిన పలువురు నేతలు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి రేవంత్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు.

## నా ఆరాటం.. పోరాటం తెలంగాణ కోసమే

**కాంగ్రెస్‌లో విలీనం వార్తలను ఖండించిన షర్మిల**



హైదరాబాద్, జూన్ 23 (మనం న్యూస్): కాంగ్రెస్‌లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ విలీనమంటూ వస్తున్న వార్తలను ఆ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఖండించారు. ఇదంతా అసత్య ప్రచామంటూ ట్వీట్ చేశారు. వైఎస్ షర్మిల రెడ్డి తన చివరి శ్వాస వరకు తెలంగాణ బిడ్డగా..తెలంగాణ కొరకు పోరాడుతూనే ఉంటది.. ఊహాజనిత కథలు కల్పిస్తూ, నాకు, తెలంగాణ ప్రజల మధ్య అగాధాన్ని సృష్టించే విఫలయత్నాలు జరుగుతున్నాయి.. పనిలేని, పసలేని దార్శనికులకు నేను చెప్పేది ఒకటే.. నా రాజకీయ భవిత మీద పెట్టే దృష్టిని, సమయాన్ని కేసీఆర్ పాలనపై పెట్టండి.. అన్నివిధాలుగా కేసీఆర్ సర్కారు పాలనలో.. సర్వనాశనమైపోతున్న తెలంగాణ భవితమీద పెట్టండి.. కేసీఆర్ కుటుంబం అవినీతిని ఎండగట్టండి.. నా భవిష్యత్తు తెలంగాణతోనే.. నా ఆరాటం, నా పోరాటం తెలంగాణ కోసమే.. జై తెలంగాణ అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

# సమన్వయంతో పని చేసి సమస్యలు పరిష్కరించుకుందాం

- ఇంచార్జ్ ఎంపిపి దేవి రవిందర్
- ప్రశాంతంగా కొండపాక మండల సర్వసభ్య సమావేశం

కొండపాక, జూన్ 23, మనం న్యూస్ : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేద్దామని కొండపాక మండల వైస్ ఎంపిపి దేవి రవిందర్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో రవిందర్ అధ్యక్షతన కొండపాక మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో మిగిలిన సమస్యల కోసం అంతా కలిసి పాటుప డాలన్నారు. గత ప్రభుత్వాల కాలంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండేవని, తాగునీటి కోసం పడ్డ ఇక్కట్లు వర్ణనాతీతమన్నారు. తెలంగాణ రాక ముందు గ్రామాల్లో నీటి కోసం ఖాళీ బిందెలతో పెద్ద ఎత్తున ధర్నాలు చేశామని కానీ ప్రస్తుత రోజుల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో ఇంటింటికి తాగునీరు అందించి నీటి కష్టాలు తీర్చారన్నారు. ప్రభుత్వ భూములను కాపాడడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సాయిబాబా ఆరోపించారు. తహసీల్దార్ పట్టించుకోవడం లేదని సభలో నిలదీశారు. జప్తినాచారం గ్రామంలో ప్రభుత్వ భూమిలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు తమదే పట్టానని ఆక్రమించుకున్నారని, ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులపై దాడులు జరుగుతున్నా అర్థం చేసుకోవడం లేదన్నా రు. డబ్బులు ఇస్తేనే పనులు చేస్తున్నారని ఆరోపించారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులకు ఇంత వరకు డబ్బులు అందలేదని సిరిసినగండ్ల గ్రామ సర్పంచ్ లక్ష్మారెడ్డి అన్నారు. బొప్పా యిపల్లి గ్రామంలో ఇనపు స్తంభాలను తొలగించి సిమెంట్ స్తంభాలను వేయాలని కోరారు. అవసరమైన వారు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తహసీల్దార్ రామేశ్వర్ తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసినపుడు వాటిని అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాంరెడ్డి, కుకునూరుపల్లి తహసీల్దార్ ఆశాజ్యోతి, ఎంపిటిసిలు, సర్పంచ్ లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.





# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- ఏఓ మోహన్, ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి
- పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీ





తొగుట, జూన్ 23, మనం న్యూస్ః రైతులకు నకిలీ విత్తనాలు విక్ర యిస్తే ఫర్టిలైజర్ షాపు యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తొగుట ఎస్ఐ కరుణాక కర్‌రెడ్డి, వ్యవసాయ అధికారి మోహన్ హెచ్చ రించారు. శుక్రవారం వ్యవసాయ అధికారి మోహన్, ఎస్ఐ కరుణాకర్‌రెడ్డిలు తొగుట మండల కేంద్రంలోని విత్తన దుకణాలలో తనిఖీ చేసి విత్తనాలు, ఎరువుల నిల్వల రిజిస్టర్‌లను పరిశీలించారు. డీలర్‌లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని, వాటికి రసీదులను విధిగా ఇవ్వాలని సూచించారు. డీలర్లు రైతులకు ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు అమ్మినచో విత్తనచట్టం ప్రకారం చర్యలు ఉంటాయని, బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులు విధిగా రసీదులు తీసుకొని వాటిని పంటకాలం అయ్యే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు.

# గోహత్య నిషేధ చట్టాలు కఠినంగా అమలు చేయాలి

- విశ్వహిందూ పరిషత్ డిమాండ్



కొమురవెల్లి, జూన్ 23, మనం న్యూస్ః పాడిపరిశ్రమకు, వ్యవసాయానికి, గ్రామీణ జీవన విధానానికి వెన్నుముకగా నిలిచే పశువులను చట్ట వ్యతిరేకంగా హత్యలు చేయడం దారుణమని, రాష్ట్ర వ్యాప్తంగా గోహత్య నిషేధ చట్టాలు కఠినంగా అమలు చేయాలని విశ్వహిందూ పరిషత్ మెదక విభాగ్ సహ కార్యదర్శి గ్యాదరి రాజారాం, సిద్దిపేట జిల్లా సహ కార్యదర్శి బుసా నరేష్‌లు డిమాండ్ చేశారు. గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముక్కోటి దేవతలకు నిలయమైన గోవు హిందువుల పరమ పవిత్ర దైవమన్నారు. గోవును వధిస్తే మహాపాపమని, ప్రతి యేడాది బక్రీద్ సందర్భంగా రాష్ట్రంలో విచ్చలవిడిగా గో హత్యలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి పనికి వచ్చే పశువులను క్రూరంగా వధించడం చట్టరీత్యా నేరమైనప్పటికీ, వాటిని ఆపడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతుం దన్నారు. బక్రీద్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గోవులను, పశువులను రవాణా చేసే సంద ర్భంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నారని, కాని అవి నామమాత్రంగా అమలు చేస్తున్నారని, ఎలాంటి కేసులు నమోదు చేయకపోవడం దుర్మార్గ మన్నారు. బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో సొంతంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసుకొని గో అక్రమ రవాణాను నిలిపివేస్తామని హెచ్చరించారు. దీనిపై గో ప్రేమికులు, హిందూ సంస్థలు, విహెచ్‌పి, బజరంగ్‌దళ్ అనేక సంద ర్భాల్లో ఉద్యమాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణ మన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గో వధ నిషే.ధ చట్టం కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈక ఆర్యక్ర మంలో బజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ ఎక్కలదేవి శ్రీనివాస్, బజరంగ్ దళ్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ గడీల చంద్రారెడ్డి, కొమురవెల్లి మండల గో రక్ష కన్వీనర్ పాశం భరత్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావుపేట పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం




తొగుట, జూన్ 23, మనం న్యూస్ః తొగుట మండలంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత తెలిపాడ. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించిందని తెలిపారు. ఆ నిధులతో కొంత వరకు పాఠశాల అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రతి సమావేశంలో తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్ పాత్కుల లీలాదేవి వెంకటేశం, ఎస్ఎంసి ఛైర్మన్ కంకణాల అర్చన ఆంజనేయులు, ఉప సర్పంచ్ బండకాడి గణేష్, విద్యార్థుల తల్లిదండ్రులు కల్లెపు రాజు, చందు, ఎంగలి లక్ష్మణ్, వడ్డేరాజు, వడ్డె నర్సింలు, యువకులు జహంగీర్, శివకోటి , యాదగిరి, ఎంగలి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు భవనానికి డిసిసిబి డైరెక్టర్ భూమిపూజ



ములుగు, జూన్ 23, మనం న్యూస్ః ములుగు మండల కేంద్రంలోని మున్నూరుకాపు భవనానికి డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషాలు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల నాయకత్వంలో అన్ని కులాల ఆత్మగౌరవ భవనాలు నిర్మాణం చేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బొడ్డు ప్రవీణ్, గంగలోపోయిన నగేష్, వార్డు సభ్యులు ఆకుల శ్రీరామ్, తోడేటి నరేందర్, తెగుళ్ల కనకయ్య, జాంగిర్, శ్రీను, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దండె కరుణాకర్‌రెడ్డి, మహదేవుని శ్రీనివాస్ గౌడ్, ఆరె పెంటయ్య, మున్నూరుకాపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

ములుగు, జూన్ 23, మనం న్యూస్ః ఏక్ దేశ్ మే దో నిషన్, దో విధాన్, దో ప్రధాన్ నహి చలేగా అని కాశ్మీర్‌ను భారతదేశంలో కలపడం కోసం అఖండ భారత్ ధ్యేయంగా తన ప్రాణాలు అర్పించిన భారతమాత ముద్దు బిడ్డ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి ములుగులో బీజేపి నాయకులు ఘన నివాళులు అర్పించారు. అఖండ భారతావని కోసం ఆయన చేసిన కృషి పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా జిల్లా కార్యదర్శి రాములు, గజ్వేల్ నియోజకవర్గ విస్తార్ చేకూటి అనూష్ యాదవ్ , కో కన్వీనర్‌లు సురేష్, మహేష్, మండల ప్రధాన కార్యదర్శి అచ్యుత్ , ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, సోషల్ మీడియా ఆనంద్‌సాయి, యువ మోర్చ కార్యదర్శి ఆంజనేయులు, నవీన్, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీని ఆశీర్వదించండి : సంకినేని



ఆత్మకూర్‌ఎస్ జూన్ 23 మనం న్యూస్ః కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, బాజాపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినే ని వెంకటేశ్వర్రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలో ఇస్తాళ పురం గ్రామంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామాలలో సిసి రోడ్లు, స్మశాన వాటిక, రైతువేదిక, డంపింగ్ యార్డలను, అదేవిధంగా హారిత హారం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నుండి విడుదల అయిన నిధులేనని ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వమే రైతులు పండించిన పంటను చివరి గింజవరకు కొనుగోలు చేస్తుందని గుర్తు చేశారు. 2014 నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక వరి మద్దతు ధర రూ. 1360 నుండి రూ. 2203కు పెంచడం జరిగిందని, కిసాన్ యోజనద్వారా అన్నదాతకు ఏడాదికి రూ. 6వేలను ఇవ్వడం జరుగుతుందని వివరిం చారు. అనంతరం ఇంటింటికి తిరుగుతు ప్రజలకు కరపత్రాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పందిరి రాంరె డ్డి, కర్నాటి కిషన్, తూడి సారయ్య, అస్లాం, మాధవరెడ్డి, యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, చందు నాయక్, సూరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్‌భారత్‌తో రూ.5 లక్షలు ఉచిత బీమా : సంకినేని



సూర్యాపేట టౌన్ జూన్ 23 మనం న్యూస్ః ఆయుష్మాన్‌భారత్ పథకంతో రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రూ. 5లక్షల ఉచిత బీమా కల్పిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 42వ వార్డులో జన సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బాజాపా అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... తొమ్మిది సంవత్సరాల మోడీ పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, అదేవిధంగా నియోజకవర్గంలో, సూర్యాపేట మున్సి పాలిటీకి పలు సంక్షేమ ఫలాలను అందించిన ఘనత తమ పార్టీదేన న్నారు. పేటలో మహాప్రస్థానం నిర్మాణానికి రూ. 2.99 కోట్లను కేంద్ర ప్రభుత్వం అందించిందని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి, పార్కుల అభివృద్ధికి, హారిత హారానికి, రోడ్ల నిర్మాణానికి అధిక నిధులను కేంద్ర ప్రభుత్వమే కేటాయించిందని, ముద్ర యోజన పథకం కింద రుణాలను సైతం ఇస్తుందని జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం శ్యాం ప్రకాశ్ ముఖర్జీ బ లిదాన్ దివాస్ సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నాటి కిషోన్, యండి అబిద్, సలిగంటి వీరేంద్ర, మన్మదరెడ్డి, వెంకటరెడ్డి, మీర్ అక్బర్, క్రాంతి, పాషా, వల్దాస్ ఉపేందర్, మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు అయినాపురం శ్యామలగౌరి, తదితరులు పాల్గొన్నారు.

## బాల్ భవన్ వ్యవస్థాపకునికి ఘన నివాళులు




సూర్యాపేట టౌన్ జూన్ 23 మనం న్యూస్ః పట్టణంలో బాల్ భవన్ వ్యవస్థాపకుడు వివి రామయ్య ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ప్రస్తుత బాల్‌భవన్ సూపరిండెంట్ బండి రాధకృష్ణరెడ్డి, సిబ్బందితో కలిసి బాల్ భవన్ ఆవరణలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... సూర్యాపేట నందు బాల్ భవన్ ఏర్పాటు చేయడంలో వివి రామయ్య కృషి, శ్రమ ఎంతో ఉందని, చిన్నారులు, విద్యార్థులకు సాహిత్యం, సంస్కృతి సాంప్రదాయలు అందించాలనే తలంపుతో ఇక్కడ ఏర్పాటు చేశారని తెలిపారు. అదే విధంగా స్పందన అవయవదానం అనే ఒక సంస్థను ఏర్పాటు చేసిన ఘనతకూడా ఆయన సొంతం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హమీద్‌ఖాన్, వెన్న కవితా, శ్రీనివాస్‌రెడ్డి, విక్టర్, సిబ్బంది ఎల్లయ్య, సింగ్, ఉమా, అనిల్, సాయి, వీరయ్య, పద్మ, సునీత, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత



భూదాన్ పోచంపల్లి, జూన్ 23 (మనం న్యూస్): అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్న ఘటన పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి శివార్లు చోటు చేసుకోవడం జరిగింది, సిఐ మహేష్ స్థానిక ఎస్సై విక్రం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రాజమండ్రి నుండి రెండు డీసీఎంలో మరియు మహబూబాబాద్ నుండి ఒక బులోరా వాహనంలో సుమారు 130 గోవులను హైదరాబాద్ కు తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు వాహనాలను తనిఖీని ఏర్పాటు చేయగా పట్టు పడడం జరిగింది వాహనాన్ని సీజ్ చేసి 8 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా ఎస్సై విక్రం రెడ్డి తెలిపారు.

## వితంతువులపై వివక్షత విడనాడాలి



సిద్దిపేట రూరల్, జూన్ 23, మనం న్యూస్ః అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం సందర్భంగా బాలవికాస మహిళా సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి వితంతువుల వివక్షతపై వెంకటాపూర్ గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలవికాస మహిళా కో ఆర్డినేటర్ లక్ష్మి మాట్లాడుతూ బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో వితంతువులపై వివక్షత విడనాడాలని, వారిని సమాజంలో తోటి మహిళలతో సమానంగా చూడాలని మూఢ నమ్మకాలు నమ్మవద్దని, చిన్న వయసులో భర్తను కోల్పోయిన వితంతువులు పునర్వివాహాలు చేసుకునే విధంగా ప్రోత్సహించి వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోసాని లక్ష్మి, ఉపాధ్యయులు, మహిళలు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ సభకు తరలిరండి

సిద్దిపేట అర్బన్, జూన్ 23, మనం న్యూస్ః ఈనెల 25వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శక్తి గార్డెన్స్‌లో జరిగే మాదిగ మహాసభను జయప్రదం చేయాలని ఏంఎస్‌పి జిల్లా ఇంచార్జ్ లింగంపల్లి శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జ్ పెరిక పరశు రాములు అన్నారు. శుక్రవారం సిద్దిపేటలో వారు విలేకర్లతో మాట్లాడుతూ సభకు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నందున మాదిగ, ఉప కులాల ప్రజలు, మహాజనులు, ప్రజాస్వామిక వాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి దిక్సూచిగా నిలిచే విధంగా దేశంలోని పీడిత వర్గాలన్నీ గర్వపడేలా ఉద్యమం చేస్తూ గత 29 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎన్నో రాష్ట్రాల్లో ఉద్యమాలు చేస్తూ ఈనెల 25వ తేదీన సిద్దిపేటలో శక్తి గార్డెన్‌లో జరిగే ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల జిల్లా సాధన సదస్సుకు విచ్చేస్తున్న మహాజన నేత మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గ కో ఇంచార్జ్ కొలిమి మల్లేశం, నాయకులు సుందు స్వామి, కొత్తపల్లి కనకయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిలేదు దోపిడి ఉంది



తిరుమలగిరి జూన్ 23 మనం న్యూస్ః తుంగతుర్తి నియోజవర్గంలో ప్రగతి శున్యం దోపిడి ఎక్కువగా ఉందని, బాజాపా జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అవినీతి దోపిడి జరుగుతుందని, దళిత బంధులో నాయకులు, కోట్లు వెనుకేశారని విమర్శించారు. గ్రామాలలో భూదోపిడి, తేమ పేరుతో రైస్ మిల్లర్లు అన్నదాతలను దోపిడి చేస్తున్నారని, విద్య, వైద్యం వెనుకబాటుకు గురైందని, రోడ్లన్ని అద్వాన్నంగా తయారు అయ్యాయని, నియోజకవర్గంలో ఏ ఒక్క నిరుపేదకు డబుల్ బెడ్ రూమ్ అందించలేదని విమర్శించారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షుడు చిర్రబోయిన హన్మంతు యాదవ్, నాయకులు చిరంజీవి, సంతోష్‌నాయక్, అర్జున్, వెంకన్న సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి



పెన్‌పహాడ్ జూన్ 23 మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం వయో వృద్ధుల సంక్షేమానికి కృషి చేయాలని వయో వృద్ధుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచంద్రరెడ్డి, మండల అధ్యక్షుడు రంగినేని లక్ష్మీకాంతరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం తహసిల్దార్ శేషగిరి రావుకు, ఎఎస్సై వెంకటరత్నంకు పలు డిమాండ్లతో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మండల కేంద్రంలో వయో వృద్ధుల ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి వేదింపుల బారిన పడుతున్న వృద్ధులను కాపాడాలని కోరారు. తల్లిదం డ్రులకు అన్నం పెట్టకుండా హింసిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు గజ్జెల ధర్మారెడ్డి, రామకృష్ణరెడ్డి, నారాయాణరెడ్డి, మోహన్‌రావు, విజయ్ కుమార్, చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణయ్య హత్యలో అసలు సూత్రదారులను అరెస్టు చేయాలి

- మంద కృష్ణ మాదిగ

బచ్చన్నపేట, జూన్ 23, మనం న్యూస్: మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంపిడిఓ నల్లా రామకృష్ణయ్య హత్య వెనుకాల వున్న అసలు సూత్రదారులను అరెస్టు చేసి ఎస్సి, ఎస్టీ యాక్టు కేసు పెట్టాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థపాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం వారు పోచన్నపేట గ్రామానికి చేరుకొని రామకష్ణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో భూ కబ్జాలు ఎక్కువయ్యాయాని ఎమ్మెల్యేలు నియంతల్లా వ్యవహరిస్తూ పోలీస్ యంత్రాంగాన్ని గుప్పెట్లో పెట్టుకొని గుండాల చేత మర్డర్లు చేయిస్తున్నరన్నారు. రామకష్ణయ్య పేదల మనిషిగా వుంటూ భూకబ్జాకోరులకు కంటివిదుపుగా తయారయ్యాడాని, అది జీర్ణించుకోలేక హత్య చేయించారాని అన్నారు. గిరబోయిన అంజయ్య అనే జెడ్పి వైస్ చైర్ పర్సన్ భర్త భూకబ్జాలు చేస్తుండేవాడని రామకష్ణయ్యను పోయిన సంవత్సరం జూన్ నెలలోనే హత్య ప్రయత్నం చేశాడన్నారు, అప్పుడు కూడా రాజకీయ, పోలీస్ యంత్రాంగం ఆండతో కేసులు కూడ కాలేదన్నారు. అంతేగాక తమ అత్తగారి భూమి విషయంలో స్వంత బామ్మర్ది భార్యను కూడ సుపారి గ్యాంగ్ తో చంపించాండన్నారు. అప్పుడు కూడ పై యంత్రాంగం తో పాటు పోస్టు మార్టమ్ రిపోర్టులు కూడ మార్పించండన్నారు. ఈ రామకష్ణయ్య హత్య కూడ పోయిన మే నెలలో నారాయణపురం గ్రామంలో జరిగిన దుర్గమ్మ పండగ సందర్భంగా ఆ గ్రామ సర్పంచి ఇంట్లో జరిగిన విందులో మండలం లోని కొందరు సర్పంచులు పాల్గొనగా అక్కడ గంగం సతీష్ రెడ్డి అనే సర్పంచి రామకష్ణయ్య ను చంపితే నా వంతుగా పది లక్షలు ఇస్తానని అన్నా సమాచారం మాదగ్గర ఉందన్నారు. అప్పటి నుండే రోజు రెక్కి నిర్వహించినట్లు తెలిసిందన్నారు. రామకష్ణయ్య దారుణ హత్యలో అధికార పార్టి నాయకులు, ఉన్నత వర్గాలు వున్నారని వీరందరికి బాస్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అని అన్నారు. అంతేగాక నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించిన సిఐ నాగబాబు, ఏసిపి దేవేందర్ రెడ్డి లను కూడ సస్పెండ్ చేయాలన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం హై కోర్టు జడ్జితో విచారణ జరిపించాలని, సీబిఐ ద్వారా విచారణ చేపట్టాలని డిమాండు



చేశారు. హత్యకు ప్రేరేపితులైన వారిపై ఎస్సి ఎస్టీ యాక్టు కేసు పెట్టి శిక్ష పడేలా చూడాలని అన్నారు. లేని పక్షంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. రామకష్ణయ్య కుటుంబానికి ఎస్సి రిజర్వేషన్ నిధులతో పాటు, సిఎం సహాయ నిధి ద్వారా కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దెల రమేశ్, అల్వాల నర్సింగరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విరోధినిగా భద్రకాళి అమ్మవారు



వరంగల్ కల్చరల్, జూన్ 23, మనం న్యూస్ : నగరంలోని ప్రసిద్ధిగాంచిన భద్రకాళి అమ్మవారు శాకంబరి ఉత్సవాలు ఐదవ రోజుకు చేరాయి శుక్రవారం ఉదయం భద్రకాళి శేషు అమ్మవారిని కాళీ క్రమాన్ని అనుసరించి విరోధినిగా షోడశి క్రమాన్ని అనుసరించి వాహిని వాసిని గా అలంక రించి పూజలు నిర్వహిం చారు శుక్రవారం కావడంతో భక్తులు అమ్మవారి దర్శనంకు పోటెత్తారు భక్తులకు కావలసిన మంచినీరు ప్రసాదము తదితర ఏర్పాట్లు ఆలయ ఈఓ శేషు భారతి ప్రేయవేక్షించారు తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు

## ఆపద్బాంధవుడు కేసీఆర్



నర్మెట్ట, జూన్ 23, మనం న్యూస్ : బడుగు బలహీన వర్గాల అభివద్ధి కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన దన్నారపు రాజేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో నిమ్స్ లో చికిత్స పొందుతున్నాడు కాగా స్థానిక నాయకుల నుండి విషయం తెలుసుకున్న ఆయన చికిత్స నిమిత్తం మంజూరైన రెండు లక్షల 50 వేల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి ని శుక్రవారం నిమ్స్‌కు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఎల్ఓసి కోసం కషి చేసిన కిరణ్ కుమార్ కు బాధితుని కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట ఉదయ్ కుమార్, హేమంత్ బాబు తదితరులు ఉన్నారు

## కురుకుల్లా మాత క్రమంలో భద్రకాళి అమ్మవారు





వరంగల్ కల్చరల్, జూన్ 22, మనం న్యూస్ : నగరంలోని ప్రసిద్ధి గాంచిన భద్రకాళి దేవాలయంలో శాకంబరీ ఉత్సవాలు నాలుగవ రోజుకు చేరాయి నాలుగవ రోజున ఉదయం అమ్మవారికి కార్యక్రమాన్ని అనుసరించి భద్రకాళి శేషు కురుకుల్లా మాతగాను సోడాసిక్రమాన్ని అనుసరించి బేరుండా మాతగాను అలంకారం చేసి పూజారాధనలు నిర్వహించారు కురుకుల్లా మాత కాటుక లాంటి నల్లటి చీకటి వర్ణంతో ఉండి సముదాము నందు మనీ మయమైన నౌకాయానము అతి శీఘ్రముగా జరుపుతూ ప్రారంభ దశమును సంసార సాగరము నందు కొట్టుమిట్టాడు తున్న జీవులను తన నౌకయందు ఎక్కించుకొని దరిచేస్తుంది బేరుండా మాత పాపములను క్షమింపచేయునని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా దిగ్విజయం

- ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- ఎమ్మెల్యే రాజయ్య బుగులు వెంకటేశ్వర స్వామికి తల నీలాలు సమర్పించిన ఎమ్మెల్యే రాజయ్య



చిల్పూర్, జూన్ 23, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. 21 రోజులపాటు పల్లె ప్రగతి నివేదన యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజయ్య మూడవసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని శుక్రవారం బుగులు వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే రాజయ్య ఐదు కత్తెరల తలనీలాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ జూన్ 2 నుండి 22 వరకు నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో పాల్గొని విజయ వంతం చేయడానికి కషి చేసిన నియోజకవర్గ ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులకు, గ్రామస్థాయి నాయకులకు పేరుపేరునా ఎమ్మెల్యే రాజయ్య కతజ్ఞతలు తెలిపారు. 9 సంవత్సరాల తెలంగాణ పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిందన్నారు. అలాంటి పథకాలను ప్రజలకు చేర వేయాలని సదుద్దేశంతో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు 21 రోజులపాటు నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సంక్షేమ పథకాలను పల్లె ప్రగతి నివేదన యాత్రలో భాగంగా ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. అంతేకాక ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవడం జరిగిం దన్నారు. ఆయా సమస్యలను త్వరలోనే పరిష్కరించడానికి చర్యలు తీసుకుం టామని ఆయన అన్నారు. ప్రజలకు మరింత మమేకం కావాలని నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో పల్లెనిద్ర చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు చేయలేని అనేక పథకా లను తెలంగాణ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో పూర్తి చేయడం సంతోషకరమన్నారు. మూడవసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవాలన్నదే కేసీఆర్ లక్ష్యమని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టం కార్యాలయం ప్రారంభం



మల్హర్, జూన్ 23, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి పి. నారాయణ బాబు జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ సిస్టం కౌన్సిల్ కార్యాలయాన్ని శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ నుండి ప్రసారం అయిన వర్చ్యువల్ ఇనాగరేషన్ కార్యాక్రమాన్ని వీక్షించారు. అనంతరం లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టంలో సేవలు అందించడానికి మెరుగు రవీందర్, కంప అక్షయ, గార్లపాటి ప్రియాంక న్యాయవాదులను నియమించి వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రతి పౌరుడికి సమ న్యాయం అందించడానికి ఏర్పడిందే లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టం అని అన్నారు. పేదరికం, ధన బలం, కండ బలం, ఆర్థిక స్తోమత ల వలన పౌరులు సరిఅయిన సమయంలో న్యాయం పొందలేక కొన్ని రోజుల తరబడి జైళ్లల్లో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాంటి వారికి జన్మతః వచ్చిన హక్కులను, రాజ్యాంగపు హక్కులను కాపాడే ఉదేశ్యంతో ఏర్పాటు చేసిందే ఈ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టం అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,21,22 ను అనుసరించి ప్రతి పౌరుడికి సమ న్యాయం అందించడమే ప్రధాన కర్తవ్యంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టం పనిచేస్తుంది అని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామ్‌చందర్ రావు, భూపాలపల్లి డీఎస్పీ రాములు, కొత్తగా నియమింపబడిన చీఫ్, డిప్యూటీ చీఫ్, అసిస్టెంట్ మరియు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆదులాపురం శ్రీనివాస్, న్యాయవాదులు, పోలిసు సిబ్బంది, సింగరేణి సంస్థ ప్రతి నిధులు, వివిధ ప్రభుత్వ శాఖల ప్రతినిధులు కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరంతర ప్రక్రియ బీసీలకు లక్ష రూపాయల పథకం

- అన్ని బిసి కులాలకు త్వరలో 1,00,000 రూపాయల పథకం
- మంత్రి గంగుల కమలాకర్ హామీ



కాజీపేట, జూన్ 23, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల (బీసీ) కులాలు అందరికీ లక్ష రూపాయల పథకాన్ని వర్తింపచేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కష్ణయ్య ఆధ్వర్యంలో జాతీయ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు రాష్ట్ర మంత్రి గంగుల కరుణాకర్‌ను రాష్ట్ర సెక్రటేరియట్లోని అతని కార్యాలయంలో శుక్రవారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు ఆర్.కష్ణయ్య మాట్లాడుతూ దళితులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం వారి హక్కులను వారు అనుభవిస్తున్నారని, ఉన్నత కులాలు తమ ఆర్థిక బలంతో చట్టసభలలోను, ఆర్థిక విషయాలలో ముందుండి ప్రభుత్వ పథకాలలో లబ్ధి పొందుతున్నారని, బీసీలు మాత్రం ఎలాంటి లబ్ధి పొందడం లేదని, కనీసం లక్ష రూపాయల పథకాన్ని అయినా బీసీ కులాల అందరికీ వర్తింప చేయాలని కోరారు. అలాగే దళితులవలె బీసీ కులాలలోనూ ఆర్థికంగా వెనుకబడిన వారు అనేక కుటుంబాలు ఉన్నాయని, రెక్కాడితే డొక్కాడని పరిస్థితిలో ఉన్న కుటుంబాల అందరికీ దళిత బందులాగా బీసీ బందును ప్రకటించి బీసీలను ఆర్థికంగా ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఆన్లైన్లో అన్ని కులాల వారు దరఖాస్తు చేసుకు నేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనికి వెంటనే స్పందించిన రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ 15 కులాలకు వర్తింపచేసిన లక్ష రూపాయల పథకం త్వరలో అన్ని బీసీ కులాలకు వర్తించేలా చర్యలు తీసుకుంటామని, ఇది నిరంతర ప్రక్రియ అని బీసీ కులాల వారు ఎవరు కూడా ఇబ్బంది పడకుండా వెంటనే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మంత్రి తారక రామారావు దష్టికి తీసుకువెళ్లి అందరికీ వచ్చేలా చూస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు.

అనంతరం ప్రభుత్వ ప్రధాన సలహాదారు సోమేశ్ కుమార్, బీసీ కమిషనర్ బుర్ర వెంకటేశం గౌడ్‌లను కలిసి విజ్ఞప్తి పత్రాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు ఆలకుంట్ల ఎల్లయ్య, జాతీయ కన్వీనర్ బొజ్జ కష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు రాజేందర్ ముదిరాజ్, ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న నాయకులు కార్యకర్తలు



హసన్‌పర్తి, జూన్ 23, మనం న్యూస్ : హసన్‌పర్తి మండలంలోని సిద్దాపురం, కొత్తపల్లి గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగళ్ళపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులను కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిద్దాపురం గ్రామానికి చెందిన ఏరు కొండ సుధాకర్ , గుమ్మడి దేవరాజ్, ముసుకు లక్ష్మణ్ చిల్లా రమేష్, బొల్లి రాజేంద్ర, చిల్లరాజు, జిల్లా రవి చిల్ల సాంబయ్య, కొత్తపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు గుండా ప్రభాకర్ గుడిపాటి రాజిరెడ్డి, కొంగల రవి తదితలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినట్లు మల్లపాటి అధ్యక్షులు కోరేటి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సోషల్ మీడియా ఇంచార్జి పుట్ట తిరుపతి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొక్క చిరంజీవి, మంద రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు బొక్క చిరంజీవి, ఏడుకొండ నవీన్, బీసీ సెల్ శ్రీధర్, చీకటి జయశంకర్, బొల్లా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం నిధులతోనే పల్లెల అభివృద్ధి

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బీరప్ప



నర్మెట్ట, జూన్ 23, మనం న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే పల్లెల్లో అభివద్ధి పనులు జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకంలో కేంద్ర వాటా ఉందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు మహాజన సంపర్క యోజనలో భాగంగా గండిరామారంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గడపగడపకు కార్యక్రమంలో కేంద్రం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీలకు 90 శాతం నిధులు కేంద్రం ఇస్తున్నవేనని గ్రామాలలో సిసి రోడ్లు వీధిలైట్లు ఉపాధి హామీ కరువు పనులు హరితహారాలు నర్సరీలు, స్మశాన వాటికలు, ఇంటింటికి మరుగుదొడ్లు, డంపింగ్ యార్డ్స్, ఇంకుడు గుంతలు, అంగన్వాడీలు, పౌష్టికాహార కేంద్రాలు, రైతు వేదికలు తదితర పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నడుస్తున్నాయని తెలిపారు. రైతులకు అందిస్తున్న ఎరువులపై రూపాయలు 18 వేల కోట్ల సబ్సిడీ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం భరిస్తున్నదేనని దీనికి తోడు రూపాయలు ఆరువేలు రైతుబంధు మోడీ అందిస్తున్నారని ఇవన్నీ నిజం కాదా అని ప్రశ్నించారు మహిళల కోసం పలు సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రజలకు, కార్యకర్తలు వివరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం టిఆర్ఎస్ నాయకులు మోడీపై బురదజల్లే కార్యక్రమం తప్ప తెలంగాణలో జరిగిన అభివద్ధి శూన్యమని ఉద్యోగ ఉపాధి కరువై యువత రోడ్డున పడిందని రానున్న ఎన్నికల్లో బిజెపికి గెలుపు ఖాయమని ప్రజలు ఆశీర్వ దించాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం బీరప్ప ట్రస్టు ఆధ్వర్యంలో యువతకు క్రికెట్ కిట్లను అందజేశారు కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు, నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నవీన్, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అఫ్జల్, సీనియర్ నాయకులు చెవుల రాజు, చలం, శంకర్, సుధాకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## డీఎస్పీ పింగిలి ప్రశాంత్ రెడ్డికి అభినందనలు

- ప్రజాభిమానం పొందిన పోలీసు అధికారి
- వల్లెంకుంట మాజీ సర్పంచ్ ఐత తిరుపతి రెడ్డి



మల్హర్, జూన్ 23, మనం న్యూస్: నిరంతరం ప్రజా సమస్యలను తీర్చడంలో నిమగ్నమయ్యే సీఐ పింగిలి ప్రశాంత్ రెడ్డికి డిఎస్పీగా ప్రమోషన్ రావడం పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం వల్లెంకుంట గ్రామ మాజీ సర్పంచ్ ఐత తిరుపతి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు తిరుపతి రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మండలం లోని కొయ్యూరు పోలీస్ స్టేషన్లో 2000 సంవత్సరంలో ఎస్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన పింగిలి ప్రశాంత్ రెడ్డి గ్రామీణ ప్రజలతో మమేకమై ప్రతి ఒక్కరికి కుటుంబ సభ్యుడి మాదిరిగా మారి పలువురి ప్రశంసలు పొందారని కొనియాడారు. చదువుకు ఆమెడ దూరంలో ఉండి తీవ్రవాదం వైపు ఆకర్షితులైన గొర్రె మల్లయ్య పల్లె గ్రామానికి చెందిన పలువురు యువకులకు కౌన్సిలింగ్ నిర్వహించి వారిని ప్రజా జీవితంలో కలపడమే కాకుండా, తన సొంత ఖర్చులతో పాఠశాల నిర్మించి విద్యా ప్రదాతగా నిలిచారని, కొండంపేట గ్రామపంచాయతీ పరిధిలోని కుంభంపల్లి గ్రామానికి సరైన దారి లేక ప్రజల కష్టాలను గమనించి సంబంధిత రైతులతో మాట్లాడి దగ్గరుండి రోడ్డు నిర్మాణానికి సహకరించిన ప్రశాంత్ రెడ్డి సేవలను ఈ ప్రాంత ప్రజలు ఏప్పటికీ మర్చిపోరని అన్నారు. తీవ్రవాదం ఉదతంగా కొనసాగుతున్న అప్పటి కాలంలో ప్రజల మనోభావాలను గుర్తించి వారి సమస్యలను సున్నితంగా పరిష్కరించిన ప్రశాంత్ రెడ్డి ఒక మెన్నతమైన వ్యక్తిత్వం గల పోలీస్ అధికారిగా నిలిచారని అన్నారు. తను పని చేసిన అన్ని పోలీస్ స్టేషన్ లలో ఆ ప్రాంత ప్రజలతో మమేకమై ప్రజల గుండెల్లో చిరస్థానం పొందిన ప్రశాంత రెడ్డి డిఎస్పీగా ప్రమోషన్ పొందడం మండల ప్రజలకు ఆనం దంగా ఉందని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత ప్రమోషన్లు పొందాలని కోరుకుంటున్నట్లు మాజీ సర్పంచ్ ఐత తిరుపతి రెడ్డి తెలిపారు.

## డిగ్రీ కళాశాల స్పెషలాఫీసర్‌గా బాధ్యతలు స్వీకరణ



నాగార్జునసాగర్, జూన్ 23 (మనం న్యూస్) : నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల డిగ్రీ కళాశాల స్పెషలాఫీసర్‌గా రవీంద్ర చారి నూతన బాధ్యతలు స్వీకరించారు. స్పెషల్ ఆఫీసర్‌కు జూనియర్ డిగ్రీ కళాశాలల సిబ్బంది పుష్పగుచ్ఛముతో స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా స్పెషల్ ఆఫీసర్ రవీంద్ర చారి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి ఉత్తీర్ణత శాతం, కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, అందుకు తన వంతు బాధ్యతగా విద్యార్థులకు విద్యాప రంగా ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాలల ప్రిన్సిపాల్ రజనీ కాంత్, ఏటీపీ ధనమ్మ, హేమలత, సునీత, సబిత, చంద్రమౌళి, సూపర్ ఇంటెండెంట్ రవీందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## చింతకుంటలో సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమం



ధారూర్ జూన్ 23 మనం న్యూస్:మండల పరిధిలోని చింతకుంట ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం నాడు చిన్నారులకు సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన తెలుగు విష్ణు విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్, పలకలు విద్యార్థులకు అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ అనంతయ్య, వైస్ చైర్మన్ యాదయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన దశాబ్ది వేడుకల సంబరాలు

- ఇక ఎన్నికలపై దృష్టి సారించనున్న కెసిఆర్

హైదరాబాద్, జూన్ 23 (మనం న్యూస్): బిఆర్‌ఎస్ గెలుపు గుర్రాల జబితాను సిద్ధం చేసుకుంటోంది. ఉండాల్సిన వారు ఎవరు.. పోవాల్సి వారు ఎవరన్నదానిపై కెసిఆర్ స్పష్టమైన అవగాహనతో ఉన్నారు. ఎవరిని ఎక్కడ నిలబెడితే గెలుస్తారన్నది కూడా బాగా కాచి వడపోసే ఉంటారు. ఇప్పుడున్న ఎమ్మెల్యేలలో కొందరిని నిర్దాక్షిణ్యంగానే పక్కకు తప్పించడం ఖాయంగా కనిపిస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ హ్యాట్రిక్ విజం సాధించాలన్న లక్ష్యంతో ఉన్న కెసిఆర్ ఇప్పటికే పలు నివేదికలను తెప్పించుకుని కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. దశాబ్ది ఉత్సవాలు ముగియడంతో ఇక పార్టీ కార్యక్రమాలపైనే కెసిఆర్ ప్రధానంగా దృష్టి పెట్టడం కాయంగా కనిపిస్తోంది. ఈసారి జాతీయ స్థాయిలో బలంగా పోరాడాలన్న సంకల్పంతో ఉన్న కెసిఆర్ తన కూతురు కవితను మళ్లీ ఎంపిగా పంపే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. కవిత నిజామాబాద్, వినోద్ కుమార్ కరీంనగర్ దాదాపుగా ఖాయమైనట్లే. దీనికితోడు ఢిల్లీలో పార్టీ వాణిని గట్టిగా వినిపించే టీమ్ ఉండాలని కూడా కెసిఆర్ ప్రణాళికలో ఉందని అంటున్నారు. ఏ విషయాన్నైనా ఢిల్లీ వేదికగా స్పందించేలా కార్యాచరణ సాగుతోంది. దీనికితోడు ఏ పార్టీలో ఎవరు గట్టి నాయకులు ఉన్నారన్నది కూడా చూస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ బహిష్కృత నే ఈటెల రాజేందర్‌ను మళ్లీ తిరిగి పార్టీలోకి తీసుకోవాలని కోరుతున్నట్లు సమాచారం. అలాగే దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావును కూడా పిలవాని కూడా కొందరు కెటిఆర్ దగ్గర ప్రస్తావించినట్లు తెలుస్తోంది. బిజెపిని దెబ్బ కొట్టడంతో పాటు ఈ ఇద్దరు వస్తే రెండు సీట్లు ఖాయం అన్న భావన ఉంది. ఈటెల కూడా బిజెపిలో ఇమడలేకపోతున్నారని తాజా పరిస్థితులను బట్టి తెలియచేస్తోంది. బీజేపీలో తీవ్ర అసంతృప్తితో ఉన్న పార్టీ జాతీయ కార్యవర్గసభ్యుడు, చేరికల కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్.. సీనియర్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అడుగులు ఎటువైపు పడబోతున్నాయన్న విషయం ఆసక్తిని రేపుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో సమీకరణాలు మారుతున్న నేపథ్యంలో వీరిద్దరూ తమ పార్టీలోకి వస్తారంటూ కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తుండగా.. వీరు కూడా ప్రచారాన్ని ఖండించకపోవడం పార్టీలో చర్చనీయాం శమైంది. తనకు కీలక పదవి ఇస్తామన్న హామీని అమలు చేయక పోవడంతో పార్టీ నాయకత్వం వైఖరిపై ఈటల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. బీఆర్‌ఎస్‌ను వీడి బీజేపీలో చేరిన ఈటలకు పార్టీ ప్రచార కమిటీ చైర్మన బాధ్యతలను అప్పగిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. అయితే, అందుకు అనుగుణంగా ప్రకటన వెలువడక పోవడంతో ఈటల అసహనానికి గురవుతున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగు తోంది. దీంతో ఈటెలను లాగాలని రేవంత్ ప్రయత్నిస్తున్నట్లు సమా చారం. అలాగే కెటిఆర్ కూడా ఈటెలను తిరిగి తీసుకుంటే అభ్యం తరం లేదన్న రీతిలో ఉన్నట్లు సమాచారం. రాజకీయాలల్లో ఏదైనా సాధ్యం కనుక దీనిపై పెద్దగా పట్టింపులు ఉంకపోవచ్చు. ఎందుకంటే ఇటీవలే స్వామిగౌడ్, దాసోజు శ్రవణ్‌లు తిరిగి టిఆర్‌ఎస్ గూటికి చేరారు. మరోవైపు, పార్టీ చేరికల కమిటీ అధ్యక్షుడిగా ఉన్న ఈటల కొద్దిరోజుల కిందట మరో నలుగురు సీనియర్ నాయకులతో ఖమ్మం వెళ్లి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతో సమావేశం కావడం.. వారిని బీజేపీలోకి ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వారే తనకు రివర్స్ కౌన్సిలింగ్ ఇచ్చారంటూ అప్పట్లో ఈటల చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఈ పరిణామం తరవాత బిజెపిలో కూడా పెద్దగా లాభం లేదన్న రీతిలో ఈటెల ఉన్నారంటూ ప్రచారం సాగుతోంది.

## 37వ ఎడిషన్ ఆఫ్ ఒలంపిక్ డే రన్ 2023 కార్యక్రమాన్ని

# జెండా ఊపి ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్




వికారాబాద్ జూన్ 23 మనం న్యూస్:వికారాబాద్ జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 37వ ఎడిషన్ ఆఫ్ ఒలంపిక్ డే రన్ 2023 కార్యక్రమాన్ని శుక్రవారం నాడు వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, జిల్లా క్రీడా శాఖ అధికారి హనుమంత రావు, వికారాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ మాలే లక్ష్మణ్, సీఐ టంగుటూరి శ్రీను,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### - పార్క్ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్



బిఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవు తుందని. 70 ఏళ్లలో చేయని అభివృద్ధిని కేవలం 9 ఏళ్లలో చేసి చూపించిన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారథ్యంలో తెలం గాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. శుక్రవారం నాడు అభివృద్ధి పనులలో భాగంగా వికారా బాద్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు సూర్య ప్రకాష్ టౌన్షిప్ లో రూ.4 లక్షల 80 వేల పట్టణ ప్రగతి నిధులతో పార్కు పనులకు చైర్ పర్సన్ స్థానిక కౌన్సిలర్ చందర్ నాయక్ గారితో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించరు ఈ కార్యక్రమంలో మేనేజర్ కృపాకర్, వర్క్ ఇన్స్పెక్టర్ నాగేందర్, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు తది తరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సహకారంతో 28వ వార్డులో అభివృద్ధి

- రూ. 30 లక్షల ఎస్టీఎఫ్ నిధులతో రోడ్డు పనులు





తాండూరు, జూన్ 23 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సహకారంతో మున్సిపల్ వార్డుల అభివృద్ధి జరుగుతోందని స్థానిక బీఆర్‌ఎస్ నేతలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రూ. 30 లక్షల ఎస్టీఎఫ్ నిధులతో రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అదే విధంగా కౌన్సిలర్ విజయాదేవి మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 28వ వార్డులో స్థానిక కౌన్సిలర్ విజయదేవి ఆధ్వర్యంలో రోడ్డు పనులను ప్రారంబించారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీపా నర్సింలు హాజరై రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు వి.రంగారావు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు

# తాత్కాలిక పద్ధతిలో నియామకాలు




కోడంగల్, జూన్ 23 మనం న్యూస్: వికారాబాద్ జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలు , కళాశాలలో వివిధ సబ్జెక్టుల్లో విద్య బోధనకు తాత్కాలిక పద్ధతిలో నియామకాలు చేపడుతున్నట్లు ఆర్ సి ఓ, పి. యాదయ్య గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేయాల్సి ఉంటుందన్నారు. తెలుగు,హిందీ, ఇంగ్లీష్,గణితం, సైన్స్, సోషల్, కామర్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ మరియు ఫిజిక్స్ సబ్జెక్టుల్లో విద్యా బోధన ఇంగ్లీష్ మీడియంలో చేయాల్సి ఉంటుందన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత విద్యార్హతలు గల సర్టిఫికెట్లతో దగ్గరలో ఉన్న మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులకు చివరి తేదీ 28-06-2023 అనీ,వీటికి సంబంధించి డెమో మరియు ఇంటర్వ్యూ పరిగి లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో 30వ తేదీ నాడు ఉదయం 8:30 నుండి సాయంత్రం4:30 నిమిషాల వరకు నిర్వహించబడునని తెలిపారు. మరిన్ని వివరాలకు 9618135006 మరియు .9154 902280 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులలో పిజీ, మరియు బిఎడ్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.

## బొంరాస్‌పేట్ మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎప్పుడు ?




కోడంగల్ జూన్ 23 మనం న్యూస్ : లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు కోడంగల్ పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్ హెచ్ పియస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాశ్ రాథోడ్ మాట్లాడుతూ, బొంరాస్ పేట్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని వాగ్ధానం చేసిన నాటి ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి, నేటి ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిల మాటలు ఉత్తరకుమార ప్రగల్భాలుగా మిగిలాయని అన్నారు. బొంరాస్ పేట్ మండలంలో ఎక్కువగా గిరిజన తాండాలున్నాయని, మారుమూల తాండాల నుండి పరిగి, కోడంగల్ వంటి పట్టణాలకు వెళ్లి కళాశాల చదువులు చదువుకోడానికి ఇబ్బందులు పడుతున్నారనీ, మరీ ముఖ్యంగా విద్యార్థినిలు తమ తండా నుండి మండల కేంద్రానికి నడుచుకుంటూ వచ్చి, ఇక్కడ నుండి పరిగి, కోడంగల్ వెళ్ళి కళాశాల చదువులు అభ్యసించడానికి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితి వల్లే మరి కొందరు చదువులు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, జూనియర్ కళాశాల ఏర్పాటు అయ్యేవిధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పియస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, కార్యదర్శి గోవింద్ నాయక్, జిల్లా అధ్యక్షుడు సూర్య నాయక్, సురేష్ నాయక్, భద్రునాయక్, లక్ష్మణ్ నాయక్, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కంది విత్తనాల చిరు సంచుల పంపిణీ

- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ




తాండూరు, జూన్ 23 మనం న్యూస్ : వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తాండూరు నియోజకవర్గంలోని మండలాల రైతులకు కంది విత్తనాల చిరు సంచులను పంపిణీ చేశారు. రైతులు కంది సాగులో అధిక దిగుబడులు సాధించాలని తాండూరు ఎమ్మె ల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు ప్రాంతం కంది సాగుకు ప్రాధన్యత పొందిందన్నారు. ఈ సీజన్లో రైతులు నాణ్యమైన కంది విత్తనాలతో సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ చారి, పెద్దేముల్ ఎఫ్‌ఏసీఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి, యాలాల మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బషీరాబాద్ మండల బీఆర్‌ఎస్ అధ్య క్షులు నర్సిరెడ్డి, పెద్దేముల్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ధన్ సింగ్,అంతారం సర్పంచ్ రాములు, సర్పంచుల సంఘం అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ఏడీ రుద్రమూర్తి, ఏఓ రజిత, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు



వికారాబాద్/ధారూర్ జూన్ 23 మనం న్యూస్ : వికారాబాద్ జిల్లా యస్‌పి ఎన్.కోటిరెడ్డి ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ సందర్భంగా చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేశారు, శుక్రవారం నాడు ధారూర్ మండల కేంద్రంలోనీ కోట్ పల్లీ రోడ్ లో ధారూర్ ధారూర్ ఎస్సై సంతోష్ కుమార్ సూచన మేరకు పోలీస్ సిబ్బంది వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ కుమార్, కానిస్టేబుల్ శంకర్,హోంగార్డ్ నారాయణ ఉన్నారు.

## రైతుల క్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్




వికారాబాద్ జూన్ 23 మనం న్యూస్:వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, శుక్రవారం నాడు వికారాబాద్ మండల పరిధిలోని నారాయణపూర్ రైతు వేదిక లో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా సీడ్స్ పంపిణీ చేశారు.అడ్వకేట్స్ తో రైతు హక్కులపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, పార్టీ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసే బిఆర్ఎస్‌లోకి : మంత్రి



సూర్యాపేట, జూన్ 23, మనం ప్రతినిధి : రాష్ట్రంలోను, జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 8వ వార్డు 2 విడుత ఇందిరమ్మ కాలనిలో బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి ఏడుకొండలు తన అనుచరులతో కలిసి ఆ పార్టీకి రాజీనామ చేసి బిఆర్ఎస్ పార్టీలోకి వస్తున్న నేపథ్యంలో మంత్రి ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనే క సమస్యలను సిఎం కేసిఆర్ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తు వస్తున్నారని, ఆంధ్ర పాలకుల పాలనలో రాష్ట్రం ఎన్నో రకాల సమస్యలను ఎదుర్కొంటుందని, ముఖ్యంగా నీళ్ల, నిధులు, నియమాకాల విషయంలో వివక్ష ఉండేదని, కేసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత వాటిని రూపుమాపే ందుకు నిరంతరం కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. 9 ఏండ్లలో దేశం మొత్తంలో నెంబర్‌వన్‌గా తెలంగాణ ఎదుగుతు వస్తుందన్నారు. రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, 24 గంటల విద్యుత్, మిషన్ భగీరథ వంటి అనేక సంక్షేమ పథకాలన్ని పార్టీలతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రజలందరికి అందుతున్నాయని, ఇది చూసి ఓర్వలేని కొంతమంది పనికట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని అన్నారు. జిల్లాలో నాడు మూసి మురుగునీరు త్రాగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని, మిషన్ భగీరథతో ఆ పరిస్థితి ఇప్పుడు లేదన్నారు. సద్దల చెరువు వద్దకు పోవాలంటే ముక్కు మూసుకుని రావాల్సిన పరిస్థితని, దానిని ట్యాంకు బండ్‌గా మార్చిన తర్వాత ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఇస్తుందని, మెడికల్ కళాశాల పేటకు తలమానికమని, మెయిన్‌రోడ్డును విస్తరణతో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉందన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని, జనరల్ ఆసుపత్రిగా మార్చటంతో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు. ఇలా ప్రభుత్వం అనేక రకాలుగా సమస్యలను పరిష్కరిస్తు ప్రజలకు సంక్షేమ పథకాలు, భద్రత వంటివి అందటంతో పార్టీలోకి ఇతరులు సైతం ఆకర్షితులు అవుతున్నారన్నారు. అనంతరం పార్టీ కండువను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయాల చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, నాయకులు సవరాల సత్యనారాయణ, సతీష్‌యాదవ్, బూరబాల సైదులు, జానీ, శ్రీనివాస్, గొపగాని నారాయాణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమం



చిట్యాల, జూన్ 23 (మనం న్యూస్): నకిరేకల్ నియోజక వర్గం చిట్యాల మండలం ఊరుమడ్ల గ్రామంలో శుక్రవారం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమం సంద ర్భంగా ఆ మహానీయునికి ఘనమైన నివాళులు అర్పిస్తూ తన చిత్రపటానికి పూలమాలవేసి తులసి మొక్కను నాటిన భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు. ఏక్ దేశ్ మే దో విధాన్, ధో ప్రధాన్, ధో నిషాన్ నహి చలేగా, అంటూ నినదించి దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన జన సంఘ్ వ్యవస్థాపకులు గొప్ప దేశభక్తుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ఖండిత భారతపు అఖండత్వం కోసం బలిదానం చేసిన మొట్టమొదటి దేశభక్తుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ పుణ్యతిధి నేడు అని అన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతమాత కన్న మహా సంతానంలో ఒకరు వారి జీవితంలో ప్రతిక్షణం శరీరంలో ప్రతి కణం మాతృభూమి సేవకే సమర్పితం అయ్యాయి అని అన్నారు. గాఢాంధకార భవిష్యత్తులో మునిగి ఉన్న భారత ప్రజానీకానికి భారతీయ జన సంఘం ద్వారా నూతన దిశను ప్రారంభించారు. భౌతిక సుఖాలే లక్ష్యంగా మనుషులను యంత్రాలుగా మార్చి పని చేయించే విధానాల ద్వారా ఏ జాతి గొప్పదనాన్ని సాధించలేదు. పాశ్చాత్యుల నైపుణ్యం విజ్ఞానం నుండి శక్తిని సంపాదించుకునే విధంగా మన సంస్కృతి నాగరికతలతో విద్యా విధానాన్ని అనుసంధానం చేయడమే మన ఆదర్శం కావాలి అని స్వర్గీయ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారన్నారు. కాశ్మీర్ గురించి ఎన్నో పోరాటాలు చేశారు అని అన్నారు. మాతృభూమి సేవలో నిజమైన యోధుడిగా శ్యామ ప్రసాద్ కాశ్మీర్ విలీనం కోసం సాగిన పోరాటంలో అగ్ర భాగాన నిలిచి బలిదానం చేశారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఏ లక్ష్యం కోసం అయితే బలిదానం అయ్యారో దానిని భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం 370వ అధికరణను తొలగించి వారికి ఘనమైన నివాళి అర్పించింది అని పల్లపు బుద్ధుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ కోరబోయిన లింగస్వామి, మీడియా సెల్ కన్వీనర్ ఉయ్యాల లింగ స్వామి గౌడ్, చిట్యాల మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు పొలిమేర రామ్ కుమార్, బూత్ కమిటీ అధ్యక్షులు ఈదుల పవన్, చింతకాయల రాము, మల్లేష్ యాదయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ దగ్గర బస్టాండ్ నిర్మించాలి

- ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి రావుల అనిల్



భూదాన్ పోచంపల్లి, జూన్ 23(మనం న్యూస్): మోడల్ స్కూల్ దగ్గర శంకుస్థాపన చేసి మూడు సంవత్సరాలు గడిచిన పూర్తి కాకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటు ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి బస్సు షెల్టర్ శంకుస్థాపన చేసి మూడు సంవత్సరాలు గడిచిన ఇంతవరకు అక్కడ ఇలాంటి పనులు కనీసం చెట్లు కూడా శుభ్రం చేయలేదు అని బస్సు షెల్టర్ లేదా విద్యార్థులు ఎండకు వర్షానికి చాలా ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి మోడల్ స్కూల్ దగ్గర బస్సు షెల్టర్ ఏర్పాటు చేయగలరని అని జిల్లా ఎం ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి రావుల అనిల్ కుమార్ డిమాండ్ వ్యక్తం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో జినుకల సురేష్, జినుకల శివ,నల్ల శివ, వెంకటేష్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పల్లపు బుద్దుడు ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం



చిట్యాల జూన్ 23(మనం న్యూస్): నియోజకవర్గం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాల కాలంలో సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం వైపు అడుగులు వేస్తూ భారత దేశ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. అవినీతిరహిత పాలనను కొనసాగిస్తున్నారన్నారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు గ్రామంలో వాడ వాడల ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి విజయాలను తెలియపరుస్తూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచార కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి అందజేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి గాను 9090902024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వండి ప్రధానమంత్రి కి మద్దతు తెలుపండి అని ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు అంత్యోదయ స్ఫూర్తి తో ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పేదల గృహాలకు నల్ల నీరు మరియు విద్యుత్ అందించడం, రైతు సంక్షేమానికి పెద్దపీట ప్రధానమంత్రి కిసాన్ యోజన ద్వారా 12 కోట్ల మంది రైతులకు ఏడాదికి రూ. 6000 ఆర్థిక సహాయం, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన ద్వారా 37.5 కోట్ల మంది రైతులు నమోదు, ఎంఎస్పి లో చారిత్రాత్మక పెరుగుదల, కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా 4 కోట్ల రైతులకు రూ. 4.7 లక్షల కోట్ల క్రెడిట్, ప్రధానమంత్రి కృషి సించాయి యోజన ద్వారా 57 లక్షల మంది రైతులకు లబ్ధి, మౌలిక సదుపాయాల అపూర్వ వృద్ధి, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్ ఏర్పాటు, వందే భారత్ రైలు ప్రారంభం, జాతీయ రహదారుల నిర్మాణ వేగం, ఈశాన్య రాష్ట్రాల చారిత్రక అభివృద్ధి, ఈశాన్య రాష్ట్రాల్లో 76% తగ్గిన తీవ్రవాద ఘటనలు, అస్సాం లో 2000 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్ట్ నిర్మాణం, సాంస్కృతిక వారసత్వంలో కొత్త శకం, అయోధ్య రామ జన్మభూమి లో భవ్య మందిరం, కాశీ విశ్వనాథ్, ఉజ్జయిని మహంకాళి ఆలయంలో గ్రాండ్ కారిడార్ నిర్మాణం, సోమనాథ్, కేదార్ నాథ్ ఆలయాల పునరుద్ధరణ, జన్ జాతీయ గౌరవ్ దివస్, 10 గిరిజన మ్యూజియంలు, అత్యున్నత త్యాగం చేసిన మన సైనికుల గౌరవార్థం న్యూఢిల్లీలో జాతీయ యుద్ధ స్మారక చిహ్నం నిర్మాణం, నారీ నారాయణి: మహిళా సాధికారత, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ద్వారా 9.6 కోట్ల ఎల్పిజి కనెక్షన్లు జారి గ్యాస్ స్టవ్ ల పంపిణీ, స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా 11. 72 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం, స్టాండ్ అప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్ర యోజన ద్వారా 27.6 కోట్ల మంది మహిళా లబ్దిదారులకు రుణాలు, ప్రధానమంత్రి మాతృ వందన యోజన ద్వారా 3. 03 కోట్ల మంది మహిళలకు సహాయం, భారతదేశ అమృతకాలం భావితరం సశక్తీకరణ, 390 కొత్త విశ్వ విద్యాలయాలు, 7 కొత్త ఐ ఐ టి లు మరియు ఏడు కొత్త ఐ ఐ ఎం లు స్థాపన, 15 ఎయిమ్స్ మరియు 225 మెడికల్ కాలేజీలు స్థాపన, పీఎం శ్రీ యోజన ద్వారా 14,500 పాఠశాలల అభివృద్ధి, 1.37 కోట్ల మంది యువతకు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా శిక్షణ, దేశంలో ఒక లక్ష స్టార్టప్ లు మరియు 100 ప్లస్ యూనికార్న్లు, ఉద్యోగమేళాల ద్వారా 71,000 పైన నియామక పత్రాల పంపిణీ, అందరికీ ఆరోగ్యకరమైన జీవితం 10.7 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భీమా కవరేజ్, ఆయుష్మాన్ భారత్ ద్వారా 4.5 కోట్ల ప్రజలకు ఉచిత చికిత్స, జన్ ఔషధీ కేంద్రాలు, వైద్యశాలల బలోపేతం, ఆయుష్మాన్ భారత్ కింద ఆరోగ్య కేంద్రాలు, ప్రపంచంలోనే అత్యంత భారీ టీకా కార్యక్రమం ద్వారా 220 కోట్ల పైన కరోనా టీకా డోసులు, మిషన్ ఇంద్రధనుష్, మధ్యతరగతికి సులభతర జీవితం, సశక్త భారతదేశం నేడు భారతదేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, కరోనా కాలంలో వందే భారత్ మిషన్ ద్వారా 2. 97 కోట్ల మంది భారతీయులు స్వదేశం తరలింపు, భారతదేశం భద్రత పటిష్టం, ఆర్టికల్ 370 రద్దు, వసుధైవ కుటుంబం, డిజిటల్ లావాదేవీలలో ప్రపంచంలోనే నెంబర్ వన్ గా భారతదేశాన్ని మన ప్రధాని నరేంద్ర మోడీ తీర్చిదిద్దాడన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నకిరేకల్ ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ కోరబోయిన లింగస్వామి, మీడియా సెల్ కన్వీనర్ ఉయ్యాల లింగస్వామి గౌడ్, ఎస్సీ మోర్చా చిట్యాల మండల అధ్యక్షులు పొలిమేర రామ్ కుమార్, బూత్ కమిటీ అధ్యక్షులు ఈదుల పవన్, యాదయ్య, శ్రీను, మల్లేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహనులు ఐక్యమై పోరాడాలి : నూనె వెంకట్ స్వామి



చిట్యాల,జూన్23 (మనం న్యూస్ ): చరిత్రకు తార్కాణం మట్టిపాత్రలు. మట్టిపాత్రతోనే నాగరిక ప్రపంచం మొదలయ్యింది. మొదట నీటి కుండ ఆ తరువాత ధాన్య కుండగా మారి, తినగా మిగిలిన ధాన్యం కుండలో దాచుకోగా దాచుకున్న ధాన్యాన్ని ఎటువంటి కష్టం చెయ్యని దోపిడి వర్గం కారణంగానే దేశ, ప్రపంచ యుద్ధాలు జరిగాయి. దేశంలో కుమ్మరి అయిన 'శాలివాహనుడు' విక్రమా దిత్యుణ్ణి ఓడించడం వలన శాతవాహనుని శకం మొదలయి దేశం నూతన పుంతలు త్రొక్కింది. ఒకప్పుడు దేశ నాగరికతకు చిహ్నం కుండ అయితే... లోహం, ప్లాస్టిక్ వాడకంతో ప్రస్తుత సమాజంలో అసలు మట్టిపాత్రలే లేకుండా పోయాయి. దేశంలో అన్ని వృత్తులలో బాగా పతనమై కుంచించుకు పోయిన వృత్తి కుమ్మరి వృత్తి. ఈ వాస్తవిక పరిస్థితులలో మొత్తం జనాభాలో 4 శాతంగా ఉన్న శాలివాహ నుల (కుమ్మరుల) కు జనాభా దామాషా ప్రకారం న్యాయంగా రావల సిన రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల ప్రకారం 8 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని, కేటాయించకపోతే ఐక్యమై పోరాడాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అన్నారు. చిట్యాలలోని భువనగిరి మెయిన్ రోడ్డులోగల ఆఫీస్‌లో జరిగిన శాలివాహనుల (కుమ్మరుల) సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సమావేశం 'తాడూరి చంద్రం ప్రజాపతి' అధ్యక్షతన జరిగింది. ఇందులో నాయకులు అర్రూరి సత్తయ్య ప్రజాపతి, వరికల్ గోపాల్ ప్రజాపతి, అర్రూరి కళావతి, అర్రూరి మీనమ్మ, ఖమ్మంపాటి నరసింహ ప్రజాపతి, బొడ్డుపల్లి చంద్రశేఖర్ ప్రజాపతి, ఊశయ్య ప్రజాపతి,, ఏరుకొండ వెంకన్న ప్రజాపతి, పాకాల సత్యనారాయణ ప్రజాపతి, కొలనుచెల్మి జంగయ్య ప్రజాపతి, నీలకంఠం లింగ స్వామి ప్రజాపతి, అర్రూరి శ్రీనివాస్ ప్రజాపతి, సిలివేరు మల్లయ్య ప్రజాపతి, మిడిదొడ్డి నరేష్ ప్రజాపతి, నిమ్మనగోటి అంజయ్య ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

### సమావేశంలో చేసిన తీర్మానాలు

1) శాలివాహన కార్పోరేషన్ కు 6 వేల కోట్ల రూ. చెల్లించాలి.2) మొత్తం వృత్తే లేకుండా చితికిపోతున్న ప్రస్తుత నేపథ్యంలో వారిని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి శాలివాహన బంధు పథకాన్ని ఏర్పాటు చేసి 8 వేల కోట్ల రూపాయల్లో 80 వేల యూనిట్లకు 10 లక్షల రూపాయల చొప్పున కేటాయించి నూతన ఉపాధిని కల్పించాలి.3) రైతు బంధు పథకం వచ్చినా లక్ష రూపాయల వృత్తి ప్రోత్సాహకాన్ని తొలగించకుండా పథకాన్ని కొనసాగించాలి. 4) కుమ్మరి చక్రం తిరిగే ప్రతిచోట ఉచిత కరెంట్ ను ఇవ్వాలి.5) 3 లక్షల స్థానంలో 5 లక్షలను ఇచ్చి ఇండ్లు లేని కుమ్మర్లకు ఇండ్లను నిర్మించాలి.6) గ్రామ దేవతల పూజలు చేసే కుమ్మరి పూజారులు ఉన్న ప్రతిచోటా వారికి గౌరవ వేతనం ఇవ్వాలి. 7) 20 కుటుంబాలు ఉన్న ప్రతి గ్రామంలో శాలివాహన భవన్ లను ఏర్పాటు చేయాలి.

### నూతనంగా ఎన్నకైన రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల శాలివాహన కార్యవర్గం.

గౌరవాధ్యక్షులు: వరికల్ గోపాల్ ప్రజాపతి (రామన్నపేట),వర్కింగ్ ప్రెసిడెంట్: అర్రూరి సత్తయ్య ప్రజాపతి (చిట్యాల), అధ్యక్షుడు: ఖమ్మంపాటి నరసింహ ప్రజాపతి (చిట్యాల),ఉపాధ్యక్షులు: కొలనుచెల్మి జంగయ్య(చిట్యాల), ఊషయ్య (చిట్యాల), అర్రూరి మీనమ్మ (వెలి మినేడు), బొడ్డుపల్లి చంద్రశేఖర్ ప్రజాపతి (చిట్యాల), సిలివేరు సంజీవ (సిరిపురం), మిడిదొడ్డి నరేష్ ప్రజాపతి (పల్లెపహాడ్), రాధారపు గోపాల్ (నార్కెట్పల్లి)ప్రధాన కార్యదర్శి: నీలకంఠం లింగ స్వామి ప్రజాపతి (పెద్దకాపర్తి).సహాయ కార్యదర్శులు: ఏరుకొండ వెంకటేశ్వర్లు ప్రజాపతి (తాళ్ళ వెల్లెంల), పాకాల సత్యనారాయణ ప్రజాపతి (ఉరు మడ్ల), నిమ్మనగోటి అంజయ్య ప్రజాపతి (షాపల్లి), తాడూరి నరేష్ ప్రజాపతి (శోభనాద్రిపురం)

## సిఐని కలిసి సన్మానించిన బోడ సునీల్ మాదిగ

కేతేపల్లి, జూన్ 23,(మనం న్యూస్) : సామాజిక సేవకులు, ప్రజా సమస్యలను పరిష్కరించే అధికారి సమాజంలో అనేక సామాజిక ఉద్యమాలకు అండగా ఉంటూ మహనీయుల వారసత్వాన్ని ముందుకు నడిపించే దళిత మేధావి హైదరాబాద్ నగరంలో వివిధ పోలీస్ స్టేషన్ లో పని చేసి పేద ప్రజలకు రక్షకుడిగా ఉంటూ ఎన్నో సేవలు అందిస్తున్న సి.ఐ మోలుగురి రవి ఫలక్నమ ట్రాఫిక్ సిఐ గా సేవలు అందించి బదిలీపై ఇటీవలే గుడిమల్కాపూరి పోలీస్ స్టేషన్ కు సిఐ గా వచ్చిన సందర్భంగా ఆయన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి, మీరు ఇంకా పెద్ద పెద్ద స్థాయి అధికారిగా, పేద ప్రజలకు సేవలు అందిచాలని కోరుకుంటున్న.మరో ఒక్కసారి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ కేతేపల్లి మండల అధ్యక్షుడు పందిరి రమేష్ మాదిగ, మాచర్ల ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కారులవి త్యాగాలు.

- ఉద్యమ ద్రోహులవి భోగాలు
- డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి



నల్గొండ, జూన్ 23 ( మనం న్యూస్) : తెలంగాణ ఉద్యమ కారుల వి త్యాగాలు అని ద్రోహులవి భోగాలు అని డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానికం గా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రభుత్వ ధనంతో ముఖ్యమంత్రి కేసీఆర్ 20 రోజుల పాటు నానా హంగామా చేసిండు తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఏ మేరకు నెరవేర్చాడని ఈ ఉత్సవాలు..?ప్రభుత్వ ధనం వెచ్చించి జరిపిన ఉత్సవాలలో, తెలంగాణ సాధనలో భాగస్వామ్యులైన అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇచ్చాడా..?అధికారులు, సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్ప ఉద్యమకారులు, సామాన్య ప్రజలు ఉత్సవాలలో పాల్గొన్నారా..?రోజుకు ఒక శాఖ చొప్పున ఉత్సవాలకు కోట్లాది రూపాయల ఖర్చుతో ఫంక్షన్ హాల్ లలో విలాసాలు చేశారు..

### నీళ్లు, నిధులు, నియామకాల కొరకే

దశాబ్దాల పాటు తెలంగాణ ఉద్యమం జరిగింది..!! సాధించిన తెలంగాణలో మాయ మాటలు తప్ప, తెలంగాణ ప్రగతి కొరకు ముఖ్యమంత్రి కేసీఆర్ పాటుపడింది శూన్యం..!! ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నిజాయితీ, దమ్ము ఉంటే.. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో కేసీఆర్ ప్రభుత్వం సాధించిన ప్రగతి ఉత్సవాలను ఉస్మానియా, కాకతీయ క్యాంపస్‌లలో విద్యార్థి, నిరుద్యోగ యువకులతో నిర్వహించండి..!! దశాబ్ది ఉత్సవాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కన పాల్గొంటున్న వారిని చూస్తుంటే.. ముఖ్యమంత్రికి సిగ్గుగా అనిపించకపోవచ్చు కానీ..ఆచార్య జయశంకర్, కాలోజీ, కొండా లక్ష్మణ్ బాపూజీ మరియు తెలంగాణ కోసం అసువులు బాసిన అమరవీరుల ఆత్మలు క్షోభిస్తూ ఉంటాయి.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి చూస్తుంటే. ఉద్యమ కారులు త్యాగాలు చేస్తే. ఉద్యమ ద్రోహులు భోగాలు అనుభవిస్తున్నారు..కెసిఆర్ గారు ఉద్యమం సమయంలో అన్నట్టు.. కాపలా కుక్కలా ఉంటాను. మాట తప్పితే రాళ్లు తీసుకుని కొట్టండి అనే పరిస్థితి దాపురిం చినట్లుంది..

## హామీ మాట నిలబెట్టుకున్న మంత్రి



పెన్ పహడ్, జూన్ 23 మనం న్యూస్: తమ సొంత ఖర్చులతో నష్టపోయిన యువకునికి అండగా నిలిచి అడిగిన వెంటనే సహాయం అందించి ఆర్థికంగా ఆదుకున్న విద్యుత్‌శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన బాజాపా కార్యకర్త చింత్రం శ్రీకాంత్ ఇటివలి కాలంలో గేదేలను కొనుగోలు చేయగా తనకు ఆర్థికంగా నష్టం కలిగినట్లు, గతంలో మంత్రికి విన్నవించగా వెంట నే స్పందించి సొంత ఖర్చులనుండి గేదేలను కొనుగోలు చేసేందుకు రూ. లక్షను ఆర్థిక సహాయం చేస్తానని హామి ఇచ్చి మాట ప్రకారం శుక్రవారం గ్రామానికి వచ్చి ఆర్థిక సహయం అందజేశారు. అదేవిధంగా చీదేళ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బాలా వెంకన్నకు అనారోగ్యం కారణంగా బాధపడుతు ండంతో బాధితుని పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థికంగా ఆదుకుం టామని పేర్కొన్నారు. దీంతో పాటు అనంతారం గ్రామానికి చెందిన మామిడి వెంకటయ్య తల్లి సైదమ్మ ఇటివల మృతి చెందటంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి నెమ్మాది బిక్షం, జడ్పీటిసి మామిడి అనిత, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగేందర్, సర్పంచ్‌లు పరేడ్డి సీతరాం రెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సైదమ్మ బోబ్బయ్య, ఎంపిటిసిలు వెంకట్‌రెడ్డి, మామిడి రేవతి, పరంధాములు, సీతరాంరెడ్డి, జానకిరాంరెడ్డి, నాగార్జున, నారాయణరెడ్డి, సత్తిరెడ్డి, గొపగాని వెంకటనారాయణగౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## వాయిదా పడ్డ ప్రగతి నివేదిక సభ



తిరుమలగిరి జూన్ 23 మనం న్యూస్ : మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే తుంగతుర్తి ప్రగతి నివేదిక సభ 27కు వాయిద పడిందని, ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంకినేపల్లి రఘునందన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.... 26 నిర్వహించాల్సిన సభ 27న జరుగుతుందని అనివార్య కారణాల వల్ల ఒక్క రోజు వాయిద వేయడం జరిగిందని పేర్కోనారు. ఈ సభకు ఐటి శాఖమంత్రి కేటిఆర్ హాజరవుతారని, నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు వచ్చి విజయవంతం చేయాలని తెలిపారు.

## మోడల్ స్కూల్‌లో దరఖాస్తులు ఆహ్వానం



వీణవంక, జూన్ 23, (మనం న్యూస్): మండలంలోని ఘన్ముక్ల గ్రామంలో గల మోడల్ స్కూల్ లో గెస్ట్ టీచర్స్(హెచ్‌బిటి) కి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా॥ఎ. వేణుగోపాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పిజిటి లో తెలుగు, గణితం, కామర్స్, బోటనీ,టిజిటి లో రెండు హిందీ, తెలుగు, ఇంగ్లీష్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆసక్తిగల వారు ఈ నెల 28వతేది లోపు దరఖాస్తు చేసుకోగలరని ఆయన తెలిపారు.

## జగిత్యాలలో ఎంపీ అరవింద్ పర్యటన



జగిత్యాల ప్రతినిధి, జూన్ 23, (మనం న్యూస్): జిల్లా కేంద్రం లో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పలువురు ప్రముఖులను కలిసి 9 సంవత్సరాలలో భారత ప్రధాని మోడీ సాధించిన విజయాలపై ముద్రించిన పుస్తకాల ను అందజేసి మోడీ పరిపాలన గురించి వారికి వివరించారు. అర వింద్‌తో జిల్లా అధ్యక్షులు పైడిపెల్లి సత్యనారాయణరావు, భాజపా జిల్లా నాయకులు ఎడమల శైలేందర్ రెడ్డి ఉన్నారు.

## జాన్సన్, కోర హైస్కూల్‌లో ఘనంగా ఒలింపిక్ దినోత్సవ వేడుకలు



కరీంనగర్, జూన్ 23, (మనం న్యూస్): ఒలింపిక్ డే దినోత్స వాన్ని పురస్కరించుకొని జాన్సన్, కోర హై స్కూల్‌లో విద్యార్థులు శుక్రవారం ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ మాట్లా డుతూ దృడమైన శరీరంలోనే దృడమైన మనసు ఉంటుందని, ప్రతి విద్యార్థి శారీరకంగా బలంగా వున్నపుడే ఆత్మవిశ్వసం పెంపొందు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ మహిపాల్ రెడ్డి, యంవి వరప్రసాద్, రామ్ రెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, ప్రిన్సిపాల్ జయప్రకాశ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో సీతంపేట ముందంజలో ఉన్నది

- ఎంపీపీ జక్కుల ముత్తయ్య



ముత్తారం, జూన్ 23, (మనం న్యూస్): అభివృద్ధిలో సీతంపేట గ్రామం జడ్పీ చైర్మన్ పుట్ట మధు సహారంతో ముందంజలో ఉన్నదని ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య అన్నారు. శుక్రవారం ఆయన మండంలోని సీతంపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ పులిపాక నగేష్ తో కలిసి గ్రామంలో రూ. 4 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు ను, మరియు రూ. 6 లక్షల నిధులతో నిర్మిస్తున్న సైడ్రైను ఎంపీపీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పెద్దపల్లి జిల్లా కేంద్రంకు వచ్చిన సందర్భంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధు అభివృద్ధికి నిధులు కావాలని కోరగా వెంటనే స్పందించిన సీఎం ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని అ నిధులతో సీతంపేటలో సీసీ రోడ్డును, సైడ్రైన్ లకు శంకుస్థాపన చేశామని ఎంపీపీ అన్నారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ పులిపాక నగేష్, ఉపసర్పంచ్ జక్కుల ఓదెలు, బీఆర్ఎస్ పార్టీ నాయకడు లక్కేపురం నరేష్, నాయకులు బోయిని శ్రీను, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## తొలి దశ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల తనిఖీ

- వరంగల్ తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి/బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా



జిడబ్ల్యూఎంసీ, జూన్ 23, మనం న్యూస్ : తొలి దశ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల తనిఖీ నిర్వహిస్తున్నట్లు వరంగల్ ( తూర్పు) నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి/బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. శుక్రవారం ఏనుమాముల మార్కెట్ లోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూము లలో కావాల్సిన సౌకర్యాలు ఉండేలా చూడాలని బల్దియా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో వరంగల్ అదనపు కలెక్టర్ శ్రీవత్స, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డా రాజేష్, ఈఈ లు శ్రీనివాస్, సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి ఒక్కసారి అవకాశమివ్వండి

- బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒక్కటే
- బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి
- మోడీ పథకాలతోనే గ్రామాల అభివృద్ధి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాం



చిగురుమామిడి, జూన్ 23, మనం న్యూస్: బీజేపీకి ఒక్కసారి అధికారమిచ్చి చూడండి..అభివృద్ధి ఏంటో చూపిస్తాం..డబుల్ ఇంజన్ సర్కారుతోనే అన్ని రంగాల్లో సంక్షేమం, సుపరిపాలన సాధ్యం అవు తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాం చక్రవర్తి అన్నారు. మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండ లంలోని రేకొండ గ్రామంలో శుక్రవారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొమ్మ శ్రీరాం చక్రవర్తి హజరై ఇంటింటికి తిరుగుతూ మోడీ తొమ్మిదేళ్ల పాలనను ప్రజలకు ఆయన వివరించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఏ సంక్షేమ పథకాలను తీసుకువచ్చాడో ఆయన ప్రజలందరికి తెలియ జేసారు. ఆనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తొమ్మిదేండ్లలో మోడీ సర్కార్ దేశంలో 10.7 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భీమా, ఆయుష్మాన్ భారత్ ద్వారా 4.5 కోట్లు ప్రజలకు ఉచిత వైద్యాన్ని అం దించడం జరిగిందన్నారు. వైద్యశాలల బలోపేతం కోసం రూ.64,180 కోట్లు కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. కరో నా సమయంలో ప్రక్క దేశాలలో పైసలుకు కొవిడ్ వ్యాక్సిన్ అందజేస్తే మన ప్రధాన మంత్రి మోడీ మాత్రం ప్రతి ఒక్కరికి ఉచితంగా కొవిడ్ వ్యాక్సి న్ అందించడం జరిగిందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు బీజేపీయే ప్రత్యామ్నాయమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రతి బీజేపీ కార్యకర్త ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. తొమ్మిదేళ్లుగా ప్రజలను పట్టించుకోని కేసీఆర్ ప్రచారం కోసం రూ.వెయ్యి కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఏనాడు అమరవీరుల కుటుం బాల ముఖం చూడని కేసీఆర్...అమరుల సంస్మ రణ దినోత్సవ వేడుకల్లో పిలిచి సన్మానం చేయడం..శంకరమ్మకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం వెనుక పెద్ద జిమ్మిక్కు అన్నారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి, రేకొండ శక్తి కేంద్ర ఇంచార్జీ పైడిపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కంది శంకర్, బీజేపీ నాయకులు మాజీ సర్పంచ్ వంగర మల్లేశం, గందె చిరంజీవి, కరంపురి వెంకటేశ్, కసాని సతీశ్, బూత్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సాగర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, సునీల్, శ్రీనివాస్,పడాల శ్రీనివాస్, గంద్రోత్ రామన్న, అప్పల శ్రీను, పిరాల రవి, పోగుల రంజిత్, అప్పల సధి, సుదగోని అఖిల్, తదితరులున్నారు.



## అల్ఫోర్స్‌లో ఒలంపిక్ డే ఉత్సవ్



కరీంనగర్, జూన్ 23, (మనం న్యూస్): స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ మైదానంలో వేడుకగా అట్టహాసంగా క్రీడా కారుల సమక్షంలో అల్ఫోర్స్ ఒలంపిక్ డే ఉత్సవ్‌ను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కల్గుతుందని, ఒత్తిడి నుండి ఉపశమనం కల్గుతుందని అన్నారు. ఒలంపిక్ క్రీడలు చాలా ప్రాచీనమైనవని, క్రీడల గొప్పతనం చాలా విశిష్టమైనదని మరియు ఎన్నో రకాలుగా లాభాలు చేకూరుస్తుందని వారు చెప్పారు. ప్రారంభ దశలో ఒలంపిక్ క్రీడల ప్రచారానికై ఐక్యరాజ్య సమితి ప్రత్యేకంగా నిధు లు కేటాయించి, ప్రచారం చేయడంతో పాటు వివిధ దేశాల మధ్య సత్సం బంధాలు కొనసాగింపడానికై పలు రకాలుగా కార్యక్రమాలను నిర్వహి స్తున్నారని తెలిపారు. ద్యానంద్, మిల్కాసింగ్, అభినవ్ భింద్ర, విజేందర్ సింగ్, మేరికోమ్, కరణం మల్లీశ్వరి, రాజ్యవర్ధన్ రాథోడ్, పి.వి. సింధు, నిరజ్ చోప్రా మరియు పలుగురు క్రీడాకారులు భారతదేశానికి ఎనలేని కీర్తిని తెచ్చిపెట్టారని, పథకాలు సాధించి వారి సత్తాను ప్రపంచ దేశాలకు చాటిచెప్పారని కొనియాడారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శిం చిన పలు విన్యాసాలు చాలా ఆలోచింపచేశాయి. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు పూర్తిస్థాయి చర్యలు

- జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



కొమురంభీం అసిఫాబాద్, జూన్ 23, ( మనం న్యూస్): జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూ లనకు సంబంధిత శాఖల అధికారుల సమన్వ యంతో పూర్తి స్థాయి చర్యలు తీసుకో వడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఈ నెల 26న మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించ వలసిన కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 26వ తేదీన జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి పాఠశాల, కళాశాలలో మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై విద్యా ర్థులకు వివరించాలని, జిల్లా కేంద్రంలో విద్యా ర్థులతో ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని, మారుమూల గ్రామాలలో విద్యార్థులు పొగాకు ఉత్పత్తులకు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈనెల 26న నిర్వహించే ర్యాలీ, అవగాహన కార్యక్రమాలలో జిల్లాస్థాయిలో జిల్లా అధికారులు, మండల స్థాయిలో ఆయా మండలాల అధికారులు పాల్గొనాలని తెలిపారు.

## అభివృద్ధిలో పోటీ పడదాం...

- మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక




హుజురాబాద్ రూరల్, జూన్ 23, (మనం న్యూస్): హుజురాబాద్ లో జరుగుతున్న అభివృద్ధి పనులకు రాజకీయ రంగు పులిమి బురద చల్లడం కొందరు బిజెపి నాయకులు చేస్తున్నారని అది సరికాదని అభి వృద్ధిలో పోటీ పడదామని హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. శుక్రవారం హుజురాబాద్ టిఆర్ఎస్ కార్యాల యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హుజురాబాద్ మున్సి పల్ పరిధి లో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడం వల్ల లక్షలాది రూపాయలు మంజూరు చేశారని అన్నారు. ఈ నిధులతో హుజురాబాద్ పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. కానీ కొంతమంది బీజేపీ నాయకులు ప్రతి పనిని రాజకీయ రంగు పులిమి బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని ఇది సరికాదని అన్నారు. ఎన్ని కల వరకే రాజకీయాలు ఉండాలని తర్వాత అభివృద్ధి కోసం పోటీ పడాలని ఆమె సూచించారు. ట్రాఫిక్ రద్దీ పెరగడం వల్ల అమరవీరుల స్తూపాన్ని డివైడర్ ల ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరిగిందని దీనిలో ఎవరిని కించపరచడం గాని చిన్న చూపు చూసే ఉద్దేశం లేదని తెలిపారు. ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అభివృద్ధి పనులకు సహకరించాలని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రశంసించాలి తప్ప ఏదో రకంగా విమర్శ లు చేయాలనుకోవడం భావ్యం కాదని అన్నారు. ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి పై లేనిపోని అబాండాలు సృష్టించడం దూషించడం ఎంత వరకు సమం జసం అని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు అపరాధ ముత్యం రాజు ,యాదగిరి నాయక్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మారేపల్లి సుశీల ,కల్లేపల్లి రమాదేవి, కేసిరెడ్డి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రాలో రాని వాళ్ళకు మూడు లక్షలు ఇవ్వాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్



సిరిసిల్ల టౌన్, జూన్ 23, (మనం న్యూస్): డబల్ బెడ్ రూమ్ డ్రాలో రాని వాళ్ళందరికీ వెంటనే ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించు కోవడానికి మూడు లక్షలు అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముషం రమేష్ అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోసిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముషం రమేష్ మాట్లాడుతూబిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదల జీవితాలతో చెలగాటం ఆడుతుంద న్నారు. 2014 ఎన్నికల సమయంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ కచ్చితంగా డబల్ బెడ్ రూమ్ అందిస్తామని చెప్పి ఇప్పటివరకు సిరి సిల్లలో 4,000 మంది ఇల్లు లేని నిరుపేదలు ఉంటే కేవలం సగం మందికి మాత్రమే డబల్ బెడ్ రూంలు నిర్మించి ఇవ్వడం ఎంతవరకు సమంజమన్నారు.ఇంటి స్థలాలు ఇచ్చేదాకా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం కొనసా గిస్తామని తెలిపారు.

ఖనివారం ఆర్డీవో కార్యాల యం వద్ద జరిగే ధర్నా కార్యక్రమం లోడబుల్ బెడ్ రూమ్ రాని వాళ్ళందరూ ధర్నా కార్యక్ర మంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి సూరం పద్మ .శ్రీరామ సదానందం ఎలిగేటి రాజశేఖర్ గోవిందు లక్ష్మణ్ బెజ్జగం సురేష్. ఒగ్గు గణేష్, లావణ్య,చంద్రకళ, .సందు పట్ల పోచమల్లు ,మోర తిరుపతి ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 18వ డివిజన్‌లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



కరీంనగర్, జూన్ 23, (మనం న్యూస్): నగరంలోని 18వ డివిజన్‌లో బిజెపి ఎస్ సి మార్చ్ అధికార ప్రతినిధి జాడి బాలా రెడ్డి ఆధ్వర్యంలో జన సంగ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాల్ రెడ్డి మాట్లా డుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కన్న కలలను ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారని, భారతదేశంలోని జమ్ము కాశ్మీర్ దేశంలోని అంతర్భాగమైన భారతదేశానికి రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు ఉండేవారని, జమ్ము కాశ్మీర్‌ను భారత దేశంలో విలీనం చేయాలని కాశ్మీరు కోసం ప్రాణ త్యాగం చేశారని, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశలకు అనుగుణంగా నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ఎస్ సి మోర్చా అధికార ప్రతినిధి గోదారి నరేష్,38 వబూత్ అధ్యక్షులు పింగిలి ప్రతాపరెడ్డి ,37 బూత్ అధ్యక్షులు నాంపల్లి శంకర్, మజీద్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



రామడుగు, జూన్ 23, (మనం న్యూస్): రామడుగు మండ లంలోని వెలిచాల జెడ్పీహెచ్ఎస్ 2022-23 పదో తరగతి ఫలి తాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యా ర్థులకు ఇదే పాఠశాలలో పీఈటీ గా పని చేసి స్వర్గస్తులైన చెరుకు సుధాకర్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కూతురు అర్చన విద్యా ర్థులకు నగదు అందజేశారు. ఆమె ప్రస్తుతం అమెరికాలో ఉంటు ండగా వారి తరుపున బండపెల్లి శ్రీ కృష్ణ, కాడె వెంకటేష్, తోర్తి శ్రీనివాస్, పెరుమండ్ల హరీష్, పల్ల రాజు ,మొగుల్ల రమేష్, కచ్చు హరీష్, పోకల మధు, బండపెల్లి శ్రీనివాస్ పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఆగ్రోస్ సేవ కేంద్రాలు

- ఎంపీపీ ముత్తయ్య



ముత్తారం, జూన్ 23 (మనం న్యూస్): రైతులకు ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉండేందకే ఆగ్రోస్ సేవ కేంద్రాలను ప్రాంభి స్తున్నట్లు ఎంపీపీ జక్కుల ముత్తయ్య అన్నారు. మండలంలోని సీతంపేటలో గ్రామంలో శుక్రవారం ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని ఆయన సర్పంచ్ పులిపాక నగేష్‌తోకలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తి విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, గ్రామంలో రైతులకు అందుబాటులో ఉండేందుకు రైతుల కోసం ఆగ్రోస్ రైతుల సేవ కేంద్రాలను అందుబాటులో ఏర్పాటు చేసున్నారని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జక్కుల ఓదెలు, బీఆర్ఎస్ నాయకులు రావుల కుమార్, కురాకుల ఓదెలు, లక్కేపురం నరేష్, బొద్దుల బాలాజీ, సదయ్య, మల్లయ్య, దేవేందర్, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని నిరంతరం కొనసాగిస్తున్నాం

- గ్రామాలను సర్వాంగ సుందరంగా మారుస్తాం
- ప్రజలకు అన్ని వసతులు కల్పిస్తాం
- నాలుగేళ్లలో మారిన పల్లెల రూపు రేఖలు
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, జూన్ 23, (మనం న్యూస్): నాలుగేళ్లుగా అభివృద్ధిని నిరంతరం కొనసాగిస్తూ వచ్చామని, గ్రామాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించి దేశానికే రోల్ మోడల్‌గా మారుస్తామని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం ఆయన ఇటుకలగడ్డ తండా, వెంకటియ తండా, ఆనెపురం, స్టేజీ తండా తదితర గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి శంకు స్థాపనలు చేశారు. ఆయా తండాల్లో ఎమ్మెల్యేకు గిరిజను ఘనస్వాగతం పలికారు. అనంతరం వారి సమస్యలు తెలుసుకుని వారికి కావాలసిన సదుపాయలా కల్పిస్తామ న్నారు. నిరుపేదలకు డబుల్ ఇల్లు, ఆయా తండాల్లో, గ్రామాల్లో అంతర్గత రోడ్లు నిర్మిస్తామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, బీఆర్ఎస్ నాలుగేళ్లుగా ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ప్రజలకు నేరుగా ఇంతలా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. రైతు మొదలకుని స్వయం ఉపాధి పొందుతున్న మహిళల వరకు అందరికి ప్రొత్సాహం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. నియోజక వర్గంలో ఏ ఒక్క తండాకు రోడ్డు లేకుండా లేదని, ప్రతి గ్రామానికి, ప్రతి తండాకు మారుమూల ప్రాంతాలకు సైతం రవాణ సదుపాయం, రోడ్లు వేయించానన్నారు. తాగునీరు, సాగు నీటి ఎద్దడి లేకుండా నాలుగేళ్లలో విశేష కృషి చేశాన్నన్నారు. పల్లెల్లో వైకుంఠధామాలు, డంపింగ్ యార్డు లు, పల్లె దవాఖానాలు, ఇంటింటికి నీరు, ఇలా ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ అన్ని అందించానన్నారు. ఇక అనారోగ్య సమయంలో ఆర్థిక పరిస్థితి సన్నగిల్లిన వారికి సీఎంఆర్ఎఫ్ నేరుగా వారి ఖాతలో వేల మందికి జమచేశానన్నారు. నాడు ఆస్పత్రికి వెళ్తే డబ్బులు కట్టె పరిస్థితి లేక అప్పు పుట్టక ఇబ్బంది పడేవారని, నేడు సీఎంఆర్ఎఫ్ పుణ్యానా నిరుపేదలకు ఆ బాధలు తప్పాయన్నారు. అదే విధంగా పేదింటి ఆడపిల్లకు రూ.1లక్ష అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని, పేద తండ్రికి చేదోడు వాదోడుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిలుస్తోందన్నారు. గడగడపకు నేరుగా మద్య దళారీలు లేకుండా సంక్షేమం అందించానని, ప్రజలకు మరిన్ని వసతులు కల్పిస్తామన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వ ప్రణాళికలతో పల్లెల రూపు రేఖలు మారాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, ఆయూబ్ పాషా, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, సర్పంచ్ లు వీరన్న, భీమానాయక్, సూర, బీఆర్ఎస్ నాయకులు గంధసిరి కృష్ణా, తదితరలు పాల్గొన్నారు.



## విద్యుదాఘాతంతో ఆవుల మృతి



మరిపెడ, జూన్ 23, (మనం న్యూస్): విద్యుదాఘాతంతో రెండు ఆవులు మృతి చెందిన ఘటన మరిపెడ మండలం ఎల్లంపేట రెవెన్యూ పరిధిలోని సోమ్లాతండాలో శుక్రవారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమ్లా తండా కు చెందిన భూక్య పాప, అజ్మీర సురేష్‌ల ఆవులు శుక్రవారం ఉదయం మేత కోసం వ్యవసాయ క్షేత్రాల వైవపు వెళ్లాయి. ఈ క్రమంలో కిందికి వేలాడుతున్న 11కేవీ విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. సుమారు రూ.1,50,000 విలువ గల ఆ పశువులు చనిపోయినట్లు బాధితులు తెలిపారు. కాగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే పశువులు మృతి చెందాయని తండా వాసులు ఆరోపిస్తున్నారు. తీగలు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకోవటంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఆ రైతు కుటుంబాలను ఆదుకోవాలని గ్రామ పెద్దలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 6న సభకు జనం తరలి రావాలి

- మానుకోట ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి



కేసముద్రం, జూన్ 23, (మనం న్యూస్): తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో జులై 6వ తారీఖున మహబూబాబాద్‌లో జరిగే బహిరంగ సభకు జనం భారీగా తరలిరావాలని జిల్లా అధ్యక్షులు పేరం వీరస్వామి కోరారు. అందులో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద 'చలో మానుకోట బహిరంగ సభ పోస్టర్‌ను 'విడుదల చేశారు. ఎరుకల కులస్తులకు రావలసిన హక్కులను సాధించుకోవడం కోసం ప్రతి ఒక్కరు సభకు తరలిరావాలి కోరారు. ఎరుకల కులస్తులకు డబల్ బెడ్ రూమ్లు కేటాయించాలని, గౌడ కులస్తులు లాగే 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలని గిరిజన బందును ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కేతిరి ఉపేందర్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు గుతుపా విజేందర్, మండల అధ్యక్షుడు కట్ల చిన్న వెంకన్న, మనపాటి ఎల్లస్వామి, గుతుప సారన్న, గుతుపా మహేష్, కోనేటిమహేష్, గుతుప వీరన్న పాల్గొన్నారు.

## పక్కా గృహాలతోపాటు పెన్షన్‌లు మంజూరు చేయాలి




గార్ల, జూన్ 23, (మనం న్యూస్): అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలతో పాటు పక్క గృహాలు వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపేదలైన ప్రజలకు పక్క గృహాలు మంజూరు చేసి వారిని ఆదు కోవాలని అనేకమంది వృద్ధాప్యంలో ఉండి కూడా పెన్షన్లు పొందలేక పోతున్నారని తక్షణం పక్క గృహాలతో పాటు పెన్షన్లు మంజూరు చేసి ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలి సంఘం సిపిఐ న్యూ డెమోక్రసీ గార్ల మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారంనాడు స్థానిక న్యూ డెమోక్రసీ కార్యాలయం నుండి నెహ్రూ సెంటర్ మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి ఎంపీడీఒకి వినతి పత్రం సమర్పించారు.అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి సక్రు ప్రసంగిస్తూ కేసీఆర్ తొమ్మిది సంవత్సరాల పాలనలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కల్పిస్తామని ఇళ్ల స్థలాలు లేనివారికి స్థలాలు ఇస్తూ ఇల్లు కూడా కట్టిస్తామని ప్రాగల్భాలు పలికిన కెసిఆర్ నేటికీ 9 సంవత్సరాలు గడుస్తున్న ఒక్క పేదవాడికి స్థలం ఇవ్వకపోగా ఇల్లు కట్టిన చరిత్ర కూడా లేదని మాటల గారిడితో ప్రజలను మోసం చేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి పోడు సాగు దారులకు పట్టాలిస్తామని దళితుడికి ముఖ్యమంత్రి చేస్తానని నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానని అందరికీ ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పి మాటలకే పరిమితం తప్ప ఆచరణలో ఏ ఒక్కటి కూడా అమలు చేయ కుండా ప్రజలకు మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుపేదలైన వారికి ఇళ్ల స్థలాలు పెన్షన్లు నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి మట్టపల్లి వీరభద్రం, ఉపాధ్యక్షులు ఎం మానియా, సక్రు, పీవైఎల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ గణేష్ ,అధ్యక్షులు జగన్ ,నాయకులు గోళ్ళ మాధవరావు ,మంగ్య ,దబ్బేటి శారద ,పాలెపు వెంకటేశ్వర్లు, భద్రాజి, సర్వయ్య, రామదాసు, అనురాధ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా, రైతు బంధుకు దరఖాస్తు చేసుకోండి : ఏఓ



కేసముద్రం, జూన్ 23, (మనం న్యూస్): మండలంలో కొత్తగా పట్టాదారు పాస్ బుక్కులు వచ్చిన రైతులు ఆయా క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులు లకు వారి పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ రెండు రోజుల్లోగా సమర్పించాలని కోరారు. అదేవిధంగా రైతుబంధు, రైతు బీమా దరఖాస్తు ఫారాలు నింపి వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించాలని వానకాలం 2023 - 2024 సీజన్ కు గాను నారాయణపురం గ్రామానికి తొలిసారిగా 354 మంది రైతులకు రైతుబంధు 37.43 లక్షలు మంజూరు అయినవి అని మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న తెలిపారు.

## సీఎల్పి నాయకుడు భట్టి విక్రమార్క పాదయాత్ర

సూర్యాపేట టౌన్, 23, మనం న్యూస్: వాయిద పడిన సిఎల్పి నేత, ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క పిపుల్స్ మార్చ్ పాదయాత్ర నేడు పునం ప్రారంభం కానుట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెదిరెవారి గుడెం నుండి మొదలై సూర్యాపేట పట్టణంలోని కుసుమవారిగుడెం, సైనిక్‌పురి కాలని వరకు శనివారం పాదయాత్ర కొనసాగుతుందని, అనంతరం ఆదివారం కృష్ణాటాకీస్, ఎడ్ల గోపయ్య విగ్రహం, పూల సెంటర్, శరబమ్మహోటల్, శంకర్‌విలాస్ సెంటర్, నల్లాబావి, డీ మార్ట్, ఖమ్మం క్రాస్‌రోడ్డు, బిబిగుడెం వరకు కొనసాగుతుందని, సోమవారం బిబిగుడెం నుండి ప్రారంభమై కొండల రాయన్ గుడెం, మున్యానాయక్‌తండా, కర్వి నాగారం, రాజుతండా, పాండ్య నాయక్ తండా, జగ్గుతండా, మోదీన్‌పురం, తిమ్మాపురం, చందుపట్ల గ్రామం నియోజకవర్గ శివారు వరకు కొనసాగుతుందని తెలిపారు.

## స్టడీ టూర్‌కు మున్సిపాలిటీ పాలకవర్గం




మహబూబాబాద్, జూన్ 23 (మనం న్యూస్): మహబూబాబాద్ పాలకమండలి కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్, అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం ఇండోర్ స్టడీ టూర్‌కు బయలు దేరారు. స్టడీ టూర్‌కు చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామారెడ్డి కమిషనర్ ప్రసన్నారాణి కౌన్సిలర్లు వెంకన్న సుర్ణపు సోమయ్య మున్సిపల్ ఉద్యోగులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలి

- ఎడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్



కురవి, జూన్ 23 (మనం న్యూస్): కురవి మండలం మోదుగుల గూడెం జిల్లా పరిషత్ సెకండరీ ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి మోదుగుల గూడెం ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం చేసినా తరువాత విద్యార్థులు నీళ్ల లేక దాహం తీరక నీళ్ల కోసం బయట దుకాణంలో మంచి నీళ్లు తీసుకొని రావలసిన పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి సౌకర్యం లేకపోవడం సిగ్గుచేటని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దశాబ్ది ఉత్సవాల మీద ఉన్న చిత్తశుద్ధి విద్యా రంగంపై లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి మోదుగుల గూడెం జిల్లా పరిషత్ సెకండరీ ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని లేనియెడల భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ఆస్తి పన్నును ఈ నెలాఖరు వరకు చెల్లించవచ్చు



సూర్యాపేట టౌన్, జూన్ 23, మనం న్యూస్: పురపాలక సంఘానికి చెల్లించాల్సిన 2023-2024 మొదటి అర్ధ సంవత్సర ఆస్తి, నల్లా, ఖాళీ స్థలాల పన్నులను వడ్డీ లేకుండా ఈ నెలాఖరు వరకు చెల్లించవచ్చునని, మున్సిపల్ కమీషనర్ రామాంజుల రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 1వతేదీ నుండి బకాయి పన్ను పై నూటికి రూ. 2 చొప్పున వడ్డీ పడనున్నట్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ సమరశీల పోరాటాలు

- సీపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి




కురవి, జూన్ 23, (మనం న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించిచే ప్రజా వ్యతిరేక నిదానలపై సమరశీల ఉద్యమాలు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కురవి మండల సిపిఐ కార్యవర్గ సమావేశం నియోజకవర్గ కార్యాలయంలో దొంతు రామ్మూర్తి అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దాసోహమై ప్రజా రంగ సంస్థలను కారు చౌకగా అమ్మి, సంపన్నుల దగ్గర సంపద పోగు పడే విధంగా పేదవాడు మరింత పేదవాడుగా దిగజారడానికి కారణమవుతున్నారని విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించ కుండా ,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా ,విద్వేష పూరిత, విభజన రాజకీయాలతో ఓట్లు దండుకోవడానికి పన్నుతున్న దుష్ట ప్రయత్నాలకు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు.

## తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడిగా కొండపల్లి రామచందర్ రావు నియామకం



మహబూబాబాద్, జూన్ 23, (మనం న్యూస్): మహబూబాబాద్ టిడిపి పార్టీ పార్ల మెంట్ అధ్యక్షులుగా కొండపల్లి రామచంద్రరావు నియమితులయ్యారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరది లోని 7 అసెంబ్లీ నియెజకవర్గాల టిడిపి ఇంచార్జ్‌లు, రాష్ట్ర పార్టీ నాయకుల అభిప్రాయం మేరకు కొండపల్లి రామచందర్ రావును పార్లమెంట్ అద్య క్షుడిగా 2వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ పార్టీ పార్లమెంట్ అధ్యక్షులుగా నన్ను నియమించి నందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పోలిట్ భ్యూరో సభ్యులకు రాష్ట్ర నాయకులకు, నియెజక వర్గ ఇంచార్జలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ పరది లోని గ్రామాల్లో ప్రతి ఒక్క నాయకున్ని కలుపుకోని పార్టీ బలోపేతానికి కృషి చెస్తానని తెలిపారు. కొండపల్లి రామచంద్రరావు గతంలో 1988 నుండి 2000 వరకు సర్ పంచ్ జంగిలిగోండ, 1995 నుండి 1998 వరకు సింగిల్ విండో చెర్మెన్ పర్వతగిరిగా 1998 నుండి2003 వరకు నీటి సంఘం చెర్మన్, జంగిలిగోండ, నిర్వహించి టిడిపిలో చేరి 1995నుండి 2014 వరకు టిడిపి మహబూబాబాద్ మండల పార్టీ అధ్యక్షలుగా, 2014 నుండి 2016 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా టిడిపి ప్రచార కార్యదర్శిగా ఖమ్మం జిల్లా పాలేరు పార్టీ పరశీలకులు, గా 2016-2018 వరకు మహబూబాద్ మండ ల అధ్యక్షలుగా ,2018 నుండి 2019 వరకు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షు లుగా 2019 నుండి ఇప్పటి వరకు పార్లమెంట్ అధ్యక్షులు కొండపల్లి రామచంద్రరావు కొనసాగారు. రెండవసారిగా మహబూబా బాద్ టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌ను శాల్వాతో సన్మానించారు.

## పదోన్నతి పొందిన డీఎస్పీలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



సూర్యాపేట టౌన్, జూన్ 23, మనం న్యూస్: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పోలీస్ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా సిఐ నుండి డీఎస్పీలుగా పదోన్నతులు పొందిన వారిని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఉమ్మడి జిల్లా నుండి పదోన్నతి పొందిన సూర్యాపేట రూరల్ సిఐ సోమ్ నారాయణ్‌సింగ్, చిట్యాల సిఐ శివరామిరెడ్డి, ఎస్బిఐగా పని చేస్తు పదోన్నతి పొందిన శ్రీనివాస్‌లను మంత్రి క్యాంపు కార్యలయంలో శుభాకాంక్షలు తెలిపి, పుష్పగుచ్ఛం అందజేశారు.

# డిఫెన్స్ కౌన్సిల్ ద్వారా న్యాయ సేవలు





• రాష్ట్ర ముఖ్య ప్రధాన న్యాయమూర్తి ఉజ్వల్ భూయాన్

వనపర్తి ప్రతినిధి, జూన్ 23 (మనం న్యూస్) : ఒక్కో కోర్టుకు ముగ్గురు న్యాయ వాదులను ఏర్పాటు చేసి డిఫెన్స్ కౌన్సిల్ ద్వారా న్యాయ సేవలు అందించనున్నట్లు ఉజ్వల్ భూయాన్, జస్టిస్ నవీన్ రావులు తెలిపారు. వనపర్తి న్యాయ స్థానం సముదాయ భవనంలో సేవల రక్షణ కార్యాలయంను వారు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వనపర్తి జిల్లా కేంద్రంలోని న్యాయ స్థాన సముదాయంలో ప్రత్యేకంగా వైర్‌టూల్ కార్యక్రమంతో వీక్షించేందుకు వీలుగా వసతులు కల్పించినట్లు తెలిపారు. మెదటి విడత ఫిబ్రవరిలో రాష్ట్ర వ్యాప్తంగా 16 ఉచిత న్యాయ సేవలు, రక్షణ కార్యాలయాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ విధానంలో ప్రత్యేకంగా ఒక్కొక్క కోర్టుకు ముగ్గులు న్యాయవాదులను ఏర్పాటు చేసి డిఫెన్స్ కౌన్సిల్ ద్వారా న్యాయ సేవలు అందిస్తారన్నారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర న్యాయవాది సంస్థ, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ నవీన్ రావు, న్యాయమూర్తి నందా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత, కార్యదర్శి వి. రజిని, సీనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జానకి, రవికుమార్, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సి. మోహన్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బాలనాగయ్య, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాలు బాధ్యతతో నిర్వర్తించాలి

• జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి మాలతి



ఖమ్మం, జూన్ 22 (మనం బ్యూరో): ఆరోగ్య కార్యక్రమాలు బాధ్యతతో నిర్వహించాలని ఇచ్చిన లక్ష్యాలను సాధించడానికి సరైన ప్రణాళిక సిద్ధం చేసి అమలుచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.మాలతి పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో గల ప్రోగ్రామ్ అధికారులు,వైద్యాధికారులు, లాబ్ టెక్నీషియన్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిఎం అండ్‌హెచ్ఓ మాట్లాడుతూ మాతాశిశు సంక్షేమ కార్యక్రమాలు, వ్యాధి నిరోధక టీకాలు,సంక్రమణ, అసంక్రమ న వ్యాధులు నియంత్రణ అమలు చేయాలని అధికారులను ఆదేశించారు అలాగే ప్రతి సేవలను ఆన్ లైన్లో నమోదు చేసి అన్ని కార్యక్రమాలలో జిల్లాను ముందుంచాలని చెప్పారు. ముఖ్యంగా వ్యాధినరోధక టీకా పిల్లలందరికీ ఇచ్చి ఆన్ లైన్ చేయాలని ఈ విషయంలో జిల్లా వెనకంజలో ఉందని, దీనిని సరిచేయాలని ఆదేశించారు. అలాగే సబ్ సెంటర్ నిర్మాణ పనులు పర్య వేక్షించాలని, అలాగే సీకెల్ సెల్ వ్యాధులు నియంత్రణ కోసం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. హెచ్ బీ పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పెంచి న్యూట్రియన్ కిట్స్ పంచాలని చెప్పారు ఈ కార్యక్రమంలో పిఓ లెప్రసీ డాక్టర్ ప్రవీణ, పిఓ ఎంసి హెచ్ డి సైదులు, డి టి సి ఓ డాక్టర్ సుబ్బారావు ,పి ఓ సీ హెచ్ ఐ డాక్టర్ ప్రమీల వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో తీవ్ర మనస్తాపం

• కుమార్తెతో సహ దంపతుల ఆత్మహత్య



ఖమ్మం, జూన్ 22 (మనం బ్యూరో): అనారోగ్య సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురైన దంపతులు తమ కుమార్తెతో సహ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కొత్త కారాయిగూడెంలో ఈ సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తకారాయిగూడేనికి చెందిన పోట్రు కృష్ణయ్య(40), సుహాసిని (35)లకు అమృత(19) అనే కుమార్తె ఉంది. సుహాసినికి నెలన్నర క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరులో గర్భసంచికి శస్త్రచికిత్స చేశారు. అప్పుడు నమూనాలను పంపగా గురువారం క్యాన్సర్‌గా నిర్ధారణ అయింది. తిరువూరు వైద్యులను సంప్రదించగా కిమో థెరపీకి హైదరాబాద్ వెళ్లాలని సూచించారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యకు తీవ్ర మనస్తాపం చెందిన ముగ్గురు తిరువూరి నుండి వచ్చేటప్పుడు స్టూళ్లను, తాడును కొనుక్కోని వచ్చి స్వగ్రామంలోని తమ మామిడితోటకు చేరుకున్నారు. గురువారం రాత్రి అక్కడే మామిడిచెట్టుకు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. శుక్ర వారం ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం చేర వేశారు. ఘటనా స్థలాన్ని సిఐ హనుక్, ఎస్‌ఐ సూరజ్ సందర్శించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అడవిదున్న సంచరిస్తుందంటూ పుకార్లు

• వీడియో వైరల్





ఏన్కూరు, జూన్ 23 (మనం న్యూస్) : మండల పరిధిలోని తిమ్మారావుపేట నుండి మూల పోచారం, చీమలపాడు వెళ్లే రహదారిలో అడవి దున్న సంచరిస్తుందంటూ శుక్రవారం వాట్సాప్ ల్లో వీడియో వైరల్ అయింది. ఆ రహదారి గుండా రావడానికి ప్రజలు భయపడుతున్నారు. పరిసర గ్రామాలైన నెమలిపురి, మూల పోచారం, రంగాపురం గ్రామస్తులు పొలాలకు వెళ్లడానికి భయపడిపోతున్నారు. గత కొన్ని రోజుల క్రితం వేసవిలో దాహార్తిని తీర్చుకునేందుకు అడవి దున్న వచ్చి ఉంటుందని ప్రచారం జరుగుతోంది. అయితే ఇదంతా పుకారేనని, దీన్ని ఎవరు నమ్మవద్దని అటవీ అధికారులు స్పష్టం చేశారు. ఆ వీడియో ఇక్కడిది కాదని తెలిపారు.

## దత్తత గ్రామాల్లో విద్యుత్ లోక్ అదాలత్

మధిర,జూన్ 23 (మనం న్యూస్): విద్యుత్ శాఖ మధిర మండలంలో దత్తత గ్రామాలైన అలీనగరం, ఖమ్మంపాడు గ్రామాలలో విద్యుత్ అదాలత్ కార్యక్రమాలు నిర్వహించారు. మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం. అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వినియోగదారులు విద్యుత్ పరమైన సమస్యలను తెలియపరచి పరిష్కారం పొందారు. అదేవిధంగా ఈ అదాలత్ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు తమ కుల ధ్రువీకరణ పత్రాలను విద్యుత్ కనెక్షన్ కి అనుసంధానం చేయుటకు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్ కె నాగేశ్వరావు, మధిర విద్యుత్ రెవెన్యూ కార్యాలయ జే ఏ ఓ శివాని మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తిని చాటి చెప్పాలి

• జెడ్పీ ఛైర్మన్ లోకనాథ్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, జూన్ 23 (మనం న్యూస్) : ఒలంపిక్ డే రన్ క్రీడా స్ఫూర్తిని చాటి చెప్పాలని జెడ్పీ ఛైర్మన్ లోకనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ఒలంపిక్ అసోసియేషన్ కన్వీనర్ వాకిటి శ్రీధర్ అధ్యక్షతన ఒలంపిక్ డే రన్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీటిసి లోకనాథ్ రెడ్డి, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా అదనపు ఎస్పీ సాకీర్ హుస్సెన్‌లు జ్యోతిని వెలిగించి ఒలంపిక్ డే రన్ను ప్రారంభించారు. పెద్ద ఎత్తున విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని పట్టణంలో జాతీయ పతకాలను ప్రదర్శిస్తూ ఒలంపిక్ డే రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వనపర్తి క్రీడలకు పుట్టినిల్లు అని, మంత్రి నిరంజన్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తూ జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపి క్రీడాకాలరులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున వారికి పారితోషకాలు ఇస్తున్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న ఘనపురంకు చెందిన మౌనికకు రూ. 3లక్షలు, వాలీబాల్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపించిన యశ్వంత్‌కు రూ. 3లక్షలు, జాతీయ స్థాయిలో కిక్ బాక్సింగ్‌లో ప్రతిభ చూపించిన భరత్‌కు రూ. 2లక్షలు ప్రత్యేకంగా ఇప్పించారని తెలిపారు. కారర్యక్షకమంలో బాక్సింగ్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, ఒలంపిక్ కన్వీనర్ కుమార్, సురేందర్ రెడ్డి, తిరుపతి, శ్రీకాంత్, నిరంజన్, ఆవుల రమేష్, గంధం పరంజ్యోతి, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

## భట్టి పాదయాత్రకు మాజీ మంత్రి సంభాని సంఘీభావం



కూసుమంచి, జూన్ 23 (మనం న్యూస్) : సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రకు పీసీసీ నేత, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఆయనతో పాటు పలువురు కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. వీరిలో హఫీజ్, చెన్ను వెంకటరమణ, సూర్యనారాయణ రెడ్డి, పీరియా నాయక్, బెల్లంకొండ కిరణ్, వినోద, సైదులు, రామారావు, తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

ఏన్కూరు, జూన్ 23 (మనం న్యూస్): మండల పరిధిలోని ఏన్కూరు, బురదరాఘవపురం గ్రామాల్లోని 110, 111, 112, 115, 116 పోలింగ్ కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్.మధుసూదన్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపులు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలను పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి.ముజాహిద్, ఆర్ఐ రాజశేఖర్, బిఎల్ఓలు లాలయ్య, పి.శ్రీనివాస్, ఎం.అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నిఖిల్ సాయి తేజకు ఎంపిపి ఘన సన్మానం



• రాష్ట్రపతి చేతుల మీదుగా ఎయిర్‌పోర్ట్ కమిషనర్ అర్డర్

వనపర్తి ప్రతినిధి, జూన్ 23 (మనం న్యూస్) : రాష్ట్రపతి చేతుల మీదుగా ఎయిర్‌పోర్ట్ కమిషన్ అర్డర్‌ను అందుకున్న వనపర్తి కౌన్సిలర్, ఎల్ఐసి కృష్ణ కుమారుడు నిఖిల్ సాయి తేజను ఎంపిపి మేఘారెడ్డి శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలోని ఒకే ఒక్కడు నిఖిల్ సాయి తేజ రాష్ట్రపతి చేతుల మీదుగా ఎయిర్‌పోర్ట్ కమిషనర్ అర్డర్ తీసుకోవడం గర్వంగా ఉందని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపితోపాటు కిచ్చారెడ్డి, లక్కాల సతీష్, సర్పంచు తిరపతిరెడ్డి, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, గట్టు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నాడు మిగులు బడ్జెట్ తెలంగాణ

• నేడు అప్పుల తెలంగాణ : బిజెపి

వనపర్తి ప్రతినిధి, జూన్ 23 (మనం న్యూస్) : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్ గల ధనిక రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ సిఎం కేసిఆర్ నేడు అప్పుల తెలంగాణగా మార్చారని బిజెపి నాయకులు బి. కృష్ణ, డి.నారాయణలు ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 9ఏళ్ల పాలనపై మహా జన సంపర్క్ అభియాన్ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఇంటింటికి బిజెపిలో భాగంగా వనపర్తి పట్టణం, రూరల్ మండలంలో పోలింగ్ బూత్‌లోని కుటుంబాలను శుక్రవారం కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రూ. 5లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా మార్చేసిన అసమర్ధ సిఎం కేసిఆర్ అని విమర్శించారు. తెలంగాణ వస్తే.. ఎక్కడా ధర్నా లు నిర్వహించకుండా సమస్యలన్నీ పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని నీరుగార్చారని అన్నారు. పోలింగ్ బూత్‌లోని కుటుంబాలను కలిసి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల విజయవంతమైన పాలనపై కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రధాన మంత్రి ప్రభుత్వానికి మద్దతుగా ప్రతి కుటుంబం నుండి 9090902024కు మిస్డ్ కాల్ ఇప్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిది పెద్దిరాజు, నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కాటమోని శ్రీనివాస్ గౌడ్, బూత్ అధ్యక్షులు ఎద్దుల రాజు, జంగిడి యాదగిరి, చెంబుల రమేష్, సీనియర్ నాయకులు బాలస్వామి, వెంకట్ సాగర్, ఎద్దుల రవి, బోలె మౌని రాముల, వెంకటేష్, మండ్ల వెంకటేష్, రవి, శ్రీశైలం, కురుమూర్తి, రాజు, శివ, వెంకటయ్య, సూర్య ప్రకాష్, శివ కుమార్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా కలిసికట్టుగా పని చేయాలి

పట్నా, జూన్ 23 : బిహార్‌లో కాంగ్రెస్ విజయం సాధిస్తే దేశ వ్యాప్తంగా పార్టీ పునరుత్తేజానికి దోహదం చేస్తుందని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం సదకత్ ఆశ్రమ్‌లో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఖర్గే మాట్లాడారు. దేశం కోసం, దేశ ప్రజాస్వామ్య కోసం ప్రజలంతా కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ తాము సామాన్యుడి వెన్నంట నిలిస్తే బీజేపీ మాత్రం కేవలం ఇద్దరు ముగ్గురు అత్యంత సంపన్నులు, బడా పారిశ్రామికవేత్తలకే మేలు చేస్తోందని మండిపడ్డారు. ఈ సమావేశానికి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, శివసేన నేతలు ఆదిత్య ఠాక్రే, సంజయ్ రౌత్ సహా పలువురు విపక్ష నేతలు హాజరయ్యారు.

## అదే మా ధ్యేయం..

పాట్నా, జూన్ 23: హనుమంతుడు తన గదతో బీజేపీని మట్టికరిపించాడని, కర్ణాటకలో రాహుల్‌ను గెలిపించాడని ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ అన్నారు. పాట్నాలో శుక్రవారం జరిగిన ప్రతిపక్ష పార్టీల మెగా భేటీలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం లాలూ ప్రసాద్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. 'కర్ణాటకలో హనుమంతుడు తన గదతో బీజేపీని మట్టికరిపించాడు. రాహుల్‌ను గెలిపించాడు. హనుమంతుడు ప్రతిపక్షంతో ఉన్నాడు. రాబోయే ఎన్నికల్లో కూడా బీజేపీకి భారీ ఓటమి తప్పదు' అని అన్నారు. అలాగే తాను ఇప్పుడు పూర్తిగా ఫిట్‌గా ఉన్నానని, నరేంద్ర మోదీని ఫిట్ చేస్తానని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం దేశంలో పరిస్థితి భయంకరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జూలైలో మరోసారి సిమ్లాలో సమావేశమవుతామని లాలూ తెలిపారు. 2024 ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కోవడానికి కలిసికట్టుగా ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై ఆ సమావేశంలో ఎజెండాను సిద్ధం చేస్తామని చెప్పారు. కాగా, ప్రతిపక్షాల సమావేశం కేవలం అధికారం కోసం కాదని, విలువలు, భావజాలం కోసమేనని జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, ఎన్సీ నేత ఒమర్ అబ్దుల్లా అన్నారు. జమ్ముకశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, భావసారూప్యత కలిగిన ప్రతి పార్టీ ఈ సమావేశంలో పాల్గొన్నదని తెలిపారు. 'అధికారం కోసం కాదు, విలువలు, భావజాలం కోసం మా పోరాటం' అని చెప్పారు. వైట్‌హౌస్‌లో ప్రజాస్వామ్యం గురించి ప్రధాని మోదీ మాట్లాడటం వినడానికి ఆనందంగా ఉందని ఎద్దేవా చేశారు. అయితే, జమ్ముకశ్మీర్‌లో ప్రజాస్వామ్యం ఎందుకు లేదని ఆయన ప్రశ్నించారు. తాను, మెహబూబా ముఫ్తీ దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ చేసిన ప్రాంతానికి చెందినవాళ్లమని తెలిపారు. దేశాన్ని విధ్వంసం నుంచి రక్షించడానికి, ప్రజాస్వామ్యాన్ని తిరిగి తీసుకురావడానికి తామంతా ఇక్కడ సమావేశమైనట్లు ఆయన వెల్లడించారు. బిహార్ సీఎం నితీష్ కుమార్ అధ్యక్షతన పట్నాలో శుక్రవారం జరిగిన విపక్ష నేతల సమావేశం ముగిసిన అనంతరం పశ్చిమ బెంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా విపక్ష పార్టీలన్నీ ఏకమై పోరాడతాయని స్పష్టం చేశారు. పట్నా నుంచి చరిత్ర మొదలవు తుందని, చరిత్ర తిరగరాయాలని కోరకుంటున్న కాషాయ పార్టీకి బుద్ధిచెబుతామని అన్నారు. ఫాసిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తాలన్నదే తమ ధ్యేయమని, తామూ భారత్ మాత అంటామని, తమను ప్రతిపక్షమని పిలవకూడదని దీదీ పేర్కొన్నారు. మణిపూర్ తల్లడిల్లితే తాము బాధపడ్డామని అన్నారు. రాజ్‌భవన్‌ను కేంద్రం ప్రత్యామ్నాయ ప్రభుత్వంగా మార్చిందని, కేంద్రంపై గళమెత్తిన వారిపై ఈడీ, సీబీఐలను ప్రయోగిస్తోందని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని సర్కార్‌పై విమర్శలు గుప్పించే రాజకీయ పార్టీలపై ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్రం ఉసిగొల్పుతోందని దుయ్యబట్టారు. ఇక విపక్ష నేతల భేటీ సామరస్య వాతావరణంలో జరిగిందని బిహార్ సీఎం, జేడీయూ నేత నితీష్ కుమార్ పేర్కొన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పాలక బీజేపీకి వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలని నిర్ణయించిందని చెప్పారు. త్వరలో మరోసారి విపక్ష నేతలంతా ఒకే వేదికపై చర్చిస్తారని నితీష్ కుమార్ వెల్లడించారు.

## రాజీవ్ క్విజ్ కాంపిటీషన్‌పై రాయల ప్రచారం



కూసుమంచి, జూన్ 23 (మనం న్యూస్) : కూసుమంచి మండల పరిధిలో నిరుద్యోగ యువతతో, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు సమావేశమై రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్ నమోదు, యూత్ డిక్లరేషన్ పై నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ,రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటీషన్లో ప్రతి ఒక్క విద్యార్థి, నిరుద్యోగ యువకులు పాల్గొనాలని కోరారు. గత తొమ్మిదేళ్ల కేసీర్ పరిపాలనలో విద్యార్థి నిరుద్యోగ లోకానికి జరిగిన అన్యాయాన్ని వివరించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థులకు, నిరుద్యోగులకు ఏమి చేయబోతుందో వివరించారు.

## కూసుమంచి మండలాన్ని పలకరించిన తొలకరి



కూసుమంచి, జూన్ 23 (మనం న్యూస్): ఎండలు మండుతున్న వేళా కూసుమంచి మండలాన్ని వరుణడు పలకరించాడు. ఉష్ణతాపంతో అల్లాడుతున్న స్థానికులను తొలకరి చినుకులు పలకరించాయి. గత వారం పది రోజులుగా 44-45 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డ్ స్థాయిలో నమోదయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం తొలకరి పలకరించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతులు కూడా వానకాలం వ్యవసాయ పనులు ప్రారంభించనున్నారు.

# ఘనంగా ఒలంపిక్ డే రన్

- యువతను క్రీడల్లో ప్రోత్సహించడమే రన్ ముఖ్య ఉద్దేశం
- జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్

జగిత్యాల, జూన్ 23 (మనం న్యూస్) : యువతను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించడమే ఈ రన్ ముఖ్య ఉద్దేశం అని జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్ అన్నారు.ఈ మేరకు జగిత్యాల పట్టణంలో యువజన సర్వీసులు మరియు క్రీడల శాఖ మరియు ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపిక్ డే రన్ 2023 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణంతో పాటు జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు, యువకులు, మహిళలు, పిఈటిలు, క్రీడా సంఘాల బాధ్యులు పాల్గొనగా వారిని ఉద్దేశించి జిల్లా అదనపు కలెక్టర్ మకరంద్ మాట్లాడుతూ ఒలంపిక్ డే రన్ అనేది అందరిని క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించడమే అంతర్జాతీయ ఒలంపిక్ అసోసియేషన్ ముఖ్య ఉద్దేశం అని, ప్రతి సంవత్సరం జూన్ 23 న నిర్వహించే ఒలంపిక్ డే రన్‌ని జిల్లాలో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. అలాగే జిల్లా నుండి పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లోనే కాకుండా అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో కూడా పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డీ.ఈ, జిల్లా పెటా అధ్యక్షులు పడాల విశ్వప్రసాద్, పీ.డీలు మరియు పీ.ఈ.టీ లు హరి రామ్, కృష్ణప్రసాద్,



రవి, రామ్ నాయక్, కోటేశ్వర రావు, అజయ్ బాబు, వేణు, గంగాధర్, సుధాకర్, శ్రీనివాస్, శ్రీరామ్, మంగ, ధర్షిక, హరీష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మీ సమస్యలు పరిష్కారం

- నిజామాబాద్ మాజీ మేయర్, కాంగ్రెస్ నాయకులు ధర్మపురి సంజయ్



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 23, (మనం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే మీ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని కాంగ్రెస్ జిల్లా నాయకులు, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ అర్బన్ పరిధిలోని నాగారం 10వ డివిజన్ వాసులతో ఏర్పాటు చేసిన చర్చా వేదికలో కాలనీ వాసులతో, వారి సమస్యలను, వారి ఇబ్బందులను, ఇళ్ల పట్టాలు ఇలా ఎన్నో విషయాలను కాంగ్రెస్ నాయకులు ధర్మపురి సంజయ్ దృష్టికి తీసుకురాగా ఆయన వారి సమస్యలకు పరిష్కరిస్తామని హామీ యిచ్చారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

## ఆదర్శనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

- బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి



తిమ్మాపూర్, జూన్ 23 (మనం న్యూస్)శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భారత దేశ ప్రజలందరికీ ఆదర్శనీయుడని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి పేర్కొన్నారు. శుక్రవారం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మండలంలోని కొత్తపెల్లిలో కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడు తూ కాశ్మీర్‌కు విముక్తి కల్పించిన గొప్ప నాయకుడు భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని తెలిపారు. దేశ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసేది భారతీయ జనతా పార్టీ అని అన్నారు. ప్రతీ భారతీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ని మననం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, బిజె వైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, జెల్ల విజయ్, గడ్డం సతీష్, మార్క నరేష్, మామిడి బాబు, సుంక పోచ య్య, ఎల్కతుర్తి రాజయ్య, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సమగ్రాభివృద్ధి కేసీఆర్ లక్ష్యం: గండ్ర

భూపాలపల్లి, జూన్ 23, (మనం న్యూస్): గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రాన్ని సమస్యలు లేని తెలంగాణగా మార్చడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. పలు గ్రామాల్లో ఆయన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ తన సొంత అనుభవంతో, ప్రజల సమస్యలపై అవగాహనతో ఒక్కో సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టి తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. టేకుమట్లకు చలివాగు, మానేరు వాగులు ఉండటం ఈ ప్రాంత ప్రజలు, రైతుల అదృష్టమని, వాటిపై చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రణాళికలు జరుగుతున్నట్లు తెలిపారు. ఇవి పూర్తి అయితే టేకుమట్ల రైతులు రెండు పంటలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. టేకుమట్లలోని చలివాగు, మానేరు వాగులను నుంచి ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలించకుండా ఆ వాగుల పరివాహక ప్రాంతాల గ్రామస్తులు, రైతులు నియంత్రించాలని ఎమ్మెల్యే సూచించారు.

## ఆపదలో ఉన్న మహిళను కాపాడిన కరీంనగర్ సఖి టీం

కరీంనగర్ బ్యూరో, జూన్ 23, (మనం న్యూస్): ఆపదలో ఉండి ఎటు వెళ్లాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్న ఓ మహిళను కరీంనగర్ సఖి టీం కాపాడింది. ఆమె వివరాలను సేకరించి న్యాయ సహాయం అందిస్తోంది. ఈనెల 16న కొత్తపెల్లి మండలం చింతకుంట ఏరియా అంగన్వాడీ టీచర్ నుండి కాల్ సెంటర్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఓ మహిళ ఆపదలో ఉందన్న ఫోన్ కాల్ అందుకున్న సఖి సిబ్బంది వెంటనే ఆమెను రెస్క్యూ చేశారు.చింతకుంట లోని శ్రీరాములపల్లి కాలనీలో ఓ మహిళ ఒంటరిగా ఉందని, దిక్కుతోచని స్థితిలో అయోమయంలో ఉన్నట్లు కనిపిస్తోందని స్థానిక అంగన్వాడీ టీచర్ కరీంనగర్ సఖి కాల్ సెంటర్‌కు ఫోన్ చేసింది. దీంతో అక్కడికి చేరుకున్న సిబ్బంది ఆమె నుండి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నించారు. ఆమెకు మాటలు రావని, చెవులు వినపడవని తెలుసుకున్న సఖి టీం బదిరుల ఆశ్రమ పాఠశాల నుండి నిపుణులను రప్పించి వివరాలు రాబట్టే ప్రయత్నం చేశారు. ఆమె పేరు స్వప్న అని మాత్రమే తెలిపిన మహిళ వివరాలు వెల్లడించకపోవడంతో ప్రసారమాధ్యమాల్లో ప్రచారం చేశారు. ఆ మహిళ ను తమ కూతురు స్వప్నగా గుర్తించిన తల్లిదండ్రులు సఖి టీం ను సంప్రదించారు. స్వప్నది సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మంచినీళ్ల బండ గ్రామంగా గుర్తించారు. భర్త చిరంజీవి వేదించడంతో తాను ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపారు. వివాహేతర సంబంధం కారణంగా తన కూతురిని అల్లుడు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వారు




సఖి సిబ్బందికి తెలియజేశారు. తన కూతురు గురించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు కూడా తెలిపారు. దీంతో ఫిర్యాదు కాపీ పరిశీలించిన సఖి సిబ్బంది స్వప్నను తల్లిదండ్రులకు అప్పగించారు. జిల్లా సంక్షేమ అధికారి సిహెచ్.సంధ్యారాణి, సఖి అడ్మిన్ లక్ష్మి తల్లిదండ్రులతో మాట్లాడారు. స్వప్నకు కౌన్సిలింగ్ ఇచ్చారు. సఖి ఆధ్వర్యంలో స్వప్నకు న్యాయ సహాయం అందిస్తామని, అవసరమైతే షెల్టర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్వప్నను మానసికంగా ఇబ్బందులకు గురి చేసిన భర్త చిరంజీవిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అక్రమ కట్టడం వెంటనే ఆపాలి

- రోడ్డుపై నిర్మాణాన్ని తొలగించాలి..
- నిర్మాణాన్ని పరిశీలించిన టిపిఓ హరీష్



ఆర్మూర్, జూన్ 23, (మనం న్యూస్): ఆర్మూర్ పట్టణం పెర్కిట్ విద్యానగర్ కాలనీలో రోడ్డు స్థలాన్ని ఆక్రమించి అక్రమ కట్టడం నిర్మిస్తున్నారని పేర్కొంటూ కాలనీవాసులు కట్టడం వద్ద ఆందోళన నిర్వహించారు. విద్యానగర్ కాలనీవాసులు శుక్రవారం ఇంటికొకరు తరలివచ్చి అక్రమ కట్టడాన్ని తొలగించాలని కోరారు. కాలనీవాసులు, విద్యా సంస్థలకు అనువుగా ఉన్న రోడ్డు స్థలాన్ని ఒక రియల్టర్ ఆక్రమించుకొని ఇంటి నిర్మాణం చేస్తున్న మున్సిపల్ కమిషనర్, అధికారులు పట్టించు కోవడం లేదని చెప్పారు. ఈ నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు తొలగించకపోతే రెండు, మూడు రోజుల తర్వాత కాలనీలోని మహిళలు, పురుషులు ఇంటికొకరు చొప్పున తరలివచ్చి కట్టడాన్ని కూల్చివేస్తామని హెచ్చరించారు. కాలనీవాసుల ఫిర్యాదు మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి హరీష్ సంఘటన స్థలానికి వచ్చి నిర్మిస్తున్న కట్టడాన్ని పరిశీలించారు. విచారణ జరిపి అక్రమ నిర్మాణం చేస్తున్నట్లు రుజువైతే నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. దీనికి కాలనీవాసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. రోడ్డుపై నిర్మాణ పనులు కొనసాగుతున్నందున తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో కౌన్సిలర్ నరసింహారెడ్డి, కాలనీవాసులు యామాద్రి భాస్కర్, నరేందర్, చరణ్ రెడ్డి, ఉదయ్ కుమార్, గిరి, పృథ్వీరాజ్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్‌పై

# వీగిన అవిశ్వాస తీర్మానం



శంకరపట్నం, జూన్ 23, (మనం న్యూస్): సింగిల్ విండో చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డిపై శుక్రవారం అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. చైర్మన్ పై గత నెల పాలక వర్గ సభ్యులు అవిశ్వాసం ఏర్పాటు చేయాలని తీర్మానించి సంబంధిత డిసిఓకి నోటీసు అందజేశారు. నోటీసులు స్వీకరించిన డిసిఓ శ్రీ మాల ఈనెల 23 శుక్రవారం బలనిరూపణ సమా వేశానికి హాజరు కావాలని నోటీసులు అందజేశారు. దీంతో సహకార సంఘం డిసిఓ ఎన్నికల అధికారి శ్రీ మాల నిబంధనల మేరకు అవిశ్వాస సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 8 మంది డైరెక్టర్లు సమావేశానికి హాజరు కాగా నిబంధనల ప్రకారం 9 మంది డైరెక్టర్లు హాజరు కావాలి 8 మంది డైరెక్టర్లు హాజరవడంతో ఎన్నికల అధికారిని ఇచ్చిన గడువు వరకు వేచియుండి అనంతరం చైర్మన్ అవిశ్వాసం వీగి పోయిందని ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా డిసిఓ శ్రీ మాల మాట్లాడుతూ మరో ఏడాది పాటు అవిశ్వాసం పెట్టే అవకాశం తాము ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అవిశ్వాస సమావేశం నిర్వహించామని వివరించారు. ప్రస్తుతం చైర్మన్‌గా కేతిరి మధుకర్ రెడ్డి కొనసాగుతారన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ శైలజ నోడల్ ఆఫీసర్ రామచంద్రం సీనియర్ ఇన్స్పెక్టర్ రమ్య సంఘం సీఈవో వేణుమాధవ్ అసిస్టెంట్ సీఈవో పోలు వీరస్వామి సిబ్బంది సతీషు మహేందర్ ఉన్నారు. ఈ ఎన్నికకు స్థానిక ఎస్ఐ ఆధ్వర్యంలో పీఏసీఎస్ కార్యాలయం ఎదుట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## తెలంగాణ సాహిత్య సభలలో ఘనపురం దేవేందర్‌కు సత్కారం



నిజామాబాద్, జూన్ 23, (మనం న్యూస్): భారత జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాహిత్య సభలలో జిల్లాకు చెందిన కవి, రచయిత ఉపాధ్యాయులు పరిశోధకులు, వ్యాఖ్యాత ఘనపురం దేవేందర్‌కు శాసన మండలి సభ్యులు, భారత జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా ఘనంగా సన్మానం జరిగింది. సభల నిర్వహణలో 'తెలంగాణ సాహిత్య అవలోకనం' సదస్సు నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తూ 'తెలంగాణ రేడియో రూపకం' అనే అంశంపై పత్ర సమర్పణ చేసిన ఘనపురం దేవేందర్ ను శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, నగదు బహుమతితో సత్కరించారు. నిజామాబాద్ వేదిక ద్వారానే కాకుండా రాష్ట్రస్థాయిలోనూ ఘనపురం దేవేందర్ గొప్పగా రాణిస్తున్నాడని శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్ అభినందించారు. ప్రముఖ సాహితీవేత్త కుర్రా జితేందర్ బాబు, తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, ప్రసిద్ధ రచయిత్రి అనిశెట్టి రజిత, భారత్ జాగృతి ప్రధాన కార్యదర్శి రంగు నవీనాచారి, తంగేడు పత్రిక సహసంపాదకులు కాంచనపల్లి తదితరులు ఘనపురం దేవేందర్‌ను అభినందించారు. ఈ తెలంగాణ సాహిత్య సభలు హైదరాబాద్ తెలంగాణ సారస్వత పరిషత్తులో ఆచార్య రవ్వా శ్రీహరి ప్రాంగణంలో, ఆచార్య బాల శ్రీనివాసమూర్తి వేదికన జూన్ 21 22 తేదీలలో ఘనంగా జరిగాయి.

## టీచింగ్ ఆసుపత్రుల్లో 1827 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీ

- పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, జూన్ 23 (మనం న్యూస్): నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం మరో శుభవార్త వినిపించింది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని టీచింగ్ ఆసుపత్రుల్లో 1827 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు అనుమతులు మంజూరు చేస్తూ శుక్రవారం ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ మెడికల్ హెల్త్ అండ్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ డైరెక్ట్ రిక్రూట్మెంట్ పద్ధతిన భర్తీ చేయనున్నది. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే సీఎం కేసీఆర్ లక్ష్యాన్ని వేగంగా చేరుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు చెప్పారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు 5 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 26కు చేరిందన్నారు. వచ్చే ఏడాదిలో మరో 8 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దీంతో పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు చేరువ అవుతుండటంతో పాటు, తెలంగాణ బిడ్డలకు వైద్య విద్య చేరువ అవుతున్నదన్నారు. మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయ డంతో పాటు అవసరమైన వైద్యులను, నర్సులను, ఇతర సిబ్బందిని భర్తీ చేస్తున్నదన్నారు. ఇప్పటికే 1061 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీ పక్రియ పూర్తి చేసి, వారిని టీచింగ్ ఆసుపత్రుల్లో నియమించుకోగా, ప్రస్తుతం 1827 మంది స్టాఫ్ నర్సులను భర్తీ చేసుకోబోతున్నామన్నారు. దీంతో ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందుతాయన్నారు. 1827 మందికి ఉద్యోగ అవకాశం కలుగుతుందన్నారు.

## అవినీతిపై రేవంత్ మాట్లాడడమా

- అమరుల గురించి మాట్లాడితే ఆత్మలు ఘోషిస్తాయి
- రేవంత్ విమర్శల మండిపడ్డ మంత్రి వేముల

హైదరాబాద్, జూన్ 23 (మనం న్యూస్): అమర జ్యోతి నిర్మాణంలో అవినీతి జరిగిందని మాట్లాడిన తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డివి మతిలేని మరుగుజ్జు మాటలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ భారత స్వాతంత్ర అమ రులకు ఒక స్మారకాన్ని ఢిల్లీలో ఎందుకు కట్టలేదని, కెసిఆర్, కెటిఆర్‌ను వ్యక్తిగతంగా తిడితే వార్తల్లో ఉంటానన్న ఆరాటం రేవంత్‌దని ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. బ్లాక్ మెయిలర్ రేవంత్‌తో నీతులు చెప్పించుకోవాల్సిన ఖర్మ తమకు పట్టలేదన్నారు. రేవంత్‌కు అమర వీరుల గురించి మాట్లాడితే వారి ఆత్మలు ఘోషిస్తాయని, అమరుల త్యాగాల గురించి తనకే తెలుసని మంత్రి వేముల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ నోరు అదుపులో పెట్టుకోవాలని మంత్రి వేముల హెచ్చరించారు. ఒకసారి రేవంత్ రెడ్డి 6 అంతస్థుల అమర జ్యోతి సందర్శించి అక్కడ ఏర్పాట్లు చూస్తే ఆ నిర్మాణం గొప్పతనం అర్థమవుతుందని మంత్రి వేముల సూచించారు. తెలంగాణ అమర వీరుల త్యాగాల గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదని మంత్రి తేల్చి చెప్పారు. అసలు అమరుల బలిదానాలు జరిగిందే కాంగ్రెస్ పార్టీ చేసిన జాప్యం, గందరగోళ ప్రకటనల వల్ల అని వేముల విమర్శించారు. చంపిందే సోనియా గాంధీ అని 2004లో టిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకొని, మాట ఇచ్చి కామన్ మినిమం ప్రోగ్రాం(సిఎంపి)లో పెట్టి మాట తప్పారని ఆయన ఆరోపించారు. 2009 డిసెంబర్ 9వ తేదీన ఆ ప్రకటనను వెనక్కు తీసుకున్నారని, అందుకే బలిదానాలు అయ్యాయని మంత్రి గుర్తు చేశారు.

## రామగుండం ఎన్టీపిసికి గోల్డెన్ పికాక్ అవార్డు

కరీంనగర్, జూన్ 23 (మనం న్యూస్): ఎనర్జీ ఎఫిషియెన్సీ విభాగంలో 2023కుగాను ఎన్టీపీసీ రామగుండానికి గోల్డెన్ పికాక్ అవార్డు లభించింది. ఈ మేరకు గురువారం బెంగుళూరులో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్(ఐవోడీ) నుంచి ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సునీల్‌కుమార్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. స్థానిక ఎన్టీపీసీలో దేశంలోనే అతి పెద్ద 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటును నిర్మించడం, యాదాద్రి తరహా ఫారెస్ట్ ఏర్పాటుతో గ్రీన్ ఎనర్జీ, సీవోటూ ఉద్గారాల తగ్గింపులో ఎన్టీపీసీ ప్రతిభకు గానూ ఐటడీ ఈ పురస్కారాన్ని అందజేసింది. రామగుండం ఎన్టీపీసీ గత నాలుగేళ్లలో మూడోసారి ఈ అవార్డును అందుకుంది. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ఆపరేషన్ ఏజీఎం అశుతోష్ కుమార్, సీనియర్ మేనేజర్ మునగ వంశీకృష్ణ పాల్గొన్నారు.



## మాజీ సీఎంను కలిసిన డీకేఎస్..

బెంగళూరు: భాజపా సీనియర్ నేత, కర్ణాటక మాజీ సీఎం బసవరాజ్ బొమ్మైతో కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ శుక్రవారం సమావేశమయ్యారు. బెంగళూరులోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. బ్రాండ్ బెంగళూరును నిర్మించాలనే లక్ష్యంలో భాగంగానే బొమ్మైని కలిసినట్లు ట్వీట్ చేశారు. ''మాజీ సీఎం బసవరాజ్ బొమ్మైని కలిశాను. ఆయన ఇంటికి వెళ్లి ఆతిథ్యం స్వీకరించా. గతంలో పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన బొమ్మై నుంచి కొన్ని సూచనలు తీసుకున్నా'' అని డీకేఎస్ పేర్కొన్నారు. బెంగళూరు అభివృద్ధి గురించి చర్చించేందుకు కొందరు సీనియర్ నేతల ఇళ్లకు కూడా వెళ్లాలని నిర్ణయించుకున్న డీకేఎస్.. మాజీ సీఎం, భాజపా నేత బసవరాజ్ బొమ్మై సమయం కోరానని.. అయితే, ఆయన బిజీగా ఉండటం వల్ల కలవలేకపోయినట్టు ఇటీవల వెల్లడించారు. తాజాగా ఆయన్ను కలిసి బెంగళూరు అభివృద్ధి గురించి చర్చించి సలహాలు తీసుకోవడం విశేషం. బెంగళూరు నగరాన్ని అభివృద్ధి చేయడంపై దృష్టిపెట్టిన కాంగ్రెస్ సర్కార్.. బ్రాండ్ బెంగళూరు కోసం ప్రజల నుంచి సూచనలు కోరుతూ ఇటీవల ఓ వెబ్సైట్ను ప్రారంభించిన విషయం తెలిసిందే. బెంగళూరు పౌరులతో పాటు విదేశాల్లోని కన్నడిగులు నగర అభివృద్ధి కోసం తమ అభిప్రాయాలు తెలపాలంటూ డీకేఎస్ బుధవారం విజ్ఞప్తి చేశారు. జూన్ 30 లోపు www.brandbengaluru.karnataka.gov.in వెబ్సైట్ ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. మరోవైపు, బెంగళూరు అభివృద్ధే లక్ష్యంగా శనివారం డీకే శివకుమార్ పలు రంగాల ప్రముఖులతో సమావేశమయ్యారు. పారిశ్రామిక, ఐటీ, బయోటెక్నాలజీ, విద్య, రియల్ ఎస్టేట్ తదితర రంగాలకు చెందిన 42మంది ప్రముఖులు హాజరయ్యారు. ఆర్నెళ్లలో బెంగళూరు సమగ్రాభివృద్ధికి ఓ బ్లూప్రింట్ సిద్ధం చేసేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

## తెలంగాణలో విస్తరించిన నైరుతి రుతుపవనాలు..

- మూడు రోజులు ఉరుములు మెరుపులతో వర్షాలు



హైదరాబాద్ : నైరుతి రుతుపవనాలు తెలంగాణలోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గురువారం ఖమ్మంలోకి ప్రవేశించిన రుతుపవనాలు నిజామాబాద్ వరకు విస్తరించినట్లు తెలిపింది. రాగల ఒకటి, రెండు రోజుల్లో తెలంగాణ అంతటా విస్తరించే అవకాశం ఉందని పేర్కొంది. శుక్రవారం ఆవర్తనం వాయవ్య బంగాళాఖాతం పరిసరాల్లోని ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలకు దగ్గరలో సగటు సముద్ర మట్టం నుంచి 7.6 కిలోమీటర్ల వరకు కొనసాగుతూ ఎత్తుకి వెళ్లే కొలది నైరుతి దిశగా కొనసాగుతుందని వెల్లడించింది. మరోవైపు నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించడంతో తెలంగాణ వ్యాప్తంగా శుక్రవారం విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గురువారం నుంచే ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం.. రాత్రి అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడ్డాయి. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్రంలోని చాలా చోట్ల వర్షాలు పడ్డాయి. చాలా రోజులుగా ఎండ తీవ్రతతో ఇబ్బంది పడ్డ ప్రజలు నైరుతి పలకరించడంతో ఎండల నుంచి ఊరట చెందారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. రాగల మూడు రోజులు రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తర తెలంగాణ జిల్లాలు, నల్లగొండ, సూర్యాపేట, సిద్దిపేట, రంగారెడ్డి, యాదాద్రి-భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో శని, ఆదివారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో సిద్దిపేట, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడ్డాయి. ఈదురు గాలులు వీచడంతో అక్కడక్కడ చెట్లు నెలకొరిగాయి.

## సింగరేణి ఎన్నికల నిర్వహణకు అక్టోబరు వరకు గడువు ఇచ్చిన హైకోర్టు

హైదరాబాద్, జూన్ 23 (మనం న్యూస్) : సింగరేణి గుర్తింపు ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఎన్నికల నిర్వహణకు అక్టోబరు వరకు న్యాయస్థానం గడువు ఇచ్చింది. గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు సింగరేణి గడువు కోరింది. జూన్లో ప్రారంభించి మూడు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని గతంలో హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. సింగరేణి ఎన్నికల ప్రక్రియకు నాలుగు నెలల సమయం ఇవ్వాలని సింగరేణి హైకోర్టును కోరింది. ఎన్నికల ప్రక్రియ మొదలుపెట్టేందుకు అక్టోబరు వరకు హైకోర్టు గడువు ఇచ్చింది. గుర్తింపు కార్మిక సంఘం పదవి కాలం పూర్తయి నాలుగేళ్లు గడిచినా అనేక మలుపుల కారణంగా ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నాయి. సింగరేణి సంస్థ పెద్దపల్లి, మంచిర్యాల, కొమురంభీం, ఖమ్మం, ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తరించి ఉంది. సింగరేణి సంస్థకు మొత్తం 11డివిజన్లు ఉండగా ప్రస్తుతం 40 వేలకు పైగా కార్మికులు పని చేస్తున్నారు. 2017లో చివరిసారి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అనుబంధ సంఘమైన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తొమ్మిది డివిజన్లలో విజయం సాధించి.. గుర్తింపు సంఘంగా ఆవిర్భవించింది.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కడా పోటీ చేయను

- బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుంది
- కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా కావడం ఖాయం
- రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

హైదరాబాద్ : ఎమ్మెల్సీగా తనకు ఇంకా నాలుగేళ్ల పదవీకాలం ఉందని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఎక్కడా పోటీ చేసేది లేదని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే తన కుమారుడు అమిత్ పోటీలో ఉంటారని అన్నారు. ఒకవేళ అమిత్కు పార్టీ టికెట్ ఇవ్వకపోతే పార్టీ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల్లో వారసత్వం కేవలం ఎంట్రీకి, గుర్తింపు కోసం ఉపయోగపడుతుందని చెప్పారు. వారసత్వాన్ని ఉపయోగించుకుని రాజకీయాలలోకి వచ్చిన వాళ్లు తమ సమర్థతను రుజువు చేసుకుని, వ్యక్తిగతంగా ప్రజల మద్దతు పొందితేనే వారికి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. లేదంటే వారు ఒకసారికే పరిమితమవుతారని అన్నారు. శాసనమండలి చైన్మర్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుక్రవారం తన ఛాంబర్లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్లో చేరే అవకాశం ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా కావడం ఖాయమని, అదే తన కోరిక అని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం తథ్యమని వ్యాఖ్యానించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న 12 నియోజకవర్గాల్లో 12 స్థానాలు మళ్ళీ బిఆర్ఎస్సే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయాల్లో అంతర్గత కలహాలు అనేది సహజమని, పార్టీ నాయకత్వంపై పూర్తిస్థాయి సంతృప్తి ఎక్కడా ఉండదని అన్నారు. కొన్ని స్థానాలలో అభ్యర్థుల మార్పులు చేర్పులు చేస్తే కొత్త వారికి అవకాశం ఉంటుందని అన్నారు. కొందరు బిఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలో చేరతారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని అన్నారు. అయితే పార్టీలో సీట్లు ఆశించే వాళ్లు ఎక్కువగా ఉన్నారని, అందరికీ సీట్లు ఇచ్చే పరిస్థితి ఉండదని తెలిపారు. అయితే పార్టీ కోసం పనిచేసిన వారికి ఇతర పదవులు ఇచ్చి గౌరవిస్తామని చెప్పారు. వేముల వీరేశంను పార్టీలోనే కొనసాగాలని తాను చెప్పానని పేర్కొన్నారు.

### ఆ నేతలు తమను తాము ఎక్కువగా ఊహించుకుంటున్నారు

కాంగ్రెస్లో చేరుతామంటున్న ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లా బిఆర్ఎస్ నేతలు తమను తాము ఎక్కువగా ఊహించుకుంటున్నారని పేర్కొన్నారు. నాలుగేళ్లుగా బిఆర్ఎస్తో తనకు సంబంధం లేదని జూపల్లి కృష్ణారావు స్వయంగా చెప్పారని, అలాంటి వారు పార్టీ మారినా తమ పార్టీకి ఎలాంటి నష్టం ఉండదని అన్నారు. ఖమ్మంలో ఈసారి బిఆర్ఎస్కు 2018 ఎన్నికల కన్నా ఎక్కువ సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. ఎన్నికల సమయంలో కొంతమంది నాయకులు పార్టీలు మారతారని, ఎవరు పార్టీని వీడినా బిఆర్ఎస్కు ఎలాంటి నష్టం ఉండదని స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ లేని కూటమి తమ విధానమని సిఎం కెసిఆర్ ఇప్పటికే ప్రకటించారని అన్నారు. అందుకే పాట్నాలో విపక్షాల సమావేశానికి వెళ్లలేదని తెలిపారు. యూనిఫాం సివిల్ కోడ్ బిల్లుపై తమ విధానాన్ని పార్టీ ప్రకటిస్తుందని చెప్పారు. మోడల్ స్కూల్ కాన్సెప్టు యుపిఎ ప్రభుత్వం తెచ్చిందే అని, కానీ ఎన్డిఎ ప్రభుత్వం వచ్చాక మోడల్ స్కూళ్లను నిర్వహణను రాష్ట్రాలపై నెట్టిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రాష్ట్రానికి అన్యాయమే చేసిందని గుత్తా సుఖేందర్రెడ్డి మండిపడ్డారు. రాష్ట్ర విభజన హామీలను అమలు చేయడంలో కేంద్రం విఫలమైందని వ్యాఖ్యానించారు. వెనుకబడిన వర్గాలకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని విమర్శించారు. జాతీయ స్థాయిలో బిఆర్ఎస్ విస్తరించాలన్నదే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు.

### తెలంగాణపై పూర్తి అవగాహన ఉన్న ఏకైక నాయకుడు కెసిఆర్

తెలంగాణ ప్రాంత సమస్యలపై సమగ్రంగా అవగాహన ఉన్న ఏకైక నాయకుడు కెసిఆర్ అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ ఈ ప్రాంత సమస్యలపై లోతైన అధ్యయనం చేసి పూర్తి అవగాహనతో రాష్ట్రాన్ని పాలిస్తున్నారని వివరించారు. ముఖ్యమంత్రిగా కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, తొమ్మిదేళ్లలో కెసిఆర్ చేసిన అభివృద్ధే బిఆర్ఎస్ను మళ్లీ గెలిపిస్తుందని చెప్పారు. సిఎం కెసిఆర్పై ప్రజలలో నమ్మకం ఉందని చెప్పారు. తొమ్మిదేళ్లలో సిఎం కెసిఆర్



తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు.దేశంలో ఏ రాష్ట్ర అభివృద్ధి చెందని విధంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని, తెలంగాణ అభివృద్ధే బిఆర్ఎస్ లక్షమని స్పష్టం చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నామని, విజయవంతం కావడానికి సహకరించిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు గుత్తా సుఖేందర్రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సాధించిన తొమ్మిది ఏండ్ల ప్రగతి ప్రజలకు వివరించే గొప్ప అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి కెసిఆర్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### రెండు జాతీయ పార్టీల నాయకులకు ఏ విషయంపై అవగాహన లేదు

రాష్ట్రంలోని రెండు జాతీయ పార్టీల నాయకులకు ఏ విషయంపై కూడా సరైన అవగాహన లేదని గుత్తా సుఖేందర్రెడ్డి విమర్శించారు. సిఎం కెసిఆర్పై కక్ష, ఈర్ష తప్ప వారికి విషయం లేదని అన్నారు. కలలు కనడం వేరుపగటి కలలు కనడం వేరని పేర్కొన్నారు. ఎంఎల్ఎ కావడం వేరు.ముఖ్యమంత్రి రావడం వేరని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మాటలకు అంతూ పొంతు ఉండదని అన్నారు. రేవంత్ రెడ్డి పార్టీ మారలేదా..?అని ప్రశ్నించారు. ఆయన రాజీనామా లేఖను స్పీకర్కు ఇవ్వకుండా పార్టీ అధ్యక్షుడికి ఇచ్చారని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులు ఆపేందుకు చట్టం తేవాల్సింది కేంద్రమే అని, అలాంటి కేంద్రమే ఫిరాయింపులను ప్రోత్సహిస్తుందని అన్నారు.

# తెలంగాణలో వేగంగా మారుతున్న రాజకీయాలు..

### దూకుడుగా వ్యవహరిస్తున్న ప్రధాన పార్టీలు..

హైదరాబాద్, జూన్ 23 (మనం న్యూస్) : తెలంగాణలో ఎన్నికలకు సమయం దగ్గర పడేకొద్దీ రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎత్తులు, పై ఎత్తులతో దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. ఒకపార్టీ.. మరోపార్టీకి బీ టీమ్ అంటూ పొలిటికల్ హీటెక్కిస్తున్నాయి. అంతర్గతంగా పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టిన కాంగ్రెస్..చేరికలపై ఫోకస్ పెంచి మరీ వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. ఇప్పటికే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావుతో సమావేశం అయిన నేతలు ఇతర నాయకులను కలిసే పనిలో పడ్డారు. అటు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ నేత రాహుల్గాంధీ. తెలంగాణ ఒక్కటే కాదు మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్, రాజస్తాన్ వంటి రాష్ట్రాల్లోనూ బీజేపీ కనుమరుగు అవుతుందన్నారు రాహుల్. కేంద్ర ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ వచ్చిన తెలంగాణ ఐటీ మంత్రి కేటీఆర్ ఢిల్లీ పర్యటన ఆసక్తిగా మారింది. రాష్ట్రానికి చాలాకాలంగా పెండింగ్లో ఉన్న అంశాలపై చర్చించడానికి వెళ్లిన కేటీఆర్..కేంద్రం తీరుపై విమర్శలు గుప్పించారు. బీజేపీ, కాంగ్రెస్ ఇద్దరు కుమ్మక్కై రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు కేటీఆర్. మంత్రి కేటీఆర్ ఢిల్లీకి వచ్చిన ఉద్దేశ్యమేంటో ప్రజలందరికీ తెలుసన్నారు



తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ మాణిక్రావ్ ఠాక్రే. గత నాలుగేళ్లుగా లేని సమస్యలు ఇప్పుడే వచ్చాయా అని ఆయన ప్రశ్నించారు. మరోవైపు తెలంగాణపై ఫోకస్ పెట్టారు ఢిల్లీ బీజేపీ పెద్దలు. ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీలో అసంతృప్తిగా ఉన్నారనే సమాచారంతో బీజేపీ అధిష్ఠానం వారిద్దరిని ఢిల్లీకి పిలిచింది. వారిద్దరితో మాట్లాడి, పార్టీలో ఉన్న అసంతృప్తిని చల్లార్చే ప్రయత్నం చేసే అవకాశం ఉంది. బీఆర్ఎస్కు ప్రత్యామ్నాయం బీజేపీనే అని విధంగా కేడర్ అంతా సమన్వయంతో పనిచేయాలని అధిష్ఠానం ఆదేశించనున్నట్లు సమాచారం.

# భట్టి పాదయాత్ర @ 100

- తాత్కాలికంగా కొంత బ్రేక్ ఇచ్చి మళ్లీ పీపుల్స్ మార్చ్‌ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లుతున్నారు
- పార్టీ పునరుజ్జీవనం చెందుతున్నదనే ఆశలను ప్రజల్లో రేకెత్తించాయి
- సిఎల్పి నేత మల్లు భట్టి



మధిర : సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పట్టువదలని విక్రమార్కుడిలా పాదయాత్ర చేస్తున్నారు. ఎండొచ్చినా.. వానొచ్చినా, ఎండ దెబ్బ తగిలినా, పాదయాత్రను మాత్రం ఆయన విడువ లేదు. తాత్కాలికంగా కొంత బ్రేక్ ఇచ్చి మళ్లీ పీపుల్స్ మార్చ్‌ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లుతున్నారు. మార్చి 16వ తేదీన ఆదిలాబాద్లోని పిప్పిరి గ్రామంలో ప్రారంభమైన పీపుల్స్ మార్చ్ శుక్రవారానికి 100వ రోజుకు చేరుకుంది. ఎండ దెబ్బ కారణంగా వైద్యుల సూచనల మేరకు రెండు రోజులు విరామం తీసుకున్న భట్టి మళ్లీ శుక్రవారం నడుం బిగించారు. నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి నుంచి శుక్రవారం ఉదయం పాదయాత్రను మళ్లీ మొదలు పెట్టారు. కేతెపల్లి, చీకటి గూడెం, ఉప్పల్ పహాడ్, భాగ్యనగరం, కొప్పోలు గ్రామాల మీదుగా పాదయాత్ర సాగుతుంది. కొప్పోలు గ్రామంలో రాత్రి బస చేయనున్నారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం, బజరహత్నూర్ మండలం పిప్పిరి గ్రామం నుంచి మొదలైన ఈ పాదయాత్ర ఖానాపూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, చెన్నూర్, మంచిర్యాల, రామగుండం, ధర్మపురి, పెద్దపల్లి, హుజురాబాద్, వర్ధన్నపేట, వరంగల్, స్టేషన్ ఘన్పూర్, భువనగిరి, ఇబ్రహీంపట్నం, ఎల్బీనగర్, రాజేంద్రనగర్, షాద్ నగర్, జడ్చర్ల, నాగర్ కర్నూల్, అచ్చంపేట, దేవరకొండ, నాగార్జునసాగర్, నల్గొండ నియోజకవర్గాల మీదుగా సాగింది. 15 జిల్లాల్లో 32 నియోజకవర్గాల మీదుగా 1150 కిలోమీటర్ల మేర ఆయన పాదయాత్ర సాగింది. అన్ని వర్గాలను కలుపుకుపోతూ, టెంటుల్లోనూ ఉంటూ ఈ పాదయాత్ర ద్వారా భట్టి కాంగ్రెస్ను ప్రజలకు చేరువ చేస్తున్నారు. ఇందులో చాలా వరకు విజయం సాధించారు. పండుగలను, పబ్బాలను అన్నింటినీ ప్రజలతోనే జరుపుకున్నారు. పీపుల్స్ మార్చ్ మొదలు పెట్టినప్పటి నుంచి ఇంటి ముఖం చూడలేదు. ఉగాది, రంజాన్, ఇతర పండుగలనూ ఈ పాదయాత్రలో ప్రజలతోనే జరుపుకున్నారు. విద్యార్థులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, బడుగులు అందరినీ ఆయన కలుపుకుంటూ వెళ్లుతున్నారు. ఈ పాదయాత్ర కాంగ్రెస్ నేతలనూ ఏకతాటి మీదికి తేవడంలో చాలా వరకు సఫలమైనట్టు చెబుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా ఈ పాదయాత్ర చేస్తున్నట్టు భట్టి విక్రమార్క చెప్పారు. కర్ణాటకలో పార్టీ విజయం, భట్టి పాదయాత్ర తెలంగాణ ప్రజల్లో కాంగ్రెస్ పై నమ్మకాన్ని పెంచాయి.

పార్టీ పునరుజ్జీవనం చెందుతున్నదనే ఆశలను ప్రజల్లో రేకెత్తించాయి. తాజాగా, కాంగ్రెస్ పార్టీలోకి చేరబోతున్న మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భట్టితో సమావేశమైన సంగతి విదితమే. ఖమ్మంకు చెందిన పొంగులేటి చేరిక సభ అదే జిల్లాలో ఉండాలని ఆయన కోరుకుంటున్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు కూడా ఖమ్మంలో బహిరంగ సభతో ఉండనుది. ఈ సభకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు కూడా వస్తున్నట్టు ఇది వరకు ఖమ్మం కాంగ్రెస్ అధ్యక్షుడు జావీద్ మీడియాకు తెలిపారు. తెలంగాణ మొత్తం ఖమ్మం సభ వైపు చూపు సారించేలా ఆ కార్యక్రమం నిర్వహిస్తామని పొంగులేటి చెప్పారు. అదే నిజమైతే పార్టీకి మరింత ఆదరణ పెరిగే అవకాశాలు ఉన్నాయి. మొత్తం మీద మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయవంతంగా తుది అంకానికి చేరువవుతున్నది.




## ఇంటింటికి 24 గంటల కరెంటు, త్రాగునీరు

- దేశంలో ఆకలి దారిద్ర్యాలు లేని తెలంగాణ
- బిఆర్ఎస్‌లో చేరిన నేతలతో మంత్రి జగదీశ్ రెడ్డి

సూర్యాపేట, జూన్ 23 (మనం న్యూస్): దేశంలో ఆకలి దారిద్యాలు లేని రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. దేశంలో ఇంటింటికి 24 గంటల కరెంటు త్రాగునీరు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికీ చాలా గ్రామాల్లో కరెంటు లైన్లు కూడా లేవన్నారు. సూర్యాపేట పట్టణంలోని 7వ వార్డు ఇందిరమ్మ కాలనీ ఫేజ్2లో బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షుడు కొండేటి ఏడుకొండలు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి, దేశానికి శ్రీరామరక్ష అన్నారు. దేశవ్యాప్తంగా 30 శాతం మంది ప్రజలు ఒక్క పూట భోజనం మాత్రమే తింటూ మిగతాపూట పస్తులు ఉంటే, తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆకలి దారిద్యాలను లేకుండా చేసిందన్నారు. దేశంలో నేటికీ రెండు పూటలా తిండి తింటున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. దేశవ్యాప్తంగా అత్యధికంగా 45 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో సైతం 40 వేల మందికి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజ్, మినీ ట్యాంక్ బండ్లు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు మీరు వేసిన ఓటు ద్వారానే వచ్చాయన్నారు. 2014 ముందు మూసీ ప్రాజెక్టు గేట్లు శిథిలావస్థకు చేరి నీరు వృధాగా పోతున్నా పట్టించుకున్న వారే లేరన్నారు. తాను గెలిచిన మరుక్షణమే ముఖ్యమంత్రి దృష్టికి మూసీ ప్రాజెక్టు దుస్థితిని తీసుకొచ్చి గేట్లను ఆధునీకరించామన్నారు. తద్వారా 30 వేల ఎకరాల్లోరూ. వెయ్యి కోట్ల విలువ చేసే పంటలు పండించారని తెలిపారు. సూర్యాపేట సుందరీకరణలో ఇంకా చేయవలసింది చాలా ఉందన్న మంత్రి, దేశంలో నెంబర్ వన్ పట్టణంగా సూర్యాపేటను తీర్చిదిద్దే యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జగదీశ్ రెడ్డి పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఏడుకొండలు, మహిళా మోర్చా నాయకులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పాల్వాయి వెంకన్న, శైలజ, పాపారావు, అశోక్, లక్ష్మయ్య, చారి, నిర్మల, శ్రీరాములు, సైదా, మరో 200 మంది బిజెపి కార్యకర్తలు, మహిళా మోర్చా నాయకులు ఉన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాల అన్నపూర్ణ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, కౌన్సిలర్లు భరత్ మహాజన్ భత్తుల జానీ, రాపర్తి శ్రీనివాస్, జానీ భాయ్, కడారి సతీష్ యాదవ్, గంగ లింగారెడ్డి పాల్గొన్నారు.



ఆసియా గేమ్స్ ట్రయల్స్..

## ఆ ఆరుగురు రెజ్లర్లు ఒక్క బౌట్ ఆడితే చాలు

భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని ఉద్యమించిన రెజ్లర్లకు ఊరట లభించింది. ఆసియా గేమ్స్ ట్రయల్స్ నుంచి వినేశ్ ఫోగట్, భజ్రంగ్ పూనియా, సాక్షి మాలిక్, సంగీత ఫోగట్, సత్యవర్త్ కడియన్, జితేందర్ కిన్హాలకు ఒలింపిక్ సంఘం అడ్ హక్ కమిటీ మినహాయింపు ఇచ్చింది. ఆగస్టులో నిర్వహించనున్న ఒకే ఒక బౌట్లో పోటీ పడేందుకు వీళ్లకు అనుమతించింది. దాంతో, ఆయా విభాగాల్లోని ట్రయల్స్ విజేతలతో ఈ ఆరుగురు పోటీ పడనున్నారు. ఈ విషయాన్ని రెజ్లర్లకు ఏఓఏ తెలియజేసింది.

'వినేశ్ ఫోగట్, భజ్రంగ్ పూనియా, సాక్షి మాలిక్, సంగీత ఫోగట్, సత్యవర్త్ కడియన్, జితేందర్ కిన్హాలకు వారి వారి విభాగాల్లో ట్రయల్స్‌ను ఆగస్టు 5 నుంచి 15 వరకు జరగనున్నాయి. ఆసియా గేమ్స్ ట్రయల్స్ విజేతలతో వీళ్లు పోటీ పడాల్సి ఉంటుంది. ఇంతకు ముందు వరల్ చాంపియన్షిప్స్, ఒలింపిక్ క్వాలిఫికేషన్ కోసం ట్రయల్స్ జరిగినా కూడా మళ్లీ నిర్వహిస్తాం' అని రెజ్లర్లకు పంపిన లెటర్లో అడ్ హక్ కమిటీ అధ్యక్షుడు భూపేందర్ సింగ్ బజ్వా తెలిపాడు.

### ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో..

ఈ నెల ప్రారంభంలో వినేశ్ ఫోగట్, భజ్రంగ్ పూనియా బృందం క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ను కలిశారు. ఆందోళన కారణంగా తమకు ప్రాక్టీస్ చేసేందుకు సమయం లేదని, ఆగస్టులో నిర్వహించే ఆసియా గేమ్స్ ట్రయల్సో ఆడేందుకు తమను అనుమతించాలని కోరారు. దాంతో, రెజ్లర్ల పేర్ల నమోదు తేదీని జూలై 15 నుంచి ఆగస్టు 15 వరకు పొడిగించాలని ఆసియా ఒలింపిక్ కౌన్సిల్ను మంత్రి అభ్యర్థించారు. ఈ ఆరుగురు రెజ్లర్లలో భజ్రంగ్, వినేశ్ మాత్రమే ఆసియా గేమ్సో పతకాలు సాధించారు. ప్రస్తుతం వీళ్లు డిఫెండింగ్ చాంపియన్లుగా బరిలోకి దిగనున్నారు. మైనర్ అమ్మాయిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బ్రిజ్ భూష్ప చర్యలు తీసుకోవాలని రెజ్లర్లు ఆందోళనకు దిగారు. ఎట్టకేలకు పోలీసులు అతడిపై ఎఫ్ ఐఆర్ నమోదు చేయడంతో తమ పోరాటానికి కాసేపు విరామం ఇచ్చారు. సాక్షి మాలిక్, భజ్రంగ్ తమ రైల్వే ఉద్యోగ విధుల్లో చేరారు.



## లార్డ్స్ టెస్టులో ఇంగ్లండ్ కొత్త అస్త్రం ఇతడే..?

యాషెస్ సిరీస్లో బాజ్‌బాల్ ఆటతో ఆస్ట్రేలియాను బోల్తా కొట్టించాలనుకున్న ఇంగ్లండ్ బొక్కా బోర్లాపడింది. తొలి టెస్టులో అనూహ్యంగా ఓటమి పాలైంది. ఆ పరాభవానికి ప్రతీకారం తీర్చుకునేందుకు బెన్ స్టోక్స్ సేన సిద్ధమవుతోంది. లార్డ్స్ వేదికగా జూన్ 28న మొదలయ్యే రెండో టెస్టులో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగనుంది. అందుకని ఆతిథ్య జట్టు ఆసీస్‌పై కొత్త అస్త్రాన్ని ప్రయోగించనుంది.

### కమిన్స్ అసమాన పోరాటం

యాషెస్ సిరీస్ కోసమని మోయిన్ అలీ టెస్టుల్లోకి రీ-ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. తొలి టెస్టులో ఈ ఆల్రౌండర్ కుడి చేతికి గాయమైంది. దాంతో, అతను బౌలింగ్ చేసేందుకు ఇబ్బంది పడ్డాడు. ఒకవేళ రెండో టెస్టు ప్రారంభానికల్లా అతను కోలుకోకుంటే అతడి ప్లేస్లో రెహాన్ను ఆడించే అవకాశం ఉంది. ఎడ్జ్బాస్టన్లో జరిగిన తొలి టెస్టులో ఆసీస్ సంచలన విజయం సాధించింది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్(44 నాటౌట్), నాథన్ లియాన్(16 నాటౌట్) అసమాన పోరాటం చేశారు. వీళ్లు 9వ వికెట్కు 55 రన్స్ జోడించారు. దాంతో, ఐదు టెస్టుల సిరీస్లో ఆసీస్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది.

## వరల్డ్ కప్‌లో సూర్యను లోయర్ ఆర్డర్‌లో ఆడించాలి.. ఎందుకంటే..? : మంజ్రేకర్

భారత స్టార్ ఆటగాడు సూర్య కుమార్ యాదవ్ అనగానే విధ్వంసక ఇన్నింగ్స్ గుర్తుకొస్తాయి. పొట్టి క్రికెట్‌లో ప్రకంపనలు సృష్టించిన అతను 16వ సీజన్ ఐపీఎల్లోనూ ఇరగదీశాడు. స్కూప్ షాట్లతో అలవోకగా సిక్సర్లు బాదే సూర్య వన్డే వరల్ కప్‌లో కీలకం కానున్నాడు. అయితే.. అతడిని ఏ స్థానంలో ఆడిస్తారు? అనేది తెలియదు. అయితే.. సూర్యను లోయర్ ఆర్డర్లో ఆడించాలని కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ అభిప్రాయపడ్డాడు.

'సూర్యలాంటి విధ్వంసక ఆటగాడు లోయర్ ఆర్డర్లో ఆడాలి. కానీ, వన్డేల్లో సూర్య ఎందుకు పరుగులు సాధించడం లేదో నాకు అర్థం కావడం లేదు. అతడికి మరిన్ని అవకాశాలు ఇవ్వాలి. అప్పుడే అతను లయ అందుకుంటాడు' అని మంజ్రేకర్ తెలిపాడు. ఈ ఏడాది వన్డే వరల్ కప్పు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. అక్టోబర్ 5న పోటీలు మొదలవ్వనున్నాయి.

### ఆసీస్‌పై హ్యాట్రిక్ డక్స్

టీ20 ఫార్మాట్ అంటే చాలు సూర్య రెచ్చిపోయి ఆడతాడు. బౌలర్ ఎవరైనా సరే బంతిని స్టాండ్స్‌కి పంపుతాడు. అలాంటిది అతను ఎందుకనో వన్డేల్లో మాత్రం బ్యాట్ ఝులిపించలేక పోతున్నాడు. స్వదేశంలో ఆస్ట్రేలియాపై వన్డే సిరీస్లో హ్యాట్రిక్ డక్స్‌తో చెత్త రికార్డు మూటగట్టుగున్నాడు. దాంతో, అతను ఫామ్ కోల్పోయాడని అనుకున్నారంతా. ఆస్ట్రేలియాపై హ్యాట్రిక్ డకౌట్ అయిన సూర్యకానీ, ఆ తర్వాత మొదలైన ఐపీఎల్ 16వ సీజన్లో సూర్య చితక్కొట్టాడు. ముంబై ఇండియన్స్ తరఫున టాప్ స్కోరర్గా నిలిచాడు. అంతేకాదు ఈ సీజన్లో అతను తొలి ఐపీఎల్ సెంచరీ నమోదు చేశాడు. సూపర్ ఫామ్లో ఉన్న అతడు ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్‌కు స్టాండ్ బై ప్లేయర్గా ఎంపికయ్యాడు. కానీ ఫైనల్లో ఆడే అవకాశం మాత్రం రాలేదు. త్వరలో జరగబోయే విండీస్ టూర్కు వెళ్లనుంది. రెండు టెస్టులు, 3 వన్డేలు, 5 టీ20లు ఆడనుంది. వన్డేలు, టీ20ల్లో దంచి కొట్టాలని ఈ విధ్వంసక ఆటగాడు ఉవ్విళ్లూరుతున్నాడు.





మనం సినిమా

## మీరు మద్యం తాగుతారా..?

### నెటిజన్ ప్రశ్నకు శ్రుతిహాసన్ సమాధానం ఏంటంటే

విలక్షణ నటుడు కమల్ హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శ్రుతిహాసన్ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో వరుస పరాజయాల కారణంగా ఐరన్ లెగ్ అనే ముద్ర పడినప్పటికీ అవేవీ పట్టించుకోకుండా సినిమాలు చేస్తూ ముందుకెళ్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడు వరుస ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది. ప్రస్తుతం శ్రుతి హాసన్ ప్రభాస్ సరసన 'సలార్'తో పాటు మరికొన్ని భారీ చిత్రాల్లో నటిస్తోంది. ఇక శ్రుతిహాసన్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ప్రొఫెషనల్, వ్యక్తిగత జీవితం గురించి ఎప్పటికప్పుడు ఫ్యాన్స్ కు అప్ డేట్ ఇస్తూ ఉంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా నటి సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లతో సరదాగా ముచ్చటించింది. ఈ సందర్భంగా ఓ నెటిజన్ శ్రుతిహాసన్‌ను ఆసక్తికర ప్రశ్న వేశారు. 'మీరు మద్యం తాగుతారా..?' అంటూ ప్రశ్నించారు. నెటిజన్ ప్రశ్నకు శ్రుతి హాసన్ స్పందిస్తూ.. 'నేను మద్యం తాగను. డ్రగ్స్ కూడా తీసుకోను. నాకు ఎలాంటి చెడు అలవాట్లు లేవు. జీవితాన్ని హుందాగా గడపటం అంటేనే నాకు ఇష్టం' అంటూ సమాధానమిచ్చింది.

## భోళా శంకర్ టీజర్ లాంచ్ ఈవెంట్ అక్కడే

మెగాస్టార్ చిరంజీవి హీరోగా తమన్నా హీరోయిన్ గా దర్శకుడు మెహర్ రమేష్ తెరకెక్కిస్తున్న మాస్ ఎంటర్టైనర్ చిత్రం భోళా శంకర్ కోసం తెలిసిందే. మరి డీసెంట్ అంచనాలు ఉన్న ఈ చిత్రం నుంచి మేకర్స్ సాలిడ్ టీజర్ కట్ ని అయితే ఈ జూన్ 24న రిలీజ్ చేస్తున్నట్టుగా అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రం టీజర్ ని అయితే మేకర్స్ ఇప్పుడు లాంచ్ ఈవెంట్ అప్డేట్ ఇచ్చారు.ఈ టీజర్ అయితే హైదరాబాద్ లో సంధ్య 70 ఎం ఎం లో సాయంత్రం 4 గంటలకి లాంచ్ చేస్తున్నట్టుగా మేకర్స్ ఇపుడు సాలిడ్ అప్డేట్ ఇచ్చారు. మరి రీసెంట్ టైం లో ఉస్తాద్ భగత్ సింగ్, గుంటూరు కారం లాంటి సినిమాల టీజర్ లు కూడా క్రాస్ రోడ్స్ లోనే రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. మరి ఈ భోళా శంకర్ టీజర్ కి మానియా ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి మహతి సాగర్ సంగీతం అందిస్తుండగా ఏకే ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించారు.




## ఆకట్టుకుంటున్న కింగ్ ఆఫ్ కోతా మోషన్ పోస్టర్

వేఫేరర్ ఫిలమ్స్ మరియు జీ స్టూడియోస్ కింగ్ ఆఫ్ కోతా మరో మాస్ ఎంటర్టైనర్ అవుతుందని హామీ ఇచ్చారు. తాజాగా మేకర్స్ ఎడ్డీ క్యారెక్టర్ ఇంట్రడక్షన్ వీడియోని రిలీజ్ చేశారు. ఇది అభిమానుల్లో ఉత్కంఠను రేకెత్తించింది. స్కెచ్ ఫార్మాట్ ద్వారా ఈ మోషన్ పోస్టర్లో పాత్రలను పరిచయం చేశారు. దుల్కర్ సల్మాన్ కింగ్ పాత్రలో రిఫ్రెష్గా ఇంటెన్స్‌గా ఉన్నాడు. జూన్ 28న టీజర్ వస్తుందని మేకర్స్ వెల్లడించారు.డ్యాన్సింగ్ రోజ్, ప్రసన్న, ఐశ్వర్యలక్ష్మి, నైలా ఉష, చెంబన్ వినోద్, గోకుల్ సురేష్, షమ్మి తిలకన్, శాంతి కృష్ణ, వడ చెన్నై శరణ్, అనిఖా సురేంద్రన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ఓనం 2023 విడుదలకు షెడ్యూల్ చేయబడింది. కింగ్ ఆఫ్ కోతా చిత్రం తో అభిలాష్ జోషి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. షాన్ రెహమాన్, జేక్స్ బిజోయ్ లు ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.